


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## కాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

- 46 మంది మృతి
- శిథిలాల కింద పలువురు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం

4

## జగన్ కోటపై పసుపు జెండా!

- వైసీపీ అధినేతను ఛీకొట్టిన సొంత జనం
- పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఘన విజయం
- డిపాజిట్ కూడా దక్కని వైసీపీ అభ్యర్థి
- ఒంటిమిట్టలోనూ టీడీపీ గెలుపు
- ఓటమిపై పాతపాటే పాడిన జగన్
- బ్యాలెట్ బాక్సుల్లో స్లిప్పులు.. వెలుగులోకి జనం ఆవేదన

5

## ఇది ప్రజావిజయం

- మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు వెనుకబాటుతనాన్ని కాదనుకుని, పురోగతిని ఎంచుకున్నారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 30 సంవత్సరాల్లో మొదటిసారిగా, పులివెందుల ప్రజలు నిజమైన ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో పాల్గొని, స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం పొందారన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ సభ్యులుగా విజయం సాధించిన లతారెడ్డి, కృష్ణారెడ్డికి అభినందనలు. మా అభ్యర్థులకు మద్దతుగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటేసిన ప్రజలకు మంత్రి లోకేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నేటినుంచే ఫ్రీ బస్

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్

- 'స్త్రీ శక్తి' పేరుతో కూటమి నేతలతో కలిసి ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- 2.62 కోట్ల మంది రాష్ట్ర మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించే వెసులుబాటు
- 74 శాతం బస్సుల్లో రాష్ట్రమంతా ఉచిత ప్రయాణానికి అవకాశం
- కొత్త పథకంతో రాష్ట్ర ప్రభుత్వంపై రూ.1,942 కోట్ల భారం
- ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి
- ఇప్పటికే పింఛన్లు, దీపం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల అమలు
- రెట్టింపు సంక్షేమం... రెట్టింపు సంతోషం అంటున్న లబ్ధిదారులు



2

## ఈ ఏడాది రాష్ట్ర ఆదాయంలో.. 8% వృద్ధి అంచనా

- పన్ను వసూళ్ల పర్యవేక్షణకు టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం
- జీఐఎస్ టెక్నాలజీతో భూ వివరాల ల్యాండ్ మ్యాపింగ్
- మద్యం ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యం
- ఇక్కడ పనులు చేసే కాంట్రాక్ట్ సంస్థలు పెట్రోల్, డీజిల్ రాష్ట్రంలోనే కొనుగోలు చేయాలి
- ఆదాయార్జన శాఖలపై సీఎం చంద్రబాబు సమీక్ష

2

## స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లకు ఈపీఎంఎస్

- వ్యయం తగ్గించేలా కొత్త విధానం
- సమీక్షించిన సీఎం చంద్రబాబు
- పీఎం సూర్యఘర్ అమలులో నారావారిపల్లెకు స్కోచ్ అవార్డు

4

## నీటి వనరుల పరిరక్షణతోనే భూగర్భ జలాల పెంపు

- సమర్థ నీటి నిర్వహణతో కరవు దూరం
- సాగునీటి శాఖలో ఇంజనీరింగ్ వ్యవస్థను రీ-స్ట్రక్చర్ చేస్తాం
- నీటి నిర్వహణలో సాగునీటి సంఘాల భాగస్వామ్యం ఉండాలి
- ఇక ఉత్తరాంధ్ర, వెలుగొండ, గాలేరు-నగరి సుజల స్రవంతిపై దృష్టి
- సాగునీటి సంఘాలు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్

3

## సీఎం చంద్రబాబు పంద్రాగస్టు శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): దేశ ప్రజలందరికీ సీఎం చంద్రబాబు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాలలో అన్ని విధాలా బలమైన శక్తిగా భారతదేశం ఎదుగుతున్న తరుణం ఇది. ఇటువంటి సమయంలో దేశ సమగ్రతకు, భద్రతకు, ప్రగతికి సమైక్యంగా కృషి చేసేందుకు ఈ సందర్భంగా సంకల్పిద్దామని పిలుపు ఇచ్చారు.




## నీట్ ర్యాంక్ సాధించిన దివ్యాంగ విద్యార్థికి అండగా మంత్రి లోకేష్

- ఇంటర్‌లో ఇంగ్లీష్ సబ్జెక్ట్‌కు మినహాయింపు పొందిన హరిహర బ్రహ్మారెడ్డి
- నీట్‌లో తప్పనిసరి కావడంతో మంత్రి సాయం కోరిన వైనం
- ప్రత్యేక జీవో ద్వారా మెడికల్ సీటుకు మార్గం సుగమం చేసిన మంత్రి
- మంత్రి లోకేష్‌కు విద్యార్థి, తల్లిదండ్రుల కృతజ్ఞతలు

3





## తమ్ముడు లోకేష్ మృతి బాధాకరం

- యువగళం పాదయాత్రలో నాతో కలిసి నడిచాడు
- కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది
- మంత్రి నారా లోకేష్ సంతాపం

3

## ఏళ్ల తరబడి అణిచివేతకు బుద్ధిచెప్పిన జనం

- పనిచేయని దౌర్జన్యాలు, బెదిరింపులు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

6

## ప్రజాస్వామ్యం గురించి.. జగన్ మాట్లాడుతుంటే అసహ్యంగా ఉంది

6

- తప్పుబట్టిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

## పులివెందులకు నిజమైన స్వాతంత్ర్యం

6

- దశాబ్దాల తర్వాత స్వేచ్ఛగా ఓటేసిన జనం
- హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

## ఏడాది పాలనకు రెఫరెండం పులివెందుల ఫలితం

- అరాచకవాది జగన్‌రెడ్డిని జనం బహిష్కరించారు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

4

చైతన్యరథం



# నేటినుంచే ఫ్రీ బస్సు

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్

- 'స్త్రీ శక్తి' పేరుతో కూటమి నేతలతో కలిసి ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- 2.62 కోట్ల మంది రాష్ట్ర మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణించే వెసులుబాటు
- 74 శాతం బస్సుల్లో రాష్ట్రమంతా ఉచిత ప్రయాణానికి అవకాశం
- కొత్త పథకంతో రాష్ట్ర ప్రభుత్వంపై రూ.1,942 కోట్ల భారం
- ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి
- ఇప్పటికే పింఛన్లు, దీపం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల అమలు
- రెట్టింపు సంక్షేమం... రెట్టింపు సంతోషం అంటున్న లబ్ధిదారులు

అమరావతి (చైతన్యరథం): సూపర్ సిక్స్ పథకాల అమలు కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పరిపూర్ణం చేస్తోంది. ఈ క్రమంలో మరో సూపర్ సిక్స్ పథకం అమలుకు సిద్ధమయింది. స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళలకు ప్రయాణ ఖర్చుల భారం నుంచి విముక్తి కల్పిస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే పథకాన్ని స్త్రీ శక్తి పేరుతో ఆగస్టు 15న ప్రారంభిస్తోంది. ఈ మేరకు శుక్రవారం స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌లో కూటమి నేతలతో కలిసి ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ ఈ పథకాన్ని ప్రారంభించడం ద్వారా సూపర్ సిక్స్ పథకంలోని మరో ముఖ్యమైన పథకాన్ని అమల్లోకి తెచ్చినట్లు అవుతుంది. ఈ మేరకు రవాణ శాఖ, ఆర్టీసీ సిద్ధమయ్యాయి. బస్సుల్లో ప్రయాణించే మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్లు ఇవ్వడానికి అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను కూడా సిద్ధం చేశారు. మహిళలకు పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులుబాటు ప్రభుత్వం కల్పించింది. ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్రంలోని సుమారు 2.62 కోట్ల మంది మహిళలు వినియోగించుకోవచ్చు. ఆర్టీసీ పరిధిలో మొత్తంగా 11,449 బస్సులు ఉంటే.. అందులో 74 శాతం బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ ఉచిత ప్రయాణాన్ని ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తింప చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

### మహిళలకు తగ్గనున్న ప్రయాణ ఖర్చులు

స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ప్రయాణ ఖర్చులు ఆదా అవుతాయి. ప్రభుత్వ అంచనా ప్రకారం మహిళలు వివిధ బస్సుల్లో వారానికి నాలుగు సార్లు సరాసరి ప్రయాణిస్తారు. ఇక ఉద్యోగాలు చేసే మహిళలైతే రోజు వారీ ప్రయాణిస్తారు. దీని నిమిత్తం నెలకు ఒక్కో మహిళకు సుమారుగా రూ.1000 నుంచి రూ.3000 వరకు ఖర్చు అవుతుంది. ముందుగా కేవలం సిటీ, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో మాత్రమే స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయాలనే ప్రతిపాదనలు వచ్చినా.. బస్సులో ప్రయాణించే ప్రతి పేద, మధ్య తరగతి, సామాన్య మహిళకు ప్రయాణ ఖర్చు తగ్గించాలి, దూర ప్రయాణాలకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కూడా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలుతో సుమారుగా రూ.1942 కోట్ల భారం రాష్ట్ర ప్రభుత్వంపై పడనుంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల్లో ఈ మొత్తం భరించడం కష్టమే అయినా.. మహిళలకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్గించేలా ఉంటుందని ప్రభుత్వం ఈ పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన హామీని నెరవేర్చినట్లయింది. ప్రయాణికులు రాష్ట్ర వాసులు అయ్యుండాలి. ఓటర్ ఐడీ, ఆధార్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ సహా ఇలాంటివి కండక్టర్లకు చూపించి ఉచిత ప్రయాణం చెయ్యవచ్చు. నాన్‌స్టాప్‌లు, సూపర్ లగ్జరీలు, ఏసీ బస్సులు, ఘాట్ రూట్లలో తిరిగే సర్వీసుల్లో ఉచిత ప్రయాణం వర్తించదు.

### ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా..

కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, బడుగు బలహీన వర్గాలను అభివృద్ధి చేసేందుకు వేల కోట్ల నిధులు ఖర్చు చేస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు అందుతోంది. ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌తో పాటు ప్రతీ వర్గానికి, ప్రతీ ప్రాంతానికి, ప్రతీ కుటుంబానికి, ప్రతీ పౌరునికి సాయంగా నిలబడుతూ సంక్షేమ పాలనకే కొత్త నిర్వచనం ఇస్తోంది. ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజునే 5 సంతకాలతో ప్రధాన హామీల అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం వాటిని అమల్లోకి తెచ్చింది.

### ఎన్టీఆర్ భరోసా పింఛన్లు

'పేదల సేవలో' కార్యక్రమంలో 63 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటివద్దే పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కూటమి ప్రభుత్వం కొత్త అర్థాన్ని ఇచ్చింది. ఈ స్థాయిలో ఏడాదికి రూ.33,000 కోట్లు కేవలం పెన్షన్ల కోసమే ఖర్చు పెడుతున్న రాష్ట్రం దేశంలో ఏపీ ఒక్కటే కావటం విశేషం. ఒక్క పింఛన్ల పంపిణీకే ఇప్పటికి రూ.40 వేల కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేసింది. 'తల్లికి వందనం' పథకం కింద రూ.10 వేల కోట్లతో ఒక్కో విద్యార్థికి రూ.15,000 చొప్పున మొత్తం 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో జమ చేసింది. ఒక కుటుంబంలో ఎంతమంది చదువుకునే పిల్లలున్నా... వారందరికీ పథకాన్ని వర్తింప చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని చెప్పినట్లుగానే అన్నదాత సుఖీభవ పథకం అమలు చేశారు. ప్రతీ రైతుకు మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశారు. 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు అందించారు. దీపం-2 పథకం ద్వారా ఉచిత సిలిండర్లు ఇచ్చి వంటింటి ఖర్చు తగ్గించారు. ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారు. ఈ పథకానికి ఏటా రూ.2,684 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇప్పటికి 2 కోట్ల రాయితీ సిలిండర్లు దీపం పథకం కింద ఇచ్చారు. 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించారు. ఈ నెలాఖరుకు నియామకాలు పూర్తి చేస్తున్నారు. జగన్ హయాంలో ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను రద్దు చేసిన ప్రభుత్వం... మరోవైపు పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లు తిరిగి తీసుకువచ్చింది. ఇప్పటి వరకు 204 అన్న క్యాంటీన్లలో 5.16 కోట్ల మందికి రూ.5 లకే కడుపునింపారు.

### మహిళా సంక్షేమానికి తొలినుంచీ పెద్దపీట

ఆడబిడ్డల కోసం తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి ఎన్నో పథకాలు, కార్యక్రమాలు అమలు చేసింది. ఎన్టీఆర్ హయాం నుంచి నేటి వరకు అనేక కార్యక్రమాలు మహిళావర్గం కోసం అమలు చేస్తున్నారు. 1983లో పార్టీ పెట్టిన తర్వాత మహిళా సాధికారతకు పెద్దపీట వేశారు. 1986లో మహిళలకు ఆస్తిహక్కు తెచ్చారు. మహిళల కోసం పద్మావతీ మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థల్లో ఎన్టీఆర్ హయాంలో మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చారు. చంద్రబాబు హయాంలో ప్రతి కి.మీ.కి ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కి.మీ.కి ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి 5 కి.మీ.కి ఒక హైస్కూల్, ప్రతి మండలానికో జూనియర్ కళాశాల, ప్రతి డివిజన్‌కో ఇంజినీరింగ్ కాలేజి, ప్రతీ జిల్లాకో మెడికల్ కాలేజ్, ఈ విధంగా వందలాది ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చి మహిళలకు విద్యను దగ్గర చేశారు. మహిళలకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించారు. డ్వాక్రా సంఘాల ఏర్పాటు - రివాల్వింగ్ ఫండ్ అందజేత వంటి కార్యక్రమాలతో ఆర్థికంగా వారిని నిలబెట్టారు. 1997లో బాలిక శిశు సంరక్షణ పథకం కింద పుట్టిన ఆడబిడ్డకు బ్యాంకులో రూ.5 వేలు డిపాజిట్ చేసి 12 ఏళ్లు వచ్చాక వడ్డీ సహా చెల్లింపు అనే కార్యక్రమాన్ని కూడా చంద్రబాబునాయుడు నాడు అమలు చేశారు. 8, 9, 10వ తరగతి విద్యార్థినులకు ఉమ్మడి రాష్ట్రంలోనే ఉచిత సైకిళ్ల పథకం అమలు చేశారు. 2014 తరువాత కూడా ఆ పథకాన్ని అమలు చేశారు. తద్వారా గ్రామాల్లో ఆడబిడ్డలు స్కూళ్లకు వెళ్లడానికి రవాణా సౌకర్యం కల్పించారు. 2014 తరువాత మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, ఆత్మగౌరవం కింద మరుగుదొడ్లు మంజూరు చేశారు. అన్న అమృత హస్తం కింద గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం ఇచ్చే కార్యక్రమం కూడా నాడు టీడీపీ హయాంలో ప్రారంభించిందే. నవజాత శిశువులకు బేబీ కిట్లు, తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్, బాలామృతం వంటి పథకాలతో తల్లులకు అండగా నిలిచారు. పెళ్లి కానుక వంటి పథకాలతో పేదింటి ఆడబిడ్డల పెళ్లికి సహాయం చేశారు.

# ఈ ఏడాది రాష్ట్ర ఆదాయంలో 8% వృద్ధి అంచనా



- పన్ను వసూళ్ల పర్యవేక్షణకు టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం
- జీఐఎస్ టెక్నాలజీతో భూ వివరాల ల్యాండ్ మ్యాపింగ్
- మద్యం ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యం
- ఇక్కడ పనులు చేసే కాంట్రాక్ట్ సంస్థలు పెట్రోల్, డీజిల్ రాష్ట్రంలోనే కొనుగోలు చేయాలి
- ఆదాయార్జన శాఖలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

అమరావతి (చైతన్యరథం): గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆదాయంలో 8 శాతం వృద్ధి నమోదు కానుందనే అంచనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు... ఆదాయార్జనలో మరింత శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర నిధులు, టాక్స్ డెవల్యూషన్‌పై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఏపీ టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా పన్ను వసూళ్లను పర్యవేక్షించాలని, సేవల రంగం ద్వారా ఎక్కువ పన్ను ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. గురువారం ఆదాయార్జన శాఖలపై సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు అన్ని మార్గాలపైన దృష్టి పెట్టాలని సూచించిన ముఖ్యమంత్రి... రాష్ట్రంలో చేపట్టే కాంట్రాక్టు పనులకు వినియోగించే వాహనాల పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులను రాష్ట్రంలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని కాంట్రాక్టు సంస్థలు పొరుగు రాష్ట్రాల్లో పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేయటం వల్ల రాష్ట్ర ఆదాయం కోల్పోతున్నామని, దీనిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

### మద్యం ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యం

కూటమి ప్రభుత్వానికి ఎక్సైజ్ ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు, ఆర్థిక లావాదేవీలకు అనుగుణంగానే భూ రిజిస్ట్రేషన్ విలువలు ఉండాలని నిర్దేశించారు. క్రయ విక్రయాలను శాస్త్రీయంగా విశ్లేషించాలని... భూమి విలువలు పెంచుకుంటూ పోవటం సరికాదని అన్నారు. మార్కెట్ విలువలు, ప్రాపర్టీ డేటా కోసం డేటా అనలటిక్స్ వినియోగించాలని అన్నారు. పన్ను ఎగవేతలను గుర్తించడానికి, ప్రభుత్వ ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించటంతో పాటు సాంకేతిక వినియోగంపై దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### ఈవీలకు రాయితీల కొనసాగింపు

భూమి వివరాలను జీఐఎస్ ద్వారా ల్యాండ్ మ్యాపింగ్ చేయాలని, ఈ-రిజిస్ట్రేషన్లు, సరిహద్దులను జీఐఎస్ సహాయంతో మ్యాప్ చేయాలని సూచించారు. వాహనాల పన్ను చెల్లింపులు సక్రమంగా జరిగేలా ఆర్టీజీఎస్, సీసీ కెమెరాలను ఉపయోగించాలని సీఎం స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రస్తుతం ఇస్తున్న రాయితీని కొనసాగించాలని ఆదేశించారు. స్క్రాప్ వాహనాల పాలసీని కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్, శాటిలైట్ టెక్నాలజీతో గనుల తవ్వకాలను గుర్తించి డేటా అనలటిక్స్ ద్వారా ఆదాయాన్ని పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు.

### పురపాలికల్లో ఆటో మ్యుటేషన్

ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే వివరాలతో పాటు టెక్నాలజీ ఆధారంగా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో ఆటో మ్యుటేషన్ జరగాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మున్సిపల్ రికార్డుల్లో తప్పులు సవరించి జియో ట్యాగింగ్ చేయాలని సూచించారు. ఆధార్, మొబైల్, ఎలక్ట్రిసిటీ డేటాను కూడా అనుసంధానించి పన్ను వసూళ్ళ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. కాగా స్వామిత్వ సర్వే ద్వారా గ్రామకంఠాల గుర్తింపు ప్రక్రియ 2026 ఫిబ్రవరికి పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. పంచాయితీల్లో నిర్వహించే ఖాతాలను ఆడిట్ చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. అటవీశాఖ వద్ద ఉన్న ఎర్రచందనం నిల్వలతో రూ.1,500 కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశముందని... అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలపై దృష్టి పెట్టాలన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా ఆదాయం ఆర్జించే మార్గాలను కూడా పరిశీలించాన్నారు.

చైతన్యరథం

## నీటి వనరుల పరిరక్షణతోనే

# భూగర్భ జలాల పెంపు

- సమర్థ నీటి నిర్వహణతో కరవు దూరం
- సాగునీటి శాఖలో ఇంజనీరింగ్ వ్యవస్థను రీ-స్ట్రక్చర్ చేస్తాం
- నీటి నిర్వహణలో సాగునీటి సంఘాల భాగస్వామ్యం ఉండాలి
- జిల్లాలకు రేటింగ్ ఇస్తాం
- ఇక ఉత్తరాంధ్ర, వెలుగొండ, గాలేరు-నగరి సుజల స్రవంతిపై దృష్టి
- సాగునీటి సంఘాలు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్



అమరావతి (చైతన్యరథం): నీటి వనరులను పూర్తి స్థాయిలో పరిరక్షించినప్పుడే భూగర్భ జలాలు పెరుగుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి సాగునీటి సంఘాలు, జిల్లా కలెక్టర్లు, అధికారులతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి నిర్వహణ, చివరి భూములకు నీరందించడం, సమర్థ నీటి వినియోగం వంటి అంశాలపై చర్చించారు. పాలకొల్లు నుంచి మంత్రి నిమ్మల రామానాయుడు ఈ వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..సమర్థ నీటి నిర్వహణతో రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో నీటిని నిల్వ చేసుకోగలిగాం.. రిజర్వాయర్లు, బ్యారేజీల్లో మొత్తంగా కలిపి 82.29 శాతం మేర నింపుకోగలిగామన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు.. రాష్ట్రంలో పడుతున్న వర్షపు నీటిని సమర్థంగా రిజర్వాయర్లకు మళ్లించడంలో ప్రభుత్వం సక్సెస్ అయింది. హంద్రీ-నీవా ద్వారా రాయలసీమలో ప్రాజెక్టులు నింపాం. ఇకపై వెలుగోడు, ఉత్తరాంధ్ర, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులపై దృష్టి సారిస్తాం. నీటిని ఒడిసి పట్టి ప్రాజెక్టులను ఏ విధంగా నింపామో.. ఇదే విధంగా గ్రామాల్లోని చెరువులను కూడా నీటితో నింపుకోవాలి. సాగునీటి కాల్వలను, పంట కాల్వలను పరిరక్షించుకోవాలి. చెరువులు, కాల్వలను పరిరక్షించే పనుల్లో సాగునీటి సంఘాలు భాగస్వామ్యం కావాలి. రైతుల భాగస్వామ్యం కోసమే సాగునీటి సంఘాలు పెట్టాం. కృష్ణా, గోదావరి నదుల్లో పెద్ద ఎత్తున నీరు సముద్రంలోకి వెళ్తోంది. కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నా.. వరదలు వస్తున్నా.. మరికొన్ని ప్రాంతాల్లో ఇంకా వర్షాభావ పరిస్థితులున్నాయి. రాష్ట్రంలో 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఈ పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి నీరు చేరేలా చూడాలి. ప్రతి ఎకరాకు నీరు అందించేలా నీటి నిర్వహణ చేసుకోవాలి. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిగా నింపుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 38 వేల మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా భారీ ఎత్తున నీటిని నిల్వ చేసుకోవచ్చు. రైతుల కోసం, నీటి నిర్వహణ, పరిరక్షణ కోసం సాగునీటి సంఘాల వ్యవస్థను ఏర్పాటు చేశాం. అదే స్ఫూర్తితో సాగునీటి సంఘాలు పని చేయాలని చంద్రబాబు సీఎం పిలుపు ఇచ్చారు.

### నీటి నిర్వహణపై జిల్లాల వారీ రేటింగ్

రాష్ట్రంలో చెరువులు, కాల్వలు, చెక్ డ్యాముల పరిస్థితిని సాగు నీటి సంఘాలు పరిశీలించాలి. సాగునీటి సంఘాలకు ఆయకట్టు ప్రాంతాలే కాకుండా.. క్యాచ్‌మెంట్ ఏరియా బాధ్యతలనూ అప్పగిస్తాం. నీటి వనరుల సంరక్షణ నిమిత్తం ఏమైనా చర్యలు తీసుకోవాల్సి వస్తే.. అధికారులతో సమన్వయం చేసుకోవాలి. వచ్చే 10-15 రోజుల్లోగా చెరువులకు, కాల్వలకు, చెక్ డ్యాములకు మరమ్మత్తులు చేయాల్సి వస్తే త్వరితగతిన పూర్తి చేయాలి. వర్ష కాలంలో పడే నీటిని చెరువుల్లో నింపాలి. కాల్వల్లో పూడిక తీయాలి, పంట కాల్వల నిర్వహణ సరిగా ఉండాలి, వరద నీటి పారుదలకు ఇబ్బంది లేకుండా కాల్వల నిర్వహణ చేపట్టాలి. చెరువులు, కాల్వలను ఏర్పాటు చేసుకోవడం ఎంత ముఖ్యమో.. నిర్వహణ చేపట్టడమూ అంతే ముఖ్యం. గత ప్రభుత్వంలో కనీసం షట్టర్లు, గేట్ల నిర్వహణ కూడా సరిగా చేయలేదు. కాంట్రాక్టర్లు వాటిని సరి చేయడానికి ముందుకు రాలేదు. అలాంటి పరిస్థితి ఎప్పుడూ ఉండకూడదు. షట్టర్ల రిపేర్లు అనే మాటే ఉండకూడదు. అన్ని చెరువులు, లాకులు, కాల్వలు చెక్ చేసుకోవాలి. అవి సరిగా పని చేస్తున్నాయా లేదా అనేది కూడా చూడాలి. నీటి నిర్వహణపై జిల్లాల వారీగా రేటింగ్స్ ఇస్తాం. ఇరిగేషన్ శాఖలోని ఇంజనీరింగ్ వ్యవస్థను రీ-ఆర్గనైజ్ చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

భూగర్భ జలాల పెంపుతో అద్భుతమైన ఫలితాలు రాష్ట్రంలో 1000 టీఎంసీలు సర్ఫేస్ వాటర్ ఉండాలి... భూగర్భ జలాలు పెరగాలి. భూమిని జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు లేకుంటే.. వేయి అడుగుల లోతు నుంచి నీటిని తోడుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది. దీని వల్ల తాగడానికి ఉపయోగపడని ఫ్లోరైడ్ నీరు వచ్చే ప్రమాదం ఉంది. అలాగే నీటిని తోడేందుకు ఎక్కువ విద్యుత్ వినియోగం కూడా అవుతుంది. భూగర్భ జలాలను పెంచే బాధ్యతనూ సాగునీటి సంఘాలు తీసుకోవాలి. రాష్ట్రంలో మొత్తంగా 40 లక్షల ఎకరాల భూములు బోర్ వెల్స్ మీద ఆధారపడ్డాయి. రాష్ట్రంలోని 19 లక్షల బోర్లు ఉంటే.. వాటి కోసం రూ.8250 కోట్లు విద్యుత్ ఖర్చు పెట్టాల్సి వస్తుంది. భూగర్భజలాలను సమర్థవంతంగా వినియోగించుకుంటే ఇందులో 50 శాతం ఖర్చును తగ్గించుకోవచ్చు. వర్షాకాలంలో భూగర్భ జలాలు మూడు మీటర్ల లోతున అందుబాటులో ఉండాలి. వర్షాకాలం తర్వాత ఎనిమిది మీటర్లకు తగ్గకుండా చూడాలి. ఈ విధంగా నీటిని సమర్థవంతంగా నిర్వహించుకుంటే కరవు అనేదే ఉండదు. సాగునీటి సంఘాలు అంటే నీటిని తీసుకోవడమే కాదు.. నీటి పరిరక్షణ, భూగర్భ జలాల పెంపు వంటి అంశాల పైనా బాధ్యత తీసుకోవాలి. నదీ తీర ప్రాంతంలో ఉన్న కొన్ని జిల్లాల్లో భూగర్భ జలాలపై దృష్టి పెట్టడం లేదు. తూర్పు గోదావరి, ఏలూరు, ప్రకాశం వంటి జిల్లాల్లో భూగర్భ జలాలు మరింత పెరగాలని సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర సచివాలయం నుంచి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్సులో జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

## నీట్ ర్యాంక్ సాధించిన దివ్యాంగ విద్యార్థికి

# అండగా మంత్రి లోకేష్

- ఇంటర్‌లో ఇంగ్లీష్ సబ్జెక్టుకు మినహాయింపు పొందిన హరిహర బ్రహ్మారెడ్డి
- నీట్‌లో తప్పనిసరి కావడంతో మంత్రి సాయం కోరిన వైనం
- ప్రత్యేక జీవో ద్వారా మెడికల్ సీటుకు మార్గం సుగమం చేసిన మంత్రి
- మంత్రి లోకేష్‌కు విద్యార్థి, తల్లిదండ్రుల కృతజ్ఞతలు



అమరావతి (చైతన్యరథం): గతంలో ఐఐటీ, ఎన్ఐటీ ర్యాంకర్లకు ఇంటర్ మార్కుల మెమో విషయంలో తలెత్తిన ఇబ్బందులపై తక్షణమే స్పందించి 25 మంది దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్ కాపాడిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేడు మరోసారి అంతే వేగంగా స్పందించి నీట్ ర్యాంకర్‌కు అండగా నిలిచారు. తిరుపతికి చెందిన దివ్యాంగ విద్యార్థి దాసారెడ్డి హరిహర బ్రహ్మారెడ్డి ఇంటర్ బైపీసీ ఇంగ్లీష్ మీడియంలో చదివాడు. దివ్యాంగ విద్యార్థులకు ఇంటర్‌లో ఫస్ట్ లేదా సెకెండ్ లాంగ్వేజ్ కింద ఇంగ్లీష్ ఎంచుకోకుండా మినహాయింపు ఉంది. దీనిని బ్రహ్మారెడ్డి వినియోగించుకోవటంతో అతడి మార్కుల మెమోలో ఫస్ట్ లాంగ్వేజ్ అనే కాలమ్ వద్ద జు (ఎగ్జెంప్టెడ్) అని వచ్చింది. ఇలాఉంటే వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ యూజీ పరీక్షా ఫలితాల్లో దివ్యాంగ కేటగిరీలో 1174వ ర్యాంక్ సాధించిన హరిహర బ్రహ్మారెడ్డికి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు లభించే అవకాశం ఉంది. ఈ నెల 19న కౌన్సిలింగ్‌కు హాజరుకావాల్సి ఉంది. అయితే నీట్ నిబంధనల ప్రకారం ఇంటర్‌లో తప్పనిసరిగా ఇంగ్లీష్‌ను ఫస్ట్ లేదా సెకెండ్ లాంగ్వేజ్‌గా ఎంచుకోవాలి. బ్రహ్మారెడ్డి ఇంటర్ మార్కుల మెమోలో ఫస్ట్ లాంగ్వేజ్ అనే కాలమ్ వద్ద ఎగ్జెంప్టెడ్ అని ఉండటంతో మెడికల్ సీటు కోల్పోతామని విద్యార్థితో పాటు తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. తమ సమస్యను పరిష్కరించాలంటూ మంత్రి లోకేష్‌ను ఆశ్రయించారు. దీంతో తక్షణమే స్పందించిన మంత్రి లోకేష్.. గతంలో ఐఐటీ, ఎన్ఐటీ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టులో కనీస మార్కులు 35 కలుపుతూ జారీ చేసిన ప్రత్యేక జీవో ద్వారానే బైపీసీ విద్యార్థికి కూడా మార్కుల మెమోలో కూడా కనీస మార్కులు కలిపి సమస్యను పరిష్కరించారు. తక్షణమే స్పందించి తమకు అండగా నిలవడం పట్ల మంత్రి నారా లోకేష్‌కు విద్యార్థి, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

---

ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి కుమార్తె నిశ్చితార్థ వేడుక..

## హాజరైన మంత్రి లోకేష్





మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(ఏపీఎంఎస్ఐడీసీ) ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు చిన్న కుమార్తె నిశ్చితార్థ వేడుకకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. మంగళగిరి పట్టణం గౌతమ్ బుద్ధ రోడ్‌లోని చిల్లపల్లి నాగేశ్వరరావు పార్వతిల కల్యాణ మండపంలో గురువారం జరిగిన నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే దంపతులు చాముండేశ్వరి, సాయి వివేక్‌లను మంత్రి లోకేష్ ఆశీర్వదించారు. కాబోయే దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ కూటమి నేతలు పాల్గొన్నారు.

---



## తమ్ముడు లోకేష్ మృతి బాధాకరం

- యువగళం పాదయాత్రలు నాతో కలిసి నడిచాడు
- కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది
- మంత్రి నారా లోకేష్ సంతాపం

అమరావతి (చైతన్యరథం): యువగళం పాదయాత్రలో తనతో కలసి అడుగులు వేసిన సోదరుడు నిమ్మల లోకేష్ గుండెపోటుతో మృతి చెందడం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ విచారం వ్యక్తం చేశారు. ఈ వార్త తనను తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సోషల్ మీడియా వేదికగా నిమ్మల లోకేష్ తన గళాన్ని వినిపించారని గుర్తు చేశారు.. చిన్నవయసులో ఈ లోకాన్ని విడిచివెళ్లిన లోకేష్ ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అన్నివిధాలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

# స్వల్పకాలిక విద్యుత్ కొనుగోళ్లకు ఈపీఎంఎస్

- వ్యయం తగ్గించేలా కొత్త విధానం
- సమీక్షించిన సీఎం చంద్రబాబు
- పీఎం సూర్యఘర్ అమలులో నారావారిపల్లెకు స్కోచ్ అవార్డు



అమరావతి (చైతన్యరథం): తక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ చేసినప్పుడే వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా ఎనర్జీ పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఈపీఎంఎస్) అమలుపై సచివాలయంలో గురువారం సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలుకు సంబంధించి ఈపీఎంఎస్ విధానం సమర్ధంగా పనిచేస్తుందని సీఎంకు అధికారులు వివరించారు. తద్వారా విద్యుత్ కొనుగోళ్లలో డిస్కంలు గణనీయంగా ఆదా చేయగలుగుతాయని తెలిపారు. ఇంట్రా డే, బ్లాక్ వైజ్ కొనుగోళ్ల ద్వారా డిస్కంలకు నిధులు ఆదా అవుతాయని సీఎస్ విజయానంద్ పేర్కొన్నారు. దీనిపై స్పందించిన సీఎం ఏఐ ఆధారిత డిమాండ్ ఫోర్క్యాస్టింగ్, కెపాసిటీ ప్లానింగ్ టూల్స్‌ను ఉపయోగించి కచ్చితమైన అంచనాలు రూపొందించాలని ఆదేశించారు.

అలాగే రాష్ట్రంలోని వేర్వేరు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ ప్రణాళికలు రూపొందించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. గత ఏడాది విద్యుత్ కొనుగోళ్లు, వచ్చే ఏడాది అవసరాల అంచనాలను విశ్లేషించి, మార్కెట్ కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం స్పష్టం చేశారు. ఈపీఎంఎస్ ద్వారా డిస్కంలు చేసే కొనుగోలు వ్యయంలో భారీగా ఆదా చేసే అవకాశం ఉన్నట్టు అధికారులు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషిన్ లెర్నింగ్ లాంటి అధునాతన సాంకేతికత పరిజ్ఞానం ద్వారా డిమాండ్ ఫోర్‌కాస్టింగ్, యూనిట్ కమిట్‌మెంట్, ధరల ఫోర్‌కాస్టింగ్, మార్కెట్ విశ్లేషణ, బిడ్ నిర్వహణ వంటి కీలక అంశాలలో ఈపీఎంఎస్ పరిష్కారాన్ని అందిస్తుందని తెలిపారు.

**పంప్డ్ ఎనర్జీ, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీపై దృష్టి**

భవిష్యత్‌లో గ్రీన్ ఎనర్జీ అత్యంత కీలకంగా మారుతుందని... సౌర, పవన, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మిగులు విద్యుత్ నిల్వ సమస్యను పరిష్కరించడానికి బ్యాటరీ స్టోరేజ్ ప్రాజెక్టులు కీలకమని, మార్కెట్ కొనుగోళ్లతో పోలిస్తే బ్యాటరీ స్టోరేజ్‌కు ఎంత వ్యయం అవుతుందో పరిశీలించాలని సీఎం పేర్కొన్నారు. ఆర్డీఎస్ఎస్ ద్వారా రూ.705 కోట్ల మిగులు సాధించినట్టు అధికారులు వివరించారు. విశాఖలో ఏర్పాటు చేసిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ ద్వారా పరిశోధన, నైపుణ్యం, పరిశ్రమ–అకాడెమియా అనుసంధానం ద్వారా వినూత్నమైన మార్గాలను అన్వేషించాలని సూచించారు. డ్రోన్ ఆధారిత డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ మానిటరింగ్, ఆఫ్‌షోర్ విండ్ ప్రాజెక్టుల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఈ సమీక్షకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ విజయానంద్ హాజరయ్యారు.

**సోలార్ రూఫ్ టాప్‌లో నారావారిపల్లెకు స్కోచ్ అవార్డు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వగ్రామం నారావారిపల్లెకు స్కోచ్ అవార్డు దక్కింది. పీఎం సూర్యఘర్ పథకం అమలుకు పైలెట్ పథకం కింద ఏ రంగంపేట, కందులవారిపల్లి, చిన్నరామాపురం, నారావారిపల్లి స్వర్ణ నారావారాపల్లి కింద తీసుకున్నారు. ఈ నాలుగు గ్రామాల్లోని 1600 ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్‌లు ఏర్పాటు చేయాలని జనవరి 16వ సీఎం ఆదేశించారు... ఈ మేరకు ఏప్రిల్ 18కి లక్ష్యం పూర్తైంది. దీనిపై తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్‌కు స్కోచ్ గ్రూప్ నుంచి లేఖ అందింది. సెప్టెంబర్ 20న ఢిల్లీలో జరిగే స్కోచ్ సమ్మిట్‌లో అధికారులు అవార్డును అందుకోనున్నారు. సమీక్ష ముగిసిన అనంతరం విద్యుత్ శాఖ అధికారులు సీఎంకు స్కోచ్ అవార్డు గురించి తెలియజేశారు.

స్కోచ్ అవార్డుతో పాటు ఈ ఏడాది వచ్చిన అవార్డులను గురించి సీఎంకు సీఎస్ విజయానంద్ వివరించారు. ఈ అంశంపై అధికారులను అభినందించిన సీఎం రాష్ట్రవ్యాప్తంగా సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని వేగవంతం చేయాలని సూచించారు. సీఎం అభినందించిన వారిలో ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి చేకూరి, ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోష్‌రావు, తదితరులు ఉన్నారు.

# కశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

- 46 మంది మృతి
- శిథిలాల కింద పలువురు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం

జమ్మూకశ్మీర్‌లోని చోసిటీలో గురువారం చోటుచేసుకున్న భారీ క్లౌడ్ బరస్ట్ పెను విషాదం నింపింది. ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో జరిగిన విషాదంలో ఇప్పటివరకు 46 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. శిథిలాల కింద మరికొంత మంది చిక్కుకొని ఉండటంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 160 మందిని కాపాడారు. వీరిలో 38 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల్లో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో వందల మంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. సహాయక చర్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. కిశ్త్వాడ్ జిల్లాలోని ప్రఖ్యాత మాచైల్ మాతా (చండీ) మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు.

"కిస్త్వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటుచేసుకున్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయి" అని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ "చోసిటీలో క్లౌడ్ బరస్ట్తో భారీగా ప్రాణనష్టం చోటు చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు చేస్తున్నారు. నా ఆఫీస్కు నిరంతరం అప్డేట్లు అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం" అని పేర్కొన్నారు.

చోసిటీలో సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయి" అని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ "చోసిటీలో క్లౌడ్ బరస్ట్ భారీగా ప్రాణనష్టం చోటు చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేస్తున్నారు. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు చేస్తున్నారు. నిరంతరం అప్డేట్లు అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం" అని పేర్కొన్నారు.

మాచైల్ యాత్ర నిలిపివేత

రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీకి తరలి వెళ్లాయి. అదనపు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జూలై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 7వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు.

హిమాచల్ ప్రదేశ్ లో కూడా..

హిమాచల్ ప్రదేశ్‌లోకూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్ బరస్ట్‌లు చోటు చేసుకొన్నాయి. శిమ్లా, లాహౌల్ స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

# ఏడాది పాలనకు రెఫరెండం పులివెందుల ఫలితాలు

- అక్కడి ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం
- అరాచకవాది జగన్‌రెడ్డిని బహిష్కరించారు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య



మంగళగిరి (చైతన్యరథం): కడప జిల్లాలోని పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యం గెలిచిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పులివెందుల ప్రజలు మూడున్నర దశాబ్దాల తర్వాత తమ ఓటును స్వేచ్ఛగా వేసే అవకాశం పొందారని, ఇది వారికి నిజమైన స్వాతంత్ర్యమన్నారు. జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు వైఎస్ కుటుంబానికి ఉన్న నిజమైన ప్రజాబలాన్ని బహిర్గతం చేశాయి. ఈ ఎన్నికల్లో వైసీపీకి కనీసం డిపాజిట్ కూడా దక్కకపోవడం ద్వారా జగన్‌రెడ్డిపై ప్రజలకు ఏ మాత్రం విశ్వాసం ఉందో బయటపడింద ని అన్నారు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కడప జిల్లాలో 553 ఎంపీటీసీ స్థానాలకు 439 (79%), అలాగే 50 జెడ్పీటీసీ స్థానాలకు 38 ఏకగ్రీవంగా గెలుచుకోవడం ఆయన దౌర్జన్యాలకు, అక్రమాలకు నిదర్శనమని గుర్తు చేశారు. నామినేషన్లు వేసిన వారిని బెదిరించి, రౌడీయిజంతో ఉపసంహరింప చుకునేలా చేశారని, ప్రతిపక్ష అభ్యర్థులపై దాడులు, కిడ్నాప్‌లు, హత్యా యత్నాలు కూడా చేశారు. ఒకవేళ ఆయనకు నిజంగా ప్రజాబలం ఉంటే, ఉప ఎన్నికల్లో తన లక్కీ నంబర్ అయిన 11 నామినేషన్లు ఎందుకు వేశారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా స్వామ్యయుతంగా ఎన్నికలు జరగాలనే రాజకీయ నీతిని పాటిస్తు న్నారు. అయితే జగన్‌రెడ్డి బెదిరింపులు, భయపెట్టడం ద్వారా రిగ్గింగ్ చేసుకునే సంస్కృతిని ప్రోత్సహించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లోనే ప్రజలు జగన్‌ను బహిష్కరించారని, ఇప్పుడు పులివెందుల ప్రజలు కూడా అదే చేశారని అన్నారు. వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తే జగన్ అసలైన బలం ఏంటో పులివెందుల ఓటర్లు నిరూ పించారని తెలిపారు. గతంలో ఒక నిజాయితీగల ఎస్పీ ఆధ్వర్యం లో ఎన్నికలు జరిగినప్పుడు వైఎస్ కేవలం 3,000 ఓట్ల తేడాతోనే గెలిచారని గుర్తు చేశారు. ప్రస్తుతం మద్యం కేసు తమపై ముప్పు గా మారుతుందనే భయంతో జగన్‌రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించడా నికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తండ్రి వయసున్న చంద్రబాబును వాడు, వీడు అని ఏకవచనంతో సంబో ధించడం అత్యంత అభ్యంతరకరమని, ఇది గర్హణీయమని తీవ్రం గా విమర్శించారు.

# పంచాయతీల్లో నేడు ప్రత్యేక గ్రామసభలు

అమరావతి (చైతన్యరథం): మూడు కీలక అంశాలపై గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 15న ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని అన్ని రాష్ట్రాలను కేంద్రప్రభుత్వం ఆదేశించింది. పునరుత్పాదక ఇంధన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, పశు సంవర్థకశాఖ సహకారంతో కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేయించి వాటి సంరక్షణ చర్యలు తీసుకోవడం, పంచాయతీల సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి అమలు చేయడంపై కేంద్ర ప్రభుత్వం గ్రామసభల్లో చర్చించి తీర్మానాలు చేయాలని కేంద్రం సూచించింది. స్థానిక సంస్థల పాలనలో ప్రజల భాగస్వామ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడింది.

ఈ మేరకు రాష్ట్రంలోని 13,326 పంచాయతీల్లో శుక్రవారం ప్రత్యేక గ్రామసభల నిర్వహణకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ చర్యలు చేపట్టింది.

# జగన్ కోటపై పసుపు జెండా!





- **వైసీపీ అధినేతను ఛీకొట్టిన సొంత జనం**
- **పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఘన విజయం**
- **డిపాజిట్ కూడా దక్కని వైసీపీ అభ్యర్థి**
- **ఒంటిమిట్టలోనూ టీడీపీ గెలుపు**
- **ఓటమిపై పాతపాటే పాడిన జగన్**
- **బ్యాలెట్ బాక్సుల్లో స్లిప్పులు.. వెలుగులోకి జనం ఆవేదన**

అమరావతి (చైతన్యరథం): జగన్ కోటపై పసుపు జెండా రెపరెపలాడింది. ప్రజల్లో వచ్చిన చైతన్యానికి కంచుకోటలకు బీటలు వారాయి. ఉమ్మడి కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైంది. వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ గల్లంతు అయింది. జగన్ రెడ్డి కంచుకోట లాంటి పులివెందులలో డిపాజిట్ కోల్పోవడం వైసీపీకి మానసికంగా పెద్ద దెబ్బ అనుకోచ్చు. ఇక జగన్ రెడ్డికి పులివెందులలోనూ పునాదులు కదిలిపోయినట్లే. వైసీపీ పీడ.. రాష్ట్రానికి వదిలిపోయేందుకు మంచి శకునంగానే ఈ ఫలితాలను భావించవచ్చు.

అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన కడప జిల్లా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ విజయ దుందుభి మోగించింది. ఎన్నికలో టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) సతీమణి లతా రెడ్డి తన సమీప ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డిపై ఏకంగా 6035 భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. వైసీపీ అధినేత జగన్ కంచుకోటగా చెప్పుకునే పులివెందులలో ఆ పార్టీ అభ్యర్థికి కనీసం డిపాజిట్ కూడా దక్కకపోవడం గమనార్హం.

పులివెందుల జెడ్పీటీసీ స్థానంలో మొత్తంగా 10,070 ఓట్లు ఉండగా, ఎన్నికల్లో 7,638 ఓట్లు పోలయ్యాయి. వీటిలో టీడీపీ అభ్యర్థి లతా రెడ్డికి 6,718 ఓట్లు పడగా, వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డికి 683 ఓట్లు మాత్రమే పడ్డాయి. ఇక మిగిలిన 9 మంది అభ్యర్థులు, నోటాకు కలిపి 239 ఓట్లు పడ్డాయి. ఫలితంగా హేమంత్ రెడ్డిపై లతా రెడ్డి 6,035 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. మొత్తం 15 పోలింగ్ బూత్‌లలో జరిగిన ఎన్నికల ఓట్లను గురువారం ఉదయం కడపలో పది టేబుళ్లపై లెక్కించారు. కౌంటింగ్‌ను లతా రెడ్డి స్వయంగా పరిశీలించగా, రీపోలింగ్ తో పాటు కౌంటింగ్ ను కూడా బహిష్కరిస్తున్నట్లుగా వైసీపీ ప్రకటించడంతో హేమంత్ రెడ్డి కౌంటింగ్ దరిదాపుల్లోనే కనిపించలేదు. కాంగ్రెస్, స్వతంత్ర అభ్యర్థులు కూడా డిపాజిట్లు కోల్పోయినప్పటికీ, తొలిసారిగా పులివెందులలో వారికి సైతం 100లోపు ఓట్లు పడ్డాయి. అంటే ఈసారి ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థులకు ధైర్యంగా ఓట్లు వేయగలిగారన్న మాట. జగన్ కంచుకోటలో జరుగుతున్న ఈ ఉప ఎన్నికలో వైసీపీ మూకలు రెచ్చిపోతాయని ముందే ఊహించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎన్నికని ప్రతిష్టాత్మకంగా తీసుకొని భారీగా పోలీసులను మోహరించి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. దీంతో వైసీపీ చేతులు కట్టేసినట్లయింది. పులివెందుల జడ్పీటీసీ స్థానం ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచే గెలుపుపై చేతులెత్తిన వైసీపీ ప్రతి చిన్న విషయానికి ఏదో ఒక కారణం చెబుతూ వచ్చింది. పోలింగ్ నాడు సాక్షాత్తు వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి కూడా తన ఓటు వేసేందుకు కూడా ఆసక్తి చూపించలేదు.

### ఒంటిమిట్ట కూడా టీడీపీదే

పులివెందులతో పాటు ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానానికి కూడా ఉప ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలోనూ టీడీపీ విజయం సాధించింది. ఈ ఉప ఎన్నికలో ముద్దుకృష్ణారెడ్డికి 12,780 ఓట్లు రాగా... వైసీపీ అభ్యర్థి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డికి 6,513 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డి 6,267 ఓట్లతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

### రిగ్గింగ్ అంటూ డ్రామాలు

ఓటింగ్‌లో తాము అనుకున్నట్లుగా ఎప్పటిలా రిగ్గింగ్ చేసుకోలేకపోవడంతో జగన్ రెడ్డికి ముందుగానే ఫలితం అర్థమయింది. పెద్ద ఎత్తున డబ్బులు పంచినా ప్రయోజనం లేకపోయింది. ప్రజలు స్వేచ్ఛగా ఓట్లు వేస్తే తాము ఓడిపోతామని క్లారిటీ రావడంతో.. రిగ్గింగ్ జరిగిందంటూ డ్రామాలు ప్రారంభించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగితే దొంగ ఓట్లేశారని.. రచ్చ చేశారు. పతి పోలింగ్ బూత్‌లోనూ వైసీపీ ఏజెంట్లు ఉన్నారు. అయినా తనకు జనం ఓటు వేశారన్న నమ్మకం లేకపోవటంతో రిగ్గింగ్ అంటూ జగన్ రంకెలు వేశారు. రెండు పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ జరిగితే.. బహిష్కరించాలని వైసీపీ పిలుపునిచ్చింది. కానీ దీనిని పట్టించుకోకుండా అరవై శాతం మంది వచ్చి ఓట్లేశారు. ఈవీఎంలతో ఎన్నికలు జరిగినప్పుడు ఈవీఎంలను ట్యాంపర్ చేశారని ఆరోపించారు. ఇప్పుడు బ్యాలెట్ బాక్సులతో ఎన్నికలు జరిగాయి కాబట్టి రిగ్గింగ్ అంటున్నారు. వారికి కావాల్సింది.. ఓటమికి ఓ కారణం మాత్రమేననేది ఈ ఫలితంతో స్పష్టమయింది.

### నీలం సహానిపై విమర్శలు

నీలం సహాని .. జగన్ రెడ్డి హయాంలో చీఫ్ సెక్రటరీగా పని చేశారు. జగన్ చెప్పినట్లుగా చేయటంతో చాలాసార్లు కోర్టు ధిక్కరణ హెచ్చరికలు అందుకున్నారు. జగన్ రెడ్డి కోసం అలా కష్టపడి పని చేసినందుకు అమెకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) పదవి ఇచ్చారు. ఆమె ఇప్పుడు ఎన్నికలను వాయిదా వేయలేదని..గతంలో నిమ్మగడ్డ రమేష్ కుమార్ వాయిదా వేశారని జగన్ ప్రెస్‌మీట్‌లో చెప్పుకొచ్చారు. అంటే ఆమెపై ఎన్నికలను వాయిదా వేయాలని ఒత్తిడి తెచ్చారు.. కానీ వర్కవుట్ అవ్వలేదని జగన్ మాటలను బట్టే అర్థమవుతోంది.

### బ్యాలెట్ బాక్సుల్లో జనం ఆవేదనలు..

మూడు దశాబ్దాల తరువాత పులివెందులలో ఏకగ్రీవాలకు ఫుల్ స్టాప్ పడింది. ఇన్నేళ్ల ప్రజాస్వామ్య సంకెళ్లకు ఓటింగ్‌తో స్వేచ్ఛ వచ్చింది. బ్యాలట్ పద్ధతిలో జరిగిన ఓటింగ్‌లో ప్రజలు తమ ఓటుతో పాటు.. మనోభావాలను ప్రతిబింబించేలా కొన్ని వ్యాఖ్యలు రాసిన స్లిప్పులు కూడా బ్యాలెట్ బాక్సుల్లో వేశారు. కౌంటింగ్‌లో ఈ స్లిప్పులు కూడా బయటపడ్డాయి. ఈ ఎన్నికల ద్వారా అక్కడి ప్రజల ఆవేదన, ఆకాంక్ష లోకానికి తెలిసొచ్చింది. 30 ఏళ్ళ తరువాత తాను ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌కి వచ్చాను, ఈ అవకాశానికి అందరికి దండాలు అంటూ బ్యాలట్ బాక్స్‌లో ఒక చీటి బయటపడింది. దీనితో ఇన్నాళ్లు వైఎస్ కుటుంబ ఏకగీవ నిర్ణయాలతో పులివెందుల ప్రజలు ఎంతగా నలిగిపోయారనే విషయం రాష్ట్రం మొత్తానికి తెలిసొచ్చింది. ‘మా వివేకా సార్‌కి న్యాయం చెయ్యండి సార్’ అంటూ రాసిన ఒక చీటి బయటకు వచ్చి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనితో వైస్ వివేకా హత్య అక్కడి ప్రాంత ప్రజలను ఎంతలా కలచివేసిందో, ఆ తరువాత జరిగిన పరిణామాలు వారిలో ఎంతటి నిస్సహాయతను తెచ్చిపెట్టాయో అన్న ఆవేదన లోకానికి తెలిసింది. పులివెందుల ప్రజలు వైఎస్ కుటుంబానికి వ్యతిరేకంగా గొంతు ఎత్తడానికి కూడా సాహసించలేకపోతున్నారా.? అందుకే చేతికి అంది వచ్చిన ఈ అవకాశాన్ని వారికి అనుకూలంగా మలచుకోవాలని ఆశపడ్డారా. అందులో భాగంగానే ఈ వినతులు, విన్నపాలు బ్యాలట్ బాక్స్ ద్వారా అటు ప్రభుత్వానికి ఇటు రాష్ట్ర ప్రజలకు చెప్పదలచుకున్నారా.

ఇక, ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని, నకిలీ ఓటర్లు వచ్చారని వైసీపీ అధినేత జగన్ ఆరోపిస్తున్నారు. ఇదే నిజమై ఉంటే.. ఎవరైనా ఇలా చీటీల్లో రాసి బ్యాలెట్ బాక్సుల్లో వేస్తారా? తమ అభిప్రాయాలను కుండబద్దలు కొట్టినట్టు చెబుతారా అనే ప్రశ్న వస్తోంది.

### రిటర్న్ గిఫ్ట్..

గెలుపునకి కారణాలు అందరూ చెప్పుకుంటారు గానీ ఓటమికి నైతిక బాధ్యత తీసుకొని హుందాగా ఒప్పుకునేవారు మన రాజకీయాలలో చాలా తక్కువ మందే ఉంటారు. రాజకీయాలలో గెలుపోటములు సహజమని ఓటమిని అంగీకరించగలిగిన చంద్రబాబు నాయుడు లాంటివారు ఆ ఓటమికి కారణాలు విశ్లేషించుకొని తప్పులు సరిదిద్దుకొని మళ్ళీ మళ్ళీ విజయం సాధిస్తుంటారు. కానీ ఓటమికి బాధ్యత వహించడానికి ఇష్టపడని జగన్ వంటి నేతలు ఇతరులను నిందిస్తూ ‘మళ్ళీ మనమే’ అంటూ అందరి కళ్ళకు గంతలు కట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. దానికి మళ్ళీ మళ్ళీ మూల్యం చెల్లిస్తూనే ఉంటారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటమికి ఈవీఎంలకు అంటగట్టి నైతికంగా మనమే గెలిచామని చెప్పుకుంటూ, మళ్ళీ మనమే అంటూ పార్టీ నేతలకు, కార్యకర్తలను జగన్ తప్పుదోవ పట్టిస్తున్నారు. వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా నేల విడిచి సాము చేశారు. అందువల్లే పులివెందుల కంచుకోటలో కూడా పరాభవం తప్పలేదు. నాడు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడుని కుప్పంలో దెబ్బకొట్టి నైతికంగా బలహీనపర్చాలనుకున్నారు. ‘వైనాట్ కుప్పం’ అంటూ టీడీపీ శ్రేణులను పదేపదే రెచ్చగొట్టారు. దానికి టీడీపీ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్‌గా ఈ విజయాలను భావించవచ్చు

### పాతపాటే..

పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలలో వైసీపీ ఓటమిని ఆ పార్టీ నేతలు జీర్ణించుకోవడం చాలా కష్టమే. జగన్, అవినాష్ రెడ్డి అడ్డాలోనే వైసీపీ ఓడిపోవడంతో వారిద్దరి పరువు పోయింది. కానీ ఎప్పటిలాగే వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి మళ్ళీ పాత పాటే పాడారు. ఈ ఎన్నికలలో టీడీపి అక్రమాలకు పాల్పడి గెలిచింది కనుక అది ఓ గెలుపే కాదన్నారు. పులివెందుల ప్రజలెవరూ ఈ పోలింగ్ ప్రక్రియలో పాల్గొననప్పుడు వీటిని ఎన్నికలని ఎలా అంటారని ప్రశ్నించారు. మనకి ఒక రోజు వస్తుంది. ఆ రోజు నిజమైన ఓటర్ల ఓట్లతోనే గెలిచి రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వద్దామని అవినాష్ రెడ్డి కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. శాసనసభ ఎన్నికలలో వైసీపీ ఓడిపోయినప్పుడు జగన్ కూడా ఇలాగే ఈవీఎంల కారణంగా ఓడిపోయామని తమ ఓటమి బాధ్యత నుంచి తప్పించుకున్నారు. ఇప్పుడు అవినాష్ రెడ్డి మాటలు కూడా ఇంచుమించు అలాగే ఉన్నాయి. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలలో బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించినా వైసీపీ ఓడిపోయింది. జగన్, అవినాష్ రెడ్డిల అడ్డాలో.. అదీ జెడ్పీటీసీ వంటి చిన్న ఉప ఎన్నికల్లో. అయినా వచ్చే ఎన్నికలలో మేమే గెలుస్తామని ప్రగల్భాలు పలకడం మానడం లేదు!

### పిటిషన్లు కొట్టివేత

పులివెందులలో జెడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి వైసీపీకి అక్కడి ప్రజాభిప్రాయం, ఎదురవ్వబోయే ఓటమి గురించి ముందే తెలుసు. అప్పటి నుండి ఒక పద్ధతి ప్రకారం అబద్ధాలు మొదలెట్టింది. ఫలితాలు లెక్కింపునకు ముందే హడావిడిగా హైకోర్టులో పిటిషన్ వేశారు. బ్లూ మీడియాలలో ట్రోలింగులు వేశారు. ఫలితాలు వెల్లడైన వెంటనే.. రీపోలింగ్ పై వైసీపీ నేతల వేసిన లంచ్ మోషన్ పిటిషన్లను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది. పులివెందుల జెడ్పీటీసీ పరిధిలోని 15 పోలింగ్ కేంద్రాల్లో, ఒంటిమిట్టలోని 30 పోలింగ్ కేంద్రాల్లో రీ పోలింగ్ నిర్వహించాలని వైసీపీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్ ను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రీ పోలింగ్ అంశంపై ఈసీ నిర్ణయం తీసుకుంటుందని, ఈసీ నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది.

### అడ్డంగా దొరికిన అంబటి

పులివెందుల ఫలితంపై వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు ఓ నకిలీ వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేసి అభాసుపాలయ్యారు. ఆయన ఓ వీడియో పోస్టు చేసి.. కోయ ప్రవీణ్‌కు అంకితం అని పోస్టు చేశారు. అది ఓ వ్యక్తి అదే పనిగా ఓట్లు వేస్తున్న వీడియో. నిజానికి ఆ వీడియో చూస్తే.. అది పులివెందుల స్కూళ్లలో కాదని.. ఉత్తరాదిలో ఎక్కడిదో అని చూస్తేనే తెలిసిపోతుంది. ఆ వీడియోలో ఉన్న వారి దుస్తులు చూసినా అర్థమైపోతుంది. కానీ అంబటి రాంబాబు దాన్ని పులివెందులలో జరిగిందని నమ్మించాలనుకున్నారు. కానీ వెంటనే నెటిజన్లు గుర్తు పట్టారు. ఆ వీడియో ఎక్కడితో బయట పెట్టారు. అది 2023 జులైలో పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల వీడియో. దీన్ని అప్పట్లోనే సుధాంశు ద్వివేది అనే వ్యక్తి పోస్ట్ చేసారు. దాన్ని డౌన్ లోడ్ చేసుకుని అంబటి రాంబాబు సోషల్ మీడియాలో పోస్టు చేసి తప్పుడు ప్రచారం చేద్దామనుకున్నారు కానీ దొరికిపోయారు.

## ప్రజాస్వామ్యం గురించి..

# జగన్ మాట్లాడుతుంటే అసహ్యంగా ఉంది

**- తప్పుబట్టిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



అమరావతి (చైతన్యరథం): పులివెందులలో ఓటమిపాలు కావటంతో జగన్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతుంటే అసహ్యం వేస్తోందన్నారు. పులివెందుల, ఒంటిమిట్టల్లో జరిగిన జెడ్పీటీసీ ఉప ఎన్నికలను ఆయన ప్రస్తావించారు. ప్రజలు స్వయంగా చెబుతున్న దాని ప్రకారం.. ఇక్కడ 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛగా ఎన్నికలు జరిగాయన్నారు. అయినా.. జగన్ ఏదో జరిగిపోయిందని వ్యాఖ్యలు చేస్తుంటే.. విడ్డూరంగా అనిపిస్తోందని అయ్యన్న వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును అందరూ గౌరవించాలన్న ఆయన.. దీనికి విరుద్ధంగా జగన్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో ఎన్ని అరాచకాలు జరిగాయో.. గుర్తులేదా? అని ప్రశ్నించారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో అరాచకాలు చేశారని ఆరోపించారు. ప్రత్యర్థులను నామినేషన్లు కూడా వేయనీయకుండా అడ్డుకుని రక్తపాతం సృష్టించి, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించారని గుర్తు చేశారు. పులివెందులలో ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు ఎక్కడిది?

నువ్వు నరకానికి పోతావ్.. అంటూ సీఎం చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలు అందరూ ఖండించాలని.. జగన్‌కు బుద్ధి వచ్చేలా చేయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి వారు ప్రజాస్వామ్యానికి భారమని వ్యాఖ్యానించారు. అందుకే పులివెందుల ప్రజలు స్వేచ్ఛను కోరుకున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో విజయం దక్కించుకున్న వారికి అభినందనలు తెలిపారు.

ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న జగన్ రెడ్డి.. ముందు ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య దేవాలయానికి జగన్ ఇచ్చే గౌరవం ఇదేనా? ఆ పార్టీ సభ్యులు ఇచ్చే గౌరవం ఇంతేనా అంటూ నిలదీశారు. గత ఐదేళ్లలో అసెంబ్లీలోని ప్రింటర్లు తుప్పు పట్టినట్టే సభ కూడా తుప్పు పట్టింది. గత ప్రభుత్వంలో అసెంబ్లీ ప్రొసీడింగ్స్ కూడా తుప్పుపట్టాయి. గత ప్రభుత్వంలో 5 ఏళ్లలో కేవలం 75 రోజులు పని దినాలు మాత్రమే నడిచాయి. భారతదేశంలో ప్రతి అసెంబ్లీ తక్కువలో తక్కువగా ఏడాదిలో 60 రోజులు జరగాలని పాట్నాలో తీర్మానించాం. కొత్త ప్రభుత్వంలో ఇప్పటికే 31 రోజులు సమావేశాలు జరిగాయి. ఈ నెల 17, 18 నుండి అసెంబ్లీ సమావేశాల ఉండవచ్చు. జగన్, వైసీనీ నేతలు ఇకనైనా అసెంబ్లీకి రావాలి. సమస్యలు అడగాల్సిన బాధ్యత ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు వస్తారో.. రారో ముందే స్పష్టత ఇవ్వాలి. వైసీపీ అసెంబ్లీకి రాకుండా ప్రశ్నలు ఎందుకు వేస్తోంది? ప్రశ్నలు అడిగి సభకు రాకుండా సమయాన్ని వృథా చేస్తోంది. అసెంబ్లీకి రాకుండా ప్రశ్నోత్తరాలకు ప్రశ్నలు పంపుతామంటే కుదరదు. వస్తామంటే వైసీపీకి 2 ప్రశ్నలు కేటాయిస్తాం. రాకపోతే ఆ 2 ప్రశ్నలు ఇతర పార్టీలకు ఇచ్చేస్తామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# దశాబ్దాల అణిచివేతకు బుద్ధిచెప్పిన జనం

**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా**



అమరావతి (చైతన్యరథం): పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘనవిజయంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పందించారు. దేశానికి ఆగస్ట్ 15న స్వాతంత్ర్యం వస్తే పులివెందుల ప్రజలకు ఒక రోజు ముందుగానే వచ్చిందని ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగటంతో వైసీపీ దౌర్జన్యాలు, బెదిరింపులు పని చేయలేదన్నారు. 30 ఏళ్ల తర్వాత ఓటు వేశామని ఓటర్లు బ్యాలెట్ బాక్సుల్లో చీటీలు వేశారంటూ ఇన్నాళ్లూ అక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో అర్థమవుతోందన్నారు. పులివెందులలో ప్రజాస్వామ్యం దశాబ్దాలుగా జగన్ కుటుంబం చేతుల్లో బందీగా మారిందన్నారు. నేడు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం శాంతి,భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవటంతో ప్రజలు స్వేచ్ఛగా తరలివచ్చి పెద్ద సంఖ్యలో ఓటేశారన్నారు. ఇన్నాళ్ల అణిచివేతకు ఓటు రూపంలో జగన్‌కు బుద్ధిచెప్పారన్నారు.

ఇప్పటికైనా రాజకీయ నాయకుడు ఎలా ఉండాలో జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు. సీఎం చంద్రబాబుపై జగన్ పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలన్నారు. లెక్కలేనన్ని పాపాలు చేసిన జగన్‌కు...నరకానికి ఎవరు వెళతారో తెలియదా అని ధ్వజమెత్తారు. కల్తీ మందు అమ్మి ప్రజల ప్రాణాలను బలిగొన్న జగన్ కచ్చితంగా నరకానికే వెళ్తారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా జగన్ తన వక్రబుద్ధి మార్చుకోవాలని పల్లా శ్రీనివాస్‌రావు అన్నారు.

# పులివెందులకు నిజమైన స్వాతంత్ర్యం

***- హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ***




అమరావతి (చైతన్యరథం): పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం పట్ల హిందూపురం ఎమ్మెల్యే, నటసింహం బాలకృష్ణ స్పందించారు. పులివెందుల ఎన్నికల్లో ప్రజలు ప్రజాస్వామ్యానికి ప్రజలు ఓటేశారన్నారు. దశాబ్దాల తరువాత స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న ప్రజలు ఇప్పటి వరకు నిరంకుశంగా వ్యవహరించిన వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. గతంలో నామినేషన్ వేసేందుకు కూడా భయపడిన నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలు, గట్టి భద్రత కల్పించడంతో ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేశారని అన్నారు. ఈ విజయం ప్రతి ఒక్క కార్యకర్తదీ అని బాలయ్య పేర్కొన్నారు. ప్రజలను నిలువరించేందుకు.. ఓటు వేయకుండా అడ్డుకునేందుకు వైసీపీ చేసిన కుటిల ప్రయత్నాలను ప్రజలే తిరస్కరించి.. ధైర్యంగా ముందుకు వచ్చి ఓటేశారన్నారు మూడు దశాబ్దాల తర్వాత పులివెందులలో ప్రజాస్వామ్యానికి ప్రజలు పట్టం కట్టారని సంతోషం వ్యక్తం చేశారు.

# ఉహించిన దానికన్నా ఎక్కువ మెజార్టీ

**- పులివెందుల టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి**

కడప (చైతన్యరథం): పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘనవిజయంపై తెలుగుదేశం పార్టీ పులివెందుల ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) స్పదించారు. గత 30 ఏళ్లుగా పులివెందులలో జెడ్పీటీసీ ఎన్నికలు జరగలేదని గుర్తుచేశారు. అన్నీ బలవంతపు ఏకగ్రీవాలేనన్నారు. నేడు ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయటంతో జగన్ ఆటలు సాగలేదన్నారు. పులివెందులలో గత ఐదేళ్లలో వైసీపీ కార్యకర్తలను జగన్ భ్రష్టు పట్టించారని బీటెక్ రవి విమర్శించారు. కార్యకర్తలు జగన్‌ను బండబూతులు తిడుతున్నారని ఆరోపించారు. పులివెందులలో ఉహించిన దానికన్నా మెజార్టీ ఎక్కువ వచ్చిందన్నారు. రీ పోలింగ్ అడిగింది వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డినేనని.. రీ పోలింగ్‌లో కూడా ప్రజలు కూటమి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డికే ఓటేశారన్నారు. దమ్ముంటే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పులివెందుల ఉప ఎన్నికకు పంపాల్సిందని ఎద్దేవా చేశారు. జగన్ మాట మాట్లాడితే గంగమ్మ జాతర, రప్పా రప్పా అంటున్నారని... పులివెందుల ఉప ఎన్నికలో రప్పా రప్పా బ్యాచ్ ఏమైందని బీటెక్ రవి ప్రశ్నించారు.



# డిపాజిట్ లేకుండా బుద్ధిచెప్పారు

**- జగన్‌పై ప్రజావ్యతిరేకతకు నిదర్శనం**
**- పులివెందుల ఓటర్లలో చైతన్యం**
**- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం (చైతన్యరథం): పులివెందులలో ఓటర్లు ఇచ్చిన తీర్పు జగన్‌కు చెంప పెట్టు అని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వ్యాఖ్యానించారు. గురువారం ద్రాక్షారామంలో మీడియా సమావేశంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ ఓటమి జగన్‌రెడ్డి, వారి అనుచరులకు పెద్ద గుణ పాఠమన్నారు. పులివెందుల సింహం నేడు గ్రామ సింహం.. పులి వెందుల పులి నేడు పిల్లిగా అయిపోయిందంటూ ఎద్దేవా చేశారు. కొడాలి నాని నాడు వైనాట్ కుప్పం అన్నారు.. నేడు వైనాట్ పులి వెందుల అయిందని వ్యాఖ్యానించారు. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల్లో వైసీపీ కనీసం డిపాజిట్‌ను కూడా దక్కించుకోలేదని, వైసీపీపై ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఫలితాలే నిదర్శనమ న్నారు. మాట మాటకు అధికారుల బట్టలు ఊడదీస్తానన్న జగన్‌కు నేడు పులివెందులలో ఓటర్లు బట్టలు ఊడదీశారన్నారు. జగన్ ప్రస్తుత పరిస్థితి ఇలా ఉందంటూ బట్టలు ఊడదీసిన బొమ్మను మీడియా ముందు ప్రదర్శించారు. ఒకరకంగా చూస్తే పులివెందు లలో వైసీపీ ఆత్మహత్య చేసుకున్నట్టే అని ఎద్దేవా చేశారు. ఇప్ప టికైనా తీరు మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని చోట్ల డిపాజిట్ కోల్పోవడం ఖాయమని పేర్కొన్నారు. గత ఎన్నిక ల్లో 151 సీట్లు గెలుచుకుని తీవ్ర అహంకారంతో ప్రజా సంక్షేమం మరచి రెచ్చిపోయారని గుర్తు చేశారు. ఒక సైకో.. ఉన్మాదుల్లా వ్యవహరిస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించారన్నారు. భవిష్యత్తులో వైసీపీ పరిస్థితి మరింత దిగజారుతుందని, ఇప్ప టికైనా ప్రజాస్వామ్య విలువలు పాటిస్తూ ప్రవర్తించకపోతే ప్రజల ఆగ్రహానికి గురవుతారని మంత్రి హెచ్చరించారు. ఈ సమావేశం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో జగన్ జిమ్మిక్కులకు అడ్డుకట్ట

**- ప్రజలు కసితో బుద్ధి చెప్పారు**
**- ఇది ప్రజాస్వామ్య విజయం**
**- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు**
**- రైతుల కృతజ్ఞతా ర్యాలీకి హాజరు**



సంతబొమ్మాళి (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం పాలేశ్వర స్వామి గుడి నుంచి కోటబొమ్మాళి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకూ రైతులు ట్రాక్టర్లతో గురువా రం కృతజ్ఞతా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఎనిమిది కిలోమీటర్లు జరగగా వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది. కూటమి ప్రభుత్వానికి పులివెందుల ప్రజలు ఘనంగా మద్దతు తెలిపారు. ఇది ప్రజ విజయం.. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్ రెడ్డికి లేదన్నారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ మరి కొద్దిరోజు ల్లో పార్టీ జెండా పీకే పరిస్థితి ఉందని జోస్యం చెప్పారు. పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయటంతో వైసీపీ దొంగ ఓటర్లు, బెదిరింపులు, జిమ్మిక్కులు పనిచేయలేదన్నారు.

జగన్ కుటుంబంపై ప్రజలు ఎంత కసిగా, వ్యతిరేకంగా ఉన్నారో జెడ్పీటీసీ ఉపఎన్నికల ఫలితాన్ని బట్టి స్పష్టమవుతోందన్నారు. గత 30 ఏళ్లుగా పులివెందులలో ఏకగ్రీవంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించారని, ప్రత్యర్థులు ఎవ్వరూ నామినేషన్ వేయకుండా చేసి భయానక వాతావరణాన్ని జగన్ సృష్టించాడని మండిపడ్డారు. నేడు కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో ప్రజలకు కొండంత ధైర్యం వచ్చిందని తెలిపారు. మద్యం కుంభకోణంలో చట్టం తన పని తాను చేసుకుంటుందని పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రాలో రూ.400 కోట్ల అవినీతి జరిగిందని, అన్నీ కూడా విచారణలో తెలుస్తాయన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిం చే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి పరిస్థితులు సృష్టిస్తే సహించ చేదిలేదని హెచ్చరించారు.

**కూటమి ప్రభుత్వంలో రైతే రాజు**

కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఎన్నికల హామీలో భాగంగా అన్నదాత – సుఖీ భవ పథకానికి సంబంధించి తొలి విడత నిధులు ఇప్పటికే విడుదలయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో 46,85,838 మంది రైతులకు రూ.3,175 కోట్ల మేర రైతులకు లబ్ది చేకూ రిందన్నారు. ఇందుకు కృతజ్ఞతగా రైతులు ర్యాలీ నిర్వహించడం హర్షణీమన్నారు. రైతులపై గత ప్రభుత్వ నిర్లక్ష వైఖరిని తూర్పార బట్టారు. గత ప్రభుత్వ ఆరాచక పాలనతో గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నా రని మంత్రి తెలిపారు. విత్తనాల నుంచి విక్రయం వరకు రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ఐదేళ్ల పాటు పూర్తిగా విస్మరించిందని తీవ్రస్థాయిలో మండిప డ్డారు. గడిచిన ఐదేళ్లలో జగన్ రైతుల కోసం ఒక్క మంచి పని కూడా చేయలేదని అన్నారు. సెంటు భూమికి కూడా భూపరీక్షలు చేయలేదని ధ్వజమెత్తారు. వ్యవసాయ యాంత్రీకరణ కోసం వైకా పా హయాంలో ఒక్క పైసా కూడా ఖర్చు పెట్టలేదని అన్నారు. కూటమి ప్రభుత్వానికి రైతులు బ్రహ్మరథం పడుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, టీడీపీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## అమెరికాలో విద్యకు గురుకుల విద్యార్థిని

**- మంత్రి బాలవీరాంజనేయస్వామి అభినందన**
**- ప్రోత్సాహకంగా రూ.లక్ష సాయం**



కొండపి (చైతన్యరథం): కెన్నడీ లుగర్ యూత్ ఎక్స్చేంజ్ అండ్ స్టడీకి ఎంపికైన సింగరాయకొండ గురుకుల పాఠశాల ఇంటర్ విద్యార్థిని సూరపోగు డెలిశాని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అభినందించారు. గురుకుల సంస్థ అదనపు కార్యదర్శి సునీల్ రాజ్‌కుమార్, అకాడమిక్ సంయుక్త కార్యదర్శి సంజీవ్‌రావుతో కలిసి గురువారం మంత్రి డెలిశాను ఘనంగా సన్మానించారు. విద్యార్థిని అమెరికా సంయుక్త రాష్ట్రాలలో కెన్నడీ–లుగర్ యూత్ ఎక్స్చేంజ్ అండ్ స్టడీ కార్యక్రమం కింద ఉన్నత విద్యను అభ్యసించే అరుదైన అవకాశం పొందింది. ఈ సందర్భంగా మంత్రి ప్రోత్సాహకంగా రూ.లక్ష చెక్కును అందజే శారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని విద్యార్థులు కష్టపడి చదవాలన్నారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకుసాగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, ఆమె తల్లిదండ్రులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీవో, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో విశ్వాసాన్ని కోల్పోయారు

**- వైసీపీ అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా జగన్ విఫలం**
**- సొంత నియోజకవర్గంలోనూ ప్రజలు నమ్మేస్థితి లేదు**
**- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



బాపట్ల (చైతన్యరథం): పులివెందుల నియోజకవర్గ ప్రజల విశ్వా సాన్ని ఎమ్మెల్యే జగన్ కోల్పోయాడని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గం ముప్పవరం క్యాంప్ కార్యాలయంలో గురువారం లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలపై స్పందించారు. సొంత నియోజకవర్గ ప్రజలు కూడా జగన్‌ను నమ్మే పరిస్థితి లేద న్నారు. 2019 నుంచి 2024 వరకు తాము 23 మంది ఎమ్మెల్యే లమే ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యల తరుపున ధైర్యంగా అప్పటి వైసీపీ ప్రభుత్వంపై పోరాడామన్నారు. వైసీపీ చేసిన తప్పులను ప్రజాక్షేత్రంలో ఎండగట్టామని తెలిపారు. ప్రస్తుత వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రాకుండా ప్రజలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. విమర్శల పేరుతో విధ్వంసం చేస్తూ రెచ్చగొడుతూ అమాయక ప్రజలను తొక్కుకుంటూ పోవడం జగన్‌రెడ్డికి అలవా టుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ 6 హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వెల్లడిం చారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా పొగాకు రైతుకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్ల ప్రక్రియను కొనసాగించాలని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో జరిగిన జిల్లాల పునర్విభజన అశాస్త్రీయంగా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఏర్పాటు చేసిన జిల్లాల పునర్వి భజన కమిటీ ప్రజాభిప్రాయం సేకరించి కూటమి ప్రభుత్వానికి అందజేస్తుందన్నారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా జిల్లాల పునర్విభజనలో మార్పులు, చేర్పులు జరుగుతాయని తెలిపారు.

# తప్పుడు సర్వే నెంబర్లలో భూమి ఇచ్చారు

**పొరపాట్లు సరిదిద్దాలని బాధితుడి ఫిర్యాదు - కన్నబిడ్డను అమ్మిందని కోడలిపై అత్త ఫిర్యాదు - ప్రజావినతుల కార్యక్రమంలో సమస్యలు**



మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం జరిగిన ప్రజావినతుల కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, డీసీఎంఎస్ చైర్మన్ వల్లనం హరిబాబు అర్జీలు స్వీకరించా రు. 2015 జూన్ 20న తన భూమి కొలతలు కొలిచినప్పుడు ఉన్న సర్వే నెంబర్ల బదులుగా తప్పుగా సర్వే నెంబర్లు ఇచ్చారని పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం కాకాని గ్రామానికి చెందిన గోను గుండ్ల పూర్ణచంద్రరావు సమస్యను వివరించారు. గత నెల 28న రూ.550 చలానా చెల్లించినప్పటికీ ఇప్పటివరకు తన భూమికి సంబంధించిన రిపోర్టు అందలేదు. ప్రస్తుతం సర్వే నంబర్ 245/బీ లో ఉన్న 38 సెంట్ల భూమికి బదులుగా 252/సీ, 248 వంటి తప్పు సర్వే నెంబర్లు ఇవ్వడం జరిగింది. తన భూమికి సంబంధం చి సర్వే నెంబర్లలో జరిగిన పొరపాట్లు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు.

***కోడలిపై అత్త ఫిర్యాదు***

ఏలూరు జిల్లాకు చెందిన ముసునూరు మండలం చిల్లబొయి నపల్లి గ్రామానికి చెందిన గుడ్డేటి భూలక్ష్మి సమస్యను వివరిస్తూ తన కుమారుడు గుప్పెటి నాగేంద్ర 2024 ఫిబ్రవరిలో జుజ్జూ వరపు వరప శైలజను ప్రేమ వివాహం చేసుకున్నాడు. గత సంవ త్సరం వినాయక చవితి సందర్భంగా రోడ్డు ప్రమాదంలో తన కుమారుడైన నాగేంద్ర ఎడమచేతికి తీవ్ర గాయం కాగా అనంత రం చేతిని పూర్తిగా తొలగించాల్సి వచ్చింది. అదే సమయంలో తన కోడలు గర్భవతిగా ఉండగా ఆమె తల్లిదండ్రులు జుజ్జావరపు ఏసే బు, జుజ్జావరపు పేజమ్మ బలవంతంగా పుట్టింటికి తీసుకువెళ్లా రని వివరించింది. పుట్టిన మగ బిడ్డను రూ.5 లక్షలకు హైదరాబా ద్‌కు చెందిన వారికి విక్రయించారని తెలిపింది. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా శిశువు ప్రస్తుతం ఏలూరు అనాథాశ్ర మంలో ఉందని తెలిపారు. ఈ ఘటనకు పాల్పడిన వారిపై చర్య లు తీసుకుని తన మనుమడిని తమకు అప్పగించాలని అభ్య ర్థించారు.

***చేపలస్టాల్‌ను మరొకరికి కేటాయించారు***

తమ గ్రామంలో ఆర్టీసీ బస్ స్టేషన్ ఆవరణలో పీఎంఎంఎస్‌వై పథకంలో భాగంగా చేపల స్టాల్ కేటాయించారని పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామానికి చెందిన వీర వెంకట సత్యవతి వివరించింది. 24.04.2023 నుంచి 23.04. 2028 వరకు ఐదేళ్ల కాలానికి నామినేషన్ ఆధారంగా ఆర్టీసీ వారు జిల్లా మత్స్యశాఖకు స్థలం కేటాయించారు. ఈ క్రమంలో చేపల స్టాల్ తనకు కేటాయించినట్లు చెప్పారు. దీని నిర్మాణానికి స్వంత నిధులతో రూ.3,68,560 ఖర్చు చేసి అదనంగా రూ.51,530 సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించినట్లు వివరించింది. ఏడు నెలల పాటు అద్దె క్రమంగా చెల్లించినా ఎటువంటి ముందస్తు సమాచా రం ఇవ్వకుండా టెండర్ పిలిపించి చేపల స్టాల్ కాకుండా బ్యూటీ పార్లర్‌గా టెండర్‌లో చూపించి వేరే వ్యక్తికి కేటాయించి నట్లు ఫిర్యాదు చేసింది. టెండర్‌కు ముందురోజు మాత్రమే సమా చారం ఇచ్చారని, దుకాణం కోసం సుమారు రూ.7 లక్షల పెట్టుబడి పెట్టి అప్పులపాలు కాగా వేరే వారికి కేటాయించారని ఆవేదన వ్యక్తం చేసింది. సమస్యను పరిష్కరించాలని కోరారు.

# నేటి నుంచే ఉచిత బస్సు ప్రయాణం

**సీఎం చేతులమీదుగా స్త్రీశక్తి ప్రారంభం - స్వాతంత్ర్య దినోత్సవాన పథకానికి శ్రీకారం: సమాచార మంత్రి కొలుసు పార్థసారథి**




అమరావతి (చైతన్యరథం): సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం విజయవాడలో శ్రీకారం చుట్టనున్నారని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

గురువారం సచివాల యం ప్రచార విభాగంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో దాదాపు 50 శాతం మంది మహిళలే ఉన్నారని, వారి సంక్షేమాన్ని కాంక్షిస్తూ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్వాతంత్ర్య దినోత్సవ సంద ర్భంగా 'స్త్రీ శక్తి' పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కానుకకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. ఈ పథకం ద్వారా దాదాపు 2.50 కోట్ల మంది రాష్ట్ర మహిళలు రాష్ట్రంలోని 74 శాతం బస్సుల ద్వారా రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కలుగుతుందన్నారు.

ఇందు కోసం ప్రభుత్వం దాదాపు రూ.1,970 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు డ్రైవర్లు, కండక్టర్లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఉచిత ప్రయాణం సందర్భంగా ఉండే రద్దీ దృష్ట్యా ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా నడుచు కోవాలని, టిమ్ ద్వారా "జీరో ఫేర్" టికెట్‌ను ఏ విధంగా ఇవ్వాలో ట్రైనింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. ఆర్టీసీకి మొత్తం 11,449 బస్సులు ఉండగా ఇందులో 8,458 బస్సులు (74 శాతం) అంటే పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ. ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో ఈ ఉచిత ప్రయాణ పథకం అమలుకానున్న దని తెలిపారు. స్త్రీ శక్తి పథకాన్ని వినియోగించుకునే మహిళలు రాష్ట్రానికి చెందిన వారై.. ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు, రేషన్ కార్డు వంటి ప్రభుత్వ గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు.

## ఇది ప్రజాస్వామ్య విజయం

**- జెడ్పీటీసీల ఓటమి జగన్‌కు చెంపపెట్టు**
**- వారి అరాచకాలు చూసే ఓడించారు**
**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



నెల్లూరు(చైతన్యరథం): పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలు జగన్‌కు చెంపపెట్టు అని మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. జగన్ ఎలాపడితే ఆలా మాట్లాడితే సాహించేది లేదని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ దగ్గర నుంచి చిన్న స్థాయి పోలింగ్ అధికారిని కూడా దుమ్మెత్తి పోసిన జగన్.. నేడు ఫలితాలు చూసి బాధ ఇంకా ఎక్కువైంది.. ఇవి ప్రజాస్వా మ్యం విలువలు కాపాడుకునే ఎన్నికలు..ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పారని తెలిపారు. గతంలో మీరు ఓటర్లను పోలింగ్ స్టేషన్‌లకు కూడా రానివ్వకుండా ఎన్నికలు జరిపిన తీరు సిగ్గుచేటు. నేడు పులివెందులలో ఒక మహిళ మీకు డిపాజిట్ లేకుండా గల్లంతు చేసింది. ఇది ప్రజాస్వామ్య విజయం. మాట, మర్యాదలో తేడా వస్తే జగన్..అవినాష్‌రెడ్డి అయినా ఒకటే..జాగ్రత్త అని హెచ్చ రించారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబుపై మీరా మాట్లాడేది..ఫ్రస్ట్రేషన్‌తో పిచ్చి ముదిరి చిన్న మెదడు చితికింది.. మానసిక డాక్టర్ దగ్గరికి వెళ్లి చూపించుకోవాలని హితవుపలికారు. పులివెందుల ప్రజలు మీ అరాచకాలు చూసి టీడీపీ అభ్యర్థిని గెలి పించారు. జగన్ కుసంస్కారంతో ఇతర పార్టీల నేతలపై నీచమైన భాషను వినియోగిస్తున్నారు. చంద్రబాబును ఏకవచనంలో మాట్లా డటం చూస్తే అర్థమవుతుంది ఆయన సంస్కారం. ఇంత దిగజారిన భాష ఎవరూ వాడలేదు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే ఈసీ రీపోలింగ్ పెడితే బాయ్‌కాట్ ఎందుకు చేశారు? అని ప్రశ్నిం చారు. పులివెందుల, ఒంటిమిట్టలో గెలిచిన అభ్యర్థులకు శుభా కాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. జగన్‌ను ఏదైనా చెప్పాలంటే మాకు సిగ్గు చేటు అనిపిస్తుంది. వివేకా హత్య, అనంతర పరిణామాలు కడప ప్రజలు కళ్లారా చూశారు.. అయన కూతురు పడే వేదన చూసి నేడు ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించారని పేర్కొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలను కాపాడుతున్నాం

**లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



కొండపి (చైతన్యరథం): ఆపదలో ఉన్న బాధితులను అదుకో వడంలో తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని సాంఘి క సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి తెలిపారు. గురువారం టంగుటూరు మండలం తూర్పునాయు డుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో 121 మంది లబ్ధిదారు లకు రూ.60.77 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మం త్రి పంపిణీ చేశారు. వీటితో పాటు బాధితులు త్వరగా కోలు కోవాలని ఆకాంక్షిస్తూ చంద్రబాబు రాసిన లేఖను కూడా అం దజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజాఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కొండపి నియోజకవర్గంలో 631 మంది లబ్ధిదారులకు రూ.5.73 కోట్ల ఆర్థిక సహాయం అందించామ న్నారు. పేదలకు ఆరోగ్య పరంగా ఆర్థిక తోడ్పాటు అందించాల న్న సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా సీఎం సహాయ నిధి నుంచి రూ.450 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సూపర్‌సిక్స్ పథకంలో భాగంగా ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అనంతరం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో జరుగుమల్లి మండలం చతుకుపాడు గ్రామంలోని తారకరామ సీహెచ్‌సీ గ్రూపునకు కిసాన్ డ్రోన్‌ను పంపిణీ చేశారు. స్వయంగా కిసాన్ డ్రోన్‌ను ఆపరేట్ చేసి డెమో కార్యక్రమంలో పాల్గొన్నారు. కిసాన్ డ్రోన్ యూనిట్ విలువ రూ.9.80 లక్షలు కాగా, ఇందులో రూ.7.84 లక్షలు సబ్సిడీ పోను గ్రూప్ వాటాగా రూ.1.96 లక్షలు ఉంటుందని వివరించారు.

## వెలుగొండ నుంచి పాలేరు, ముసికి నీరు

**కేటాయింపులు చేస్తూ ఉత్తర్వులు - చంద్రబాబుకు మంత్రి డోలా కృతజ్ఞతలు**

కొండపి(చైతన్యరథం): వెలుగొండ తూర్పు ప్రధాన కాలువ నుంచి పాలేరు, ముసికి నీటి కేటాయింపులు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నిమ్మల రామనాయుడుకు గురువారం ఒక ప్రకటనలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గురు వారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ దీని వల్ల కనిగిరి పరిసర గ్రామాలతో పాటు పొన్నలూరు, మర్రిపూడి, జరుగుమల్లి, సింగరాయకొండ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. దీంతో పాటు పాలేరుపై ఉన్న సంగమేస్వర ప్రాజెక్ట్, ఈవీ చానల్‌కి ఇది ఉపయోగకరమన్నారు. ఈ నీటి కేటాయింపులతో వర్షాభావ ప్రాంతాలకు సాగు, తాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఈ ప్రాంత రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్‌రెడ్డికి ప్రజలు చెంపదెబ్బ

**- పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది**
**- వచ్చే ఎన్నికల్లోనూ కూటమిదే విజయం**
**- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్**



అమరావతి (చైతన్యరథం): పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు ప్రజాస్వామ్య బద్ధంగా ఓటేసి కూటమిని గెలిపించా రని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పులివెందుల, ఒంటి మిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి విజయం సంతోషాన్ని చ్చిందన్నారు. కూటమి అభ్యర్థులకు భారీ మెజార్టీ రావడం, వైసీపీకి డిపాజిట్ కూడా దక్కకపోవడం చూస్తుంటే అక్కడి ప్రజలకు వైసీపీపై ఎంత వ్యతిరేకత ఉందో ఆ పార్టీ నేతలు తెలుసుకోవాలని హితవు పలికారు.స్వాతంత్ర్య దినోత్సవానికి ఒకరోజు ముందు పులివెందుల ప్రజలకు స్వేచ్ఛ లభించిందన్నారు. జగన్ వ్యవహారశైలి అతని పతనానికి నాంది పలికిందన్నారు.ధైర్యంగా ఓటు వేసేలా ఏర్పాట్లు చేస్తామని భరోసా ఇచ్చామని, ఈ క్రమంలో మూడు దశాబ్దాల తర్వాత పులివెందుల ప్రజలు స్వేచ్ఛాయుతంగా ఓట్లేశారన్నారు.పులివెందుల ఓటమి జగన్ రెడ్డికి చెంపదెబ్బ అన్నారు.ఈ ఫలితాలతో జగన్ కు కనువిప్పు కలగాలని కోరుకుంటున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ, సార్వత్రిక ఎన్నికల్లోనూ కూటమిదే విజయమన్నారు. ఇది ప్రజా విజయమని మంత్రి దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులకు మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు.

## యువగళం వాలంటీర్ మృతి

**- అంత్యక్రియల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు**
**- పాడె మోసిన శాప్ చైర్మన్ రవినాయుడు**



అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రాణంగా జీవించి లోకేష్ యువగళంలో వాలంటీర్‌గా పనిచేసిన నిమ్మల లోకేష్ గురువారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఆయన భౌతికకాయానికి కార్యకర్తలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దహన సంస్కారాల ఖర్చును భరించడం తో పాటు కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. అంత్యక్రి యల్లో శాప్ చైర్మన్ రవినాయుడు, చంద్రశేఖర్ నాయుడు, శ్రీపతిబాబు పాల్గొని పాడె మోశారు. యువగళం కోఆర్డినేటర్లు, వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు.

# కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లుల చెల్లింపు

**బనగానపల్లెలో 376 మందికి రూ.73 లక్షలు - వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపుతో నిలిపివేసింది - నేడు కూటమి పాలనలో న్యాయం చేశారు: రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

బనగానపల్లె (చైతన్యరథం): 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపట్టిన లబ్ధిదారులకు తన చేతులమీదుగా నగదు అందజేయడంపై రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ఆయనను కాంట్రాక్టర్లు, వ్యక్తిగత లబ్ధిదారులు కలిసి సంతోషం వ్యక్తం చేశారు. గతంలో చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం లబ్ధిదారులు, కాంట్రాక్టర్లపై కక్ష సాధింపులకు పాల్పడిందని మంత్రి మండిపడ్డారు. అయినప్పటికీ న్యాయ పోరా టం చేసి తమకు హక్కుగా రావాల్సిన నిధులను సాధించుకున్న లబ్ధిదా రులకు అభినందనలు తెలిపారు. 2017 -19 మధ్యకాలం లో నాటి ప్రభుత్వం ప్రతిపాదించిన మినీ గోకులం షెడ్లు, సీసీ రహదారులు, ఐహెచ్‌హెచ్‌ఎల్, నరేగా పనులు, హార్టికల్చర్ కింద మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేసినప్పటికీ.. ఆయా పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు, ఆయా వ్యక్తిగత లబ్ధిదారులకు.. ఆ తర్వాత అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం 21 శాతం నిధులను వారికి ఇవ్వకుండా హోల్డ్‌లో ఉంచారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎన్ని సార్లు ప్రాధేయపడిన లబ్ధిదా రులు, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో, వారు చివరకు న్యాయస్థా నాలను ఆశ్రయిం చాల్సిన పరిస్థితి తీసుకొచ్చారు.. న్యాయ స్థానాలు వ్యక్తిగత లబ్ధిదారులు, కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించాల్సిందిగా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.. దీంతో నేడు కోర్టు ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గంలోని 5 మండలాల్లోని దాదాపుగా 376 మంది లబ్ధిదారులకు రూ. 73,28,299 నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. ఈ మొత్తం (FTO) లను నేడు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించడం జరిగింది.. దీంతో ఆయా లబ్ధిదారులు, కాంట్రాక్టర్లు సంతోషం వ్యక్తం చేశారు.



# కూలుతున్న కోటలు.. జగన్ హాహాకారాలు!

పులివెందులలో నలభై ఎళ్లుగా దొంగ ఓట్లపై ఆధారపడి బతుకుతున్న రాజకీయ కుటుంబం.. దొంగఓట్లు, ప్రజాస్వామ్యం అంటూ గగ్గోలు పెట్టడం హాస్యాస్పదంగా ఉంది. నలభై ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి స్వేచ్ఛగా ఓటేశారు. ఇన్నేళ్ల తర్వాత పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచి అప్రజాస్వామ్యం ఓడింది.నాలుగు దశాబ్దాల తర్వాత మొదటిసారి పులివెందుల ఓటర్లకు స్వేచ్ఛగా ఓటే వేసే అరుదైన అవకాశం లభించింది. గతంలో పులివెందులలో ఏ ఎన్నిక జరిగినా రక్త పాతం జరగాల్సిందే. అయితే ఈసారి చరిత్ర మారింది. పులివెందుల ఉప ఎన్నికలను టీడీపీ, వైసీపీ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయో అధికార యంత్రాంగం కూడా అంతే పట్టుదలగా తీసుకోవడంతో కొన్ని చెదురు మదురు ఘటనలు తప్ప పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ ఏర్పాట్లలో అధికార యంత్రాంగం చివరివరకు అప్రమత్తంగా వ్యవహరించి ఎంపీ అవినాష్‌రెడ్డిని, అధికార పార్టీ ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డిని సహ పోలింగ్‌కు ముందే అరెస్టు చేసి నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వానికి పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు అపూర్వ మద్దతు తెలిపారు. జగన రెడ్డి రాక్షస రాజకీయాన్ని సహించేది లేదని తీర్పు ఇచ్చారు. నెత్తికెక్కిన నడమంత్రపు నాయకుడి కళ్ళు నేలకు దించారు ప్రజలు. సొంత పులివెందుల జడ్‌పీటీసి ఎన్నికల్లో డిపాజిట్ కోల్పోయి నందుకు జగన్ సిగ్గుపడాలి. ఆ రోజు కుప్పం పురపాలక ఎన్నికల్లో తెలుగుదేశం ఓడిపోయినందుకు చంద్రబాబు అసెంబ్లీకి వస్తే ఆయన ముఖం చూడాలని వుందని వెటకారం చేసిన జగన్ రెడ్డి, ఈ రోజు సొంత పులివెందులలో డిపాజిట్ కోల్పోయినందుకు తల ఎక్కడ పెట్టుకొంటారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

చట్టబద్ధ పాలనకు సమాధి కట్టి ఓటర్లను ఓడించి తాను గెలవడానికి అడ్డదారిని ఎంచుకున్న ప్రబుద్ధుడు జగన్ రెడ్డికి ప్రజాస్వామ్యం అన్న పదం నోటివెంట తప్ప ఆచరణలో ఎక్కడా కనిపించదు. ఎన్నికల్లో గెలుపు కోసం రాజ్యాంగ వ్యవస్థల్ని భ్రష్టు పట్టించే ప్రక్రియలో తండ్రి వైఎస్ కంటే నాలుగు ఆకులు ఎక్కువే చదివిన జగన్ రెడ్డి సామ, దాన, దండోపాయాలతో ఓట్లను కొల్లగొట్టి.. ఓటర్లను ఓడించి తాను గెలవడానికి అలవాటు పడిన జగన్ రెడ్డికి ఈ సారి దొంగ ఓట్లు గుద్దుకోవడానికి వీలు పడకపోవడంతో అక్కసుతో ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు వేశామని ఓటుతో పాటు వేసిన స్లిప్‌లు బయటపడటం అంటే అక్కడ ఎంత దారుణమైన పరిస్థితులు ఉన్నాయో అర్థం అవుతుంది. ఏ ఎన్నికలైనా ఏక పక్షంగా జరిగి పోవాలన్నదే ఫ్యాక్షనిస్టుల నైజం. తాను అనుకొన్నట్లు ఏక పక్షంగా ఎన్నికలు జరగలేదని గంగ వెర్రులెత్తిన జగన్ రెడ్డి.. పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికల్లో పోలీసులు పచ్చచొక్కాలు వేసుకుని డ్యూటీ చేశారని, చంద్రబాబూ ఇవే నీకు చివరి ఎన్నికలు కావచ్చు అని, ఈ ముసలి వయసులో కృష్ణా, రామా అనుకుంటే పుణ్యం అయినా వస్తుందని, ఇలాచేస్తే గనుక నరకానికి పోతారంటూ ఇష్టానుసారం నోరు పారేసుకున్నారు. డీఐజీ వ్యవస్థ మాఫియా ముఠాలా పనిచేస్తుందని, చంబల్‌లోయ బందిపోట్లను మైమరిపించేలా దౌర్జన్యంగా చంద్రబాబు ఓట్లు వేయించుకున్నారని, చంద్రబాబును ఎవరూ లీడర్ అనరని ఫ్రాడ్‌స్టర్ అంటారంటూ జగన్ మాట్లాడటం చూసిన ప్రజలు.. ఆయన తినేది, అన్నమా?లేక మరొకటా ? అన్న అనుమానం కలుగుతోందంటున్నారు. పంది ఎంత బలిసినా నంది కాదు అన్న సామెతగా. ముఖ్యమంత్రిగా పని చేసి న వ్యక్తి ఈ విధమైన భాషతో చంద్రబాబుపై నోరు పారేసుకోవడం జగన్ నీచ రాజకీయానికి నిదర్శనం. చంబల్ లోయ బందిపోట్లను మరిపించారు అన్నారు జగన్. అసలైన చంబల్ లోయ బందిపోట్లు ఎవరో మీ నాయకుడు, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంని అడిగితే చెప్పగలరు. జగమంతా దోచిండు, జగన్ ఖాతాలో దాచిండు రాజశేఖరరెడ్డి. స్వతంత్ర భారత చరిత్రలో ఎవరూ ఇంత అవినీతికి పాల్పడలేదు. 2004 ఎన్నికల్లో 30 లక్షలు అప్పులున్నాయని అఫిడవిట్ సమర్పించిన జగన్‌కి అయిదేళ్ళలో ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయని మీ మిత్రుడు, సహచరుడు కేసీఆర్ గతంలో అన్నారు. దీనిని బట్టి ఎవరు బందిపోటు దొంగలో ఆయననే అడగాలి. కనీసం వంగోని టెంకాయ కొట్టలేని నీవు చంద్రబాబు వయసు గురించి మాట్లాడటానికి సిగ్గు అనిపించడం లేదా జగన్ రెడ్డి? చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు అన్నావు. అసలు తమరు వచ్చే ఎన్నికల్లో పులివెందులలో గెలవడం గురించి ఆలోచిస్తే మంచిది. నీ బతుకంతా ఎదుటి వాళ్ళ నాశనం కోరుకోవడమే తప్ప మంచి కోరుకొనే తత్వమే లేదు. సీఎం చంద్రబాబు ప్రపంచ స్థాయి నాయకుడు, ఆయన విలువ నీ వంటి మరుగుజ్జులకు ఏం తెలుసు? ఇప్పటికే మనోవ్యాధి తో భాధపడుతున్న జగన్ రెడ్డి తమ కోటలకు బీటలు బారడంతో ఇటువంటి వికృత మాటలు మాట్లాడుతున్నాడు. ఇన్నాళ్ళు పులివెందుల నా అడ్డా అని విర్రవీగిన జగన్ రెడ్డి ఇప్పుడు తన కోటకు బీటలు బారడంతో హాహా కారాలు చేస్తున్నాడు. ఆయనలో అసహనం పెరిగిపోయింది. నిరాశ, నిస్పృహలు అలుముకున్నాయి. విజ్ఞత కోల్పోయి సీఎం చంద్రబాబు పై నీచ, నికృష్ట వ్యాఖ్యలు చెయ్యడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఆయన భాష రోడ్డు సైడు రొచ్చుగుంటలా వుంది. అయిదేళ్ల పాటు ప్రజాస్వామ్యాన్ని నరికి పోగులుపెట్టినందుకే జగన్ రెడ్డికి 11సీట్లిచ్చి ప్రతిపక్షానికి కూడా నీవు పనికిరావని తరిమేశారు. జనం అసహ్యించుకుని ఛీ కొట్టినా భాష మార్చుకోవడం లేదు. మూడేళ్లు కళ్ళు మూసుకొంటే అధికారంలోకి వస్తానని కలలు కంటున్నావు. నీ బుద్ధులు భూములేలు తుంటే నీ రాతలు గాడిదలు కాస్తున్నాయి.

నాడు ప్రజాస్వామ్యానికి శిలువ వేసి నేడు ప్రజాస్వామ్యం అంటూ ఎన్ని నీతులు చెప్పినా జగన్ రెడ్డి ప్రజాస్వామ్య ప్రియుడు అంటే ఎవ్వరూ నమ్మరు. అసలు ప్రజాస్వామ్య హంతకుడు జగన్ రెడ్డే. ఒక హిట్లర్, ముస్సోలిని, ఈడీ అమీన్, కిమ్ ఆలోచనల ప్రతి రూపమే జగన్ రెడ్డి, అహంకారంతో, ఫ్యూడలిస్టు స్వభావంతో పరిపాలన సాగించిన జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం చూసి ప్రజాస్వామ్య వాదులు సిగ్గుతో తలదించుకొంటున్నారు.

జగన్ అధికారం కోసం ఏమైనా చేసే ఔరంగ జేబు. ప్రజాస్వామ్యంలో జగన్ వంటి దుర్మార్గపు రాజకీయ నాయకుడిని ప్రజలు చూసి వుండరు. ఆయన జమానాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అనైతికమైన, అప్రజాస్వామిక విధానాలద్వారా ప్రతిపక్షాలను అణగదొక్కి ప్రజాస్వామిక స్ఫూర్తిని కాలరాసింది వాస్తవం కాదా ? ప్రజాస్వామ్యబద్ధంగా సాగాల్సిన ఎన్నికల ప్రక్రియను కబ్జా చేసి నానా విధ అక్రమాలకు, అరాచకానికి, విచ్చలవిడి ప్రలోభాల జాతరకు తెగబడిన రాజకీయ దాడి ప్రజాస్వామ్య వాదుల్ని నిశ్చేష్టులను చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ధనం, మద్యం పంపిణీని అడ్డుకోవాలనే వంకతో ఎన్నో ఆర్డినెన్సులు, జీవోలు జారీ చేసారు. రాజకీయ ప్రత్యర్థులను లొంగతీసుకోవడానికి, అణచివేయడానికి, ప్రతిపక్షాల అభ్యర్థులు పోటీ చేయడానికి భయపడే విధంగా డబ్బు, మద్యం పంపిణీ చేస్తే మూడేళ్లు జైలు, పది వేలు జరిమానా విధించే విధంగా పంచాయితీ రాజ్ ఆర్డినెన్సు తెచ్చింది ఎవరు ? ఎన్నికల నిర్వహణకు 21రోజులు వున్న సమయాన్ని 14 రోజులకు తగ్గించి ప్రతిపక్షాలు ప్రజలు వద్దకు వెళ్ళి ఓటు అడిగే సమయం, అవకాశం లేకుండా ఎన్నికల నిర్వహణ సమయాన్ని తగ్గించి ఎన్నికల్లో గెలుపు కోసం వ్యవస్థలను బలిచేసింది తమరు కాదా?

స్థానిక సంస్థల ఎన్నికల్లో ధనస్వామ్యం, దాదాగిరి, అరాచకంతో ప్రజాస్వామ్య విలువలను బహిరంగంగా బలిచ్చారు. ఆర్డినెన్సు ద్వారా ఎన్నికల సంఘానికి వుండే అధికారాలను ప్రభుత్వం తనచేతుల్లోకి తీసుకున్నది. ప్రతిపక్షం నుండి ఎవరైనా గెలిచినా డబ్బు, మద్యం పంపిణీ చేశారని కేసులు పెట్టి వారిపై అనర్హత వేటు వేసి వారిని తొలగించేందుకు పథకం పన్నడం, ఏ అవకాశాన్నీ వదిలిపెట్టవద్దని, ఎన్ని మార్గాలుంటే అన్నీ మార్గాల ద్వారా గెలవాలని ఆదేశాలు ఇచ్చింది తమరు కాదా జగన్ రెడ్డి? స్థానిక సంస్థల ఎన్నికల్లో నీవు సృష్టించిన అరాచకం, అడ్డంకుల మూలంగా ప్రతిపక్ష అభ్యర్థులు నామినేషన్లు వేయలేక పోయారు. ప్రతిపక్షం తెలుగుదేశం స్థానిక ఎన్నికల్లో నామినేషన్లు వేయకుండా ఎంత అరాచకానికి పాల్పడింది ప్రసార సాధనాల ద్వారా దేశమంతా చూశారు. బెదిరించడం, నామినేషన్ ఫారాలు చించి వేయడం, గుంజుకొని పారిపోవడం వంటి చర్యలతో బీభత్సం సృష్టించారు. మెజార్టీ స్థానాల్లో ఏకగ్రీవం చేసుకొనేందుకు అక్రమకేసులు బనాయించి, భయభ్రాంతులకు గురిచేసి ఎన్నడూ లేనంతగా కనీ, విని ఎరుగని స్థాయిలో ఏకగ్రీవాలు చేసుకొన్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యం వుందా? ఇక్కడ వ్యవస్థ పనిచేస్తుందా?ఈ పరిస్తితుల్లో ప్రతిపక్షం పోటీ చేయడం అవసరమా అన్న విధంగా వ్యవహరించారు. కొన్ని జిల్లాల్లో ఇష్టానుసారం వ్యవహరించి పెద్ద ఎత్తున ఏక గ్రీవాలు చేసుకొన్నారు. 9696 ఎంపీటీసీల్లో 2362 ఎంపీటీసీలు అంటే 24 శాతం, 652 జడ్పీటీసిల్లో 140 జడ్పీటీసీలు అంటే 20 శాతం వైకాపా అభ్యర్థులు ఏకగ్రీవం అయ్యారు అంటే మీ నాయకులు ఆదర్శ రాజకీయ నాయకులా? లేక గాంధీ కుటుంబంనుంచి వారి వారసులు వచ్చారని వీరిని ఏక గ్రీవంగా ప్రజలు ఎన్నుకున్నారా ? అవి అన్నీ అప్రజాస్వామికంగా గెలిచినవి కావా జగన్ రెడ్డి. నేడు ప్రజాస్వామ్యం అంటూ పత్తిత్తులా మాట్లాడుతున్నారు.

పురపాలక ఎన్నికల్లో ప్రతిపక్షం నామినేషన్ వెయ్యలేకపోయింది. బెదిరింపులతో, వేధింపులతో అధిక సంఖ్యలో ఏకగ్రీవాలు చేసుకొన్నారు. ప్రతిపక్ష అభ్యర్థులను పోలీసు స్టేషన్లకు పిలిపించి నామినేషన్లు ఉపసంహ రింప చేశారు. భారత దేశంలో అటువంటి, దగాకోరు, దమన కాండ ఎన్నికలను ప్రజలు ఎన్నడూ చూసి వుండరు. ప్రజాస్వామ్యాన్ని ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వమే బలి పీటమెక్కించింది. కౌంటింగ్ ఆలస్యంగా మొదలు పెట్టడం, కౌంటింగ్ సమయంలో కరంటు తీయడం, ఏజెంట్లను దూరంగా కూర్చోబెట్టడం, ఎన్నికల ఏజెంట్లను పోలీసులు బెదిరించి బయటకు పంపడం, ప్రతిపక్షం వాళ్ళు గెలిచినా ఓడినట్లు ప్రకటించి వైసీపీ ఖాతాలో వేసుకోవడం, తక్కువ ఓట్లతో ప్రతి పక్షం ఓడిపోయి రీ కౌంటింగ్ అడిగినా చెయ్యకపోవడం, అధికార పక్షం వారు తక్కువ ఓట్లతో ఓడిపోతే ఒకటికి రెండు సార్లు రీ కౌంటింగ్ చెయ్యడం వంటి వికృతాలు ఎన్నో జరిగాయి. ఇవి స్వయంగా ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులు చెప్పిన వివరాలే. ఏకగ్రీవాల కోసం కార్పొరేషన్లు, మున్సిపల్ ఎన్నికల్లోనూ వైసీపీ నాయకులు బరితెగించి వ్యవహరించారు. కార్పొరేషన్లలో, మున్సిపాలిటీలలో వున్న వార్డులు, డివిజన్లలో 578 ఏకగ్రీవాలు అయితే అందులో 571 అధికార పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవం అయినట్లు డబ్బాలు కొట్టుకొన్నారు. అదిరించి, బెదిరించి ఏకగ్రీవాలు చేసుకొన్నారు.

అడుగడుగునా ఆటంకాలు కల్పించారు. రిజర్వుడు అభ్యర్థులకు అత్యవసరమైన కుల ధృవీకరణ పత్రాలు, నో డ్యూస్ సర్టిపికెట్లు, ఇంటిపన్ను రసీదులు ఆనాడు ప్రతిపక్షానికి ఇవ్వనివ్వలేదు. అధికార పార్టీ వారు అడగగానే అధికారులు అవసరమైన సర్టిఫికెట్స్ ఇచ్చారు. కుల ధృవీకరణ పత్రం ఇవ్వకపోవడంతో అనేకచోట్ల ప్రతిపక్షాల నామినేషన్స్ చెల్లలేదు.

దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయింది. ఎవరూ పట్టించుకోలేదు. నామినేషన్స్ వేసేందుకు వస్తున్న వారిపై దాడి చేస్తున్నా , నామినేషన్స్ పత్రాలు గుంజుకొని చించి వేస్తున్నా పోలీసులది ప్రేక్షక పాత్రే. పైగా మీకు రాజకీయాలు అవసరమా ? పోటీ చేయడం అవసరమా ? అంటు పోలీసులే బెదిరించారు. నకిలీ మద్యాన్ని పోలీసులే ప్రతిపక్షం వాళ్ల ఇళ్ళల్లో పెట్టడం, కేసులు నమోదు చేయడం, వైకాపా కార్యకర్తలు తమంత తామే గాయపర్చుకొని ప్రతిపక్షం వాళ్లపై కేసులు పెట్టడం వంటి దురాగతాలు లెక్కలేనన్ని. పోలీసులు వ్యవహా రించిన తీరు కూడా జుగుప్సాకరం. రక్షక బటులా ? భక్షక భటులా అన్న విధంగా వ్యహరించారు. వైసీపీకి ఓటు వేయకపోతే పింఛన్లు రావని, రేషన్ కార్డులు రద్దు చేస్తామని, ఇళ్ల స్థలాలు ఇవ్వరని వాలంటీర్లు ఇల్లిల్లు తిరిగి గ్రామాల్లో బెదిరించారు. అన్నీ చోట్లా అధికారాన్ని ఉపయోగించి కుట్రలు, ఒత్తిళ్ళు, బెదిరింపులతో ప్రతిపక్షం పోటీలో నిలవాలంటే భయపడే విధంగా వ్యవహరించారు. గుంటూరు జిల్లా మాచర్లలో పట్టపగలు నడిరోడ్డుపై టీడీపీ మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీపై వైకాపా నాయకులు హత్యా ప్రయత్నం చేసినా పోలీసులు పట్టించుకోలేదు. రాష్ట్ర రాజకీయాన్ని భ్రష్టు పట్టించి ప్రజాస్వామ్యాన్ని మేడిపండుగా మార్చారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని ప్రజాస్వామ్యంపై రాజకీయ యుద్ధం చేసారు. చట్టబద్ధ పాలనకు సమాధి కట్టి ఓటర్లను ఓడించి తాను గెలవడానికి అడ్డదారిని ఎంచుకున్న ప్రబుద్ధుడు జగన్ రెడ్డికి ప్రజాస్వామ్యం అన్న పదం నోటివెంట తప్ప ఆచరణలో ఎక్కడా కనిపించదు.

**- నీరుకొండ ప్రసాద్**

# రాబోయే 24 గంటల్లో కోస్తాంధ్ర, యానాంలో ఆకస్మిక వరద ముప్పు



అమరావతి / విశాఖపట్నం (చైతన్యరథం): అల్పపీడనం ప్రభావంతో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే 24 గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఆకస్మిక వరద (ఫ్లాష్ ఫ్లడ్) ముప్పు పొంచి ఉందని భారత వాతావరణ విభాగం తెలిపింది. తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, కేంద్ర పాలిత ప్రాంతం యానాంకు ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. మరో వైపు బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం శుక్రవారం మరింత బలపడి అల్పపీడనంగా మారే అవకాశముందని విశాఖ వాతావరణకేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపారు. పశ్చిమ మధ్య- వాయవ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం.. పశ్చిమ వాయవ్య దిశగా ఉత్తరాంధ్ర -ఒడిశా వైపు కదిలే అవకాశముందని పేర్కొన్నారు. దీని ప్రభావంతో రాగల వారం రోజుల పాటు కోస్తాంధ్రలో వర్షాలు పడే అవకాశముందని తెలిపారు. గురువారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి, విజయనగరం, నంద్యాల, పల్నాడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్టు చెప్పారు. గడచిన 24 గంటల్లో ఏలూరులో 22, ముమ్మిడివరంలో 18, అమలాపురంలో 13 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. కళింగపట్నం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం పోర్టుల్లో ప్రమాద సూచికను ఎగురవేశారు. భారీ వర్షాల నేపథ్యంలో కృష్ణా నది పరివాహక, లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. పంట్లు, నాటు పడవలపై నదిలో ప్రయాణించవద్దని సూచించారు. వరద నీటిలో ఈతకు వెళ్లడం, చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద ఎగువ నుంచి వరదలతో అధికారులు అప్రమత్తమయ్యారు. బ్యారేజీ వద్ద 4 లక్షల క్యూసెక్కులకు పైగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

# పులివెందుల తీర్పు... జగన్‌కు చెంప దెబ్బ : ఎమ్మెల్యే కిమిడి

చీపురుపల్లి (చైతన్యరథం): పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో వైకాపాకు ఘోర పరాభవం ఎదురైన విషయం తెలిసిందే. ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పు ఎలా ఉంటుందో జగన్కు రుచి చూపించి కూటమి ప్రభుత్వంపై విశ్వాసం ఏమాత్రం తగ్గలేదని ప్రజలు, ఓటర్లు మరోసారి నిరూపించారని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు అన్నారు. చీపురుపల్లి నియోజకవర్గం ప్రధాన కేంద్రంలో చీపురుపల్లి, గుర్ల, గరివిడి, మెరకముడిదాం మండలాలకు చెందిన రైతులతో 350 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేసినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మితిమీరిన అహంకారంతో జగన్ మోహన్ రెడ్డి.. సీఎం చంద్రబాబుపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమాన్ని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు విషం కక్కుతున్నారని విమర్శించారు. చంద్రబాబు మోసం చేశారని, పథకాలు అమలు చేయలేదని గ్రామాల్లో తిరుగుతూ అసత్య ప్రచారం చేస్తూ వారి స్థాయిని దిగజార్చుకుంటున్నారని అన్నారు. కష్ట కాలంలో రైతులను ఆదుకున్నది చంద్రబాబు ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.



# చంద్రబాబు రుణం తీర్చుకుంటాం...
# ఉచిత విద్యుత్ అమలుపై నేతన్నల హర్షం

●మండపేటలో చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం



మండపేట (చైతన్యరథం): చేనేతలకు అన్ని విధాలా అండగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తాము సర్వదా కృతజ్ఞులై ఉంటామని మండపేట నియోజకవర్గ చేనేతలు పేర్కొన్నారు. చేనేత కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రకటించడంతో పాటు పలు వరాలు ప్రకటించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలో చేనేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత మండపేట 6వ వార్డు లోని చేనేతల కమ్యూనిటీ హాల్లో మండపేట నియోజకవర్గంలోని 7 చేనేత సొసైటీల కమిటీ సభ్యులు, చేనేతలతో సమావేశం నిర్వహించారు. మండపేట 6వ వార్డు కౌన్సిలర్ కాశీన కాశీ విశ్వనాథం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురిపించారు. గతం లో 100 యూనిట్లు దాటి ఒక్క యూనిట్ అదనంగా వచ్చినా మొత్తం 101 యూనిట్ లకు విద్యుత్ బిల్లు చెల్లించాల్సి వచ్చేదన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 200 యూనిట్ ల వరకు ఉచితం చేస్తూ ఆపై వచ్చే యూనిట్ లకు మాత్రమే బిల్లు చెల్లిస్తే సరిపోయే విధంగా చట్టం చేయడం జరిగిందన్నారు. అలాగే గతంలో కేవలం మగ్గాలు ఉన్నవారికి మాత్రమే పథకాలు వర్తింపజేస్తే ప్రస్తుతం మగ్గలతో పాటు ఇతర చేనేత పని వార్లకు ప్రభుత్వ లబ్ది వర్తింపజేయడం అభినందనీయమన్నారు. అలాగే పెండింగ్ త్రిఫ్ట్ బిల్లులు సైతం విడుదల చేసి తమను ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. వీటితో చేనేత వస్త్రాల అమ్మకాలపై విధించే 5 శాతం జీఎస్టీ సైతం రద్దు చేసి చంద్రబాబు తమకు మరింత అండదండలు అందించారన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి చేనేత కుటుంబానికి 25 వేల రూపాయలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ రైతులు తరువాత ఆత్మహత్య ల రూపంలో ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొనేది చేనేతలేన్నారు. సరైన లాభసాటిగా లేకపోవడంతో పలువురు ఈ వృత్తిని వదిలి ఇతర జీవనాధార మార్గాలను ఎంచుకుంటున్నారన్నారు. ఆ ఉద్దేశ్యంతోనే కూటమి ప్రభుత్వం చేతలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారిని అన్నివిధాల ఆదుకునే విధంగా పథకాలు రచిస్తోందన్నారు. చేనేతల ఇబ్బందులను గతంలో తాను మంత్రి లోకేష్ కు వివరించడం జరిగిందన్నారు. చేనేతలు మరింత ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను వేగవంతంగా విడుదల చేసేందుకు తాను కృషి చేస్తానని అన్నారు. ఏ సొసైటీ కి ఏ ఏ పథకం కింద ఎంతెంత నిధులు రావాల్సి ఉందో సాయంత్రం లోగా తనకు జాబితా అందించాలని సొసైటీ అధ్యక్షులకు సూచించారు. అనంతరం చేనేతలు కరాచి సెంటర్ మీదుగా కలువపువ్వు సెంటర్ కి చేరుకుని అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

# రాజధాని అమరావతిపై ఫేక్ వీడియోలపై ప్రభుత్వం క్లారిటీ

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని రోజులుగు కురుస్తున్న వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు చేరుకున్నాయి. కొన్ని ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు చెరువులను తలిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారీ వర్షాలకు నూతనంగా నిర్మిస్తున్న ఏపీ రాజధాని అమరావతి మునిగిపోయింది అంటూ సోషల్ మీడియాలో కొన్ని వీడియో వైరల్ అయ్యాయి. అయితే ఈ ప్రచారం అవాస్తవమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పల్నాడు జిల్లా, పెదకూరపాడు నియోజకవర్గంలో కంభంపాడు వాగు పొంగి లెవెల్ చప్టా పైనుంచి పారుతున్న నీటి దృశ్యాలను అమరావతిలో అంటూ తప్పు దోవ పట్టిస్తున్నట్టు పేర్కొంది. ఈ కంభంపాడు వాగు అమరావతి రాజధానికి సుమారు 120 కిలోమీటర్ల దూరంలోని ఉందని.. ఆ ప్రాంతం దృశ్యాలను సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ అది అమరావతిలోనేని కొందరు తప్పుడు సమాచారం అందజేస్తున్నట్టు తెలిపింది. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది.

# పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది : ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగాయి. పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనం విజయం సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పులివెందుల ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లతారెడ్డికి అభినందనలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందు పులివెందుల స్వేచ్ఛ లభించిందని పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యే జగన్ అందరూ రౌడీలు, గుండాలనే కనపడతారని, వారు చేసే విమర్శలకు కారణాలు అవసరం లేదన్నారు. గతం 30 ఏళ్ళు అక్కడ ఎన్నికలు జరగలేదు అంటే ఎవరు రౌడీయిజం చేశారో అర్థమవుతందన్నారు. 30 ఏళ్ల తర్వాత పులివెందులలో జరిగిన ఈ ఎన్నికల్లో పోటీపడేందుకు 11 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారని, 74 శాతం పోలింగ్ నమోదన్నారు. ఈ ఎన్నికలు ప్రజా స్వామ్యం స్వేచ్ఛ పద్ధతిలో జరిగాయి.. ప్రజలు తమ ఓటుని స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. పులివెందుల ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎమ్మెల్యే జగన్‌తో పాటు వైసీపీ నాయకులకు వణుకుమొదలైందన్నారు.

# నిర్ణీత సమయంలో పూర్తి చేస్తాం

●నల్లపాడు ట్యాంక్ పునరుద్ధరణ - తాగునీటి వనరుగా అభివృద్ధికి రాష్ట్ర అనుమతి

●79.47 ఎకరాల చెరువు పునరుద్ధరణతో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

●పునరుద్ధరణతో సాగు, భూగర్భ జలాలు మరియు పర్యావరణానికి అనుకూలం



గుంటూరు (చైతన్యరథం): నగరాభివృద్ధికి వరుసగా సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. నల్లపాడు ట్యాంక్ (తెలగమాంబ చెరువు) పునరుద్ధరణ మరియు తాగునీటి వసతుల అభివృద్ధి కోసం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగింతపై అనుమతి మంజూరు చేసినందుకు ఆయన ఈ సందర్భంగా స్పందించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధి పట్ల తన కృతనిశ్చయాన్ని మరొకసారి చాటి చెప్పే విధంగా, ఈ నిర్ణయం ద్వారా స్థానికులకు శాశ్వత తాగునీటి సౌకర్యాలు కలుగుతాయని ఆయన అన్నారు. చెరువు పునరుద్ధరణతో భూగర్భ జలాల నిల్వలు మెరుగుపడి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, మైనర్ ఇరిగేషన్ శాఖ మరియు సంబంధిత అధికారుల సహకారంతో పనులు వేగవంతం చేసి, సమయానికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మొత్తం 79.47 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువు, ప్రస్తుత సాగు అవసరాలు కొనసాగిస్తూ, చుట్టూ వాకింగ్ ట్రాక్ అలాగే పార్కు అభివృద్ధి కూడా చేపడుతాము. ప్రజలకు శాశ్వత తాగునీటి వనరుగా మారేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. చెరువు అందాన్ని కాపాడుతూ, డీసిల్టింగ్ వంటి పనులు క్రమం తప్పకుండా చేపడతామని స్పష్టం చేశారు. "ప్రజల కోసం, అభివృద్ధి కోసం ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటాం. ఈ అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చినందుకు ప్రతీ ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఈ ప్రాజెక్ట్ శాంక్షన్‌కి సహకరించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడుకి, ఎమ్మెల్యే బి. రామాంజనేయులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

●ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే సమాజం... వారి కుటుంబం అభివృద్ధి చెందుతాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక 13వ డివిజన్ అంబేద్కర్ నగర్లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో బీసీ కార్పొరేషన్ సహకారంతో మూడు నెలల పాటు కుట్టు మిషన్ శిక్షణ పొందిన సుమారు 200 మంది మహిళలకు ఈరోజు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ పొందిన పూర్తి చేసుకున్న మహిళలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. నగరంలోని మహిళల కోసం వివిధ ప్రాంతాల్లో ఐదు కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నారాయణపురం, తుమ్మలోవ, దబ్బా వారి సత్రం, మున్సిపల్ కాలనీ ప్రాంతాల్లో సుమారు 628 మంది మహిళలు కుట్టు మిషన్లో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కొత్త సెంటర్లు ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో మహిళలకు కుట్టు మిషన్లలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభం కాబోతోందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా అర్హత కలిగిన విద్యార్థులందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేయడం జరిగిందన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని గత ఏడాది దీపావళిని నుంచి అందించడం జరుగుతోందని గుర్తు చేశారు. అయితే గ్యాస్ సబ్సిడీ జమ విషయంలో తలెత్తుతున్న సాంకేతిక లోపాలను అధిగమించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, సబ్సిడీ సొమ్ము ఇవ్వడం కంటే గ్యాస్ సిలిండర్ అందించేందుకు యోచన చేస్తోందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు... సహకారాన్ని మహిళలు అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు

●నెహ్రూనగర్‌లో రూ.1.36 కోట్లతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు (చైతన్యరథం): ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజారోగ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని నెహ్రూనగర్-1లో రూ. 1.36కోట్ల వ్యయంతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పేరుతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. అనంతరం ఫార్మసీ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిని అంతా తిరిగి చూశారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, రూ.1 కోటి 1 లక్ష నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ నిధులు, రూ.35 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో మొత్తంగా కేంద్ర, రాష్ట్ర నిధులతో పాటు మున్సిపల్ సాధారణ నిధులు వెచ్చించి ఆసుపత్రుల నిర్మాణాలు చేపట్టి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ ద్వారా ప్రజలకు రేపటి నుండి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రహరీగోడ విషయంలో సమయోచితమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పటికే రూ. 13 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ... వైద్యావసరం ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో పట్టణ అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభించుకోవడం తద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తుండటం సంతోషకరంగా ఉందన్నారు. కొన్ని రకాల ప్రాణాంతక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందిచడం ద్వారా నయం చేయవచ్చన్నారు. అదే చేయిదాటిన తర్వాత వ్యాధులు గుర్తించినా ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వైద్య నిపుణులు, అర్హులైన ల్యాబ్ టెక్నీషియన్, నాణ్యమైన మందులు ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ ను అందుబాటులోకి తెచ్చామన్నారు. గత ప్రభుత్వం అర్బన్ హెల్త్ సెంటర్ ను పూర్తి చేయలేకపోవడం వల్ల చాలా మంది పేద ప్రజలు వైద్యం అందుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అంశాలను నిరంతర ప్రక్రియగా గత ప్రభుత్వం ఎందుకు భావించలేదని ప్రశ్నించారు. ఈ నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభించుకోవాల్సిన కర్తవ్యాన్ని ఎందుకు నిర్వర్తించలేకపోయారని గత వైకాపా ప్రభుత్వాన్ని నిలదీశారు. పూర్తికాని బిల్డింగ్‌లకు పేర్లు పెట్టుకుంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. పేద ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చినప్పుడే కర్తవ్యం నెరవేరినట్లని తెలిపారు.

**నిడదవోలులో క్రీడా మైదానం, 100 పడకల ఆస్పత్రి, చిన్నకాశిరేవు బ్రిడ్జి: మంత్రి కందుల దుర్గేష్**

నిడదవోలులో క్రీడా మైదానం, 100 పడకల ఆస్పత్రి, చిన్నకాశిరేవు బ్రిడ్జలను పూర్తి స్థాయి అనుమతులతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు మంత్రి దుర్గేష్. కేంద్ర ప్రభుత్వం తొలి నుంచి రాష్ట్రానికి సాయం అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే నిడదవోలులోని 30 పడకల ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా రూపాంతరం చెందేందుకు తాము పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామన్నారు.

# పులివెందుల - ఒంటిమిట్ట ఫలితాలు జగన్‌కు చెంపపెట్టు : దేవినేని ఉమామహేశ్వరరావు



మైలవరం (చైతన్యరథం): పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించిన నేపథ్యంలో, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మీడియా సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికల ఫలితాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్‌గా మారాయని ఉమా విమర్శించారు. "ప్రజాస్వామ్య పద్ధతిలో పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు ఇచ్చిన తీర్పు జగన్‌కు చెంపపెట్టు వేశారు. స్వాతంత్ర దినోత్సవానికి ముందురోజే పులివెందుల ప్రజలు నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందారు" అని ఆయన అన్నారు.

**"కడపలో నాలుగు దశాబ్దాల తరువాత ప్రజాస్వామ్యం గెలిచింది"**

కడప జిల్లాలో రిగ్గింగ్, దౌర్జన్యాలకు చరమగీతం పాడిన ప్రజలకు ఈ విజయం గుర్తుగా నిలుస్తుందని దేవినేని ఉమా పేర్కొన్నారు. జగన్ పాలనలో నామినేషన్లు వేసే హక్కుకూడా లేకుండా చేసిన అరాచకాలపై ప్రజలు తిరగబడ్డారని అన్నారు. "74% పైగా ఓటింగ్ జరిగి, వైసీపీ అభ్యర్థి డిపాజిట్ కూడా కోల్పోవడం అనేది ప్రజల కోపాన్ని అర్థం చేసుకునే వారికి బహిరంగ పాఠం" అని అన్నారు.

**"పాపాలే శాపాలయ్యాయి - ప్రజలు బుద్ధి చెప్పారు"**


జగన్ కోరినట్లుగా ఎన్నికల కమిషన్ రీపోలింగ్ పెట్టినా, వైసీపీ ఓటమి తప్పలేదని ఉమా పేర్కొన్నారు. "తమ్ముడి అరాచకాలు, అన్నకు పడిన శాపాలుగా మారాయి. ప్రజలు తిరస్కరించిన తీర్పుతో జగన్ నైతికంగా రాజకీయంగా ఓడిపోయాడు" అని ఆయన విమర్శించారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి సుభాష్



పి.గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గం అంబాజీపేట మండలం ముక్కామల గ్రామంలో దళిత (యస్సీ మాదిగ) యువకుడు నేదునూరి నాగరాజు గురువారం ఉదయం దంత శ్రావం చేస్తూ ముందుకు పడి అక్కడక్కడే మరణించారు. ఈ విషయం ముక్కామల తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముషిణి మణికంఠ అను వారి ద్వారా మృతుడు నాగరాజు కదు దళిత పేదవాడని తండ్రిలేదని, వివాహం కావలసిన ఒక చెల్లి ఉన్నదని ఆ కుటుంబానికి మృతుడే ప్రదాన సంపాదనా పరుడనే విషయం తెలుసుకుని మృతిని ధహన సంస్కారాలకు కుడా ఆర్థిక ఇబ్బందులకు ఎదుర్కుంటున్నారని తెలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికశాఖా మాత్యులు శ్రీ వాసంశెట్టి సుభాష్ మృతుని తల్లి సత్యవతి, చెల్లెలు మౌనిక మృతుని మరో సోదరి దుర్గ ను పారామర్శించి ధైర్యంగా ఉండమని చెప్పి తీవ్ర సంతాపం తెలియపర్చి అంతిమసంస్కార కార్యక్రమానికి 15000 ఆర్థిక సహకారం చేసారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ వెంట రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు గంధం పల్లంరాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హెచ్ ఆర్‌డి సభ్యుడు దళిత రత్న నేదునూరి వీర్రాజు, ఇందుగుల ఆనంద్, రాష్ట్ర బ్రాహ్మణకార్పోరేషన్ మాజీ డైరెక్టర్ దువ్వూరి సురేష్ హోత, ముషిని మణికంఠ, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు బొంతు లక్ష్మీనారాయణ, వాసంశెట్టి ప్రభాకర్, పిల్లి చినబాబు, గుత్తుల సుబ్రహ్మణ్యం, మట్టపర్తి లోకేవరోజు యంఆర్పీయస్ నాయకులు, బొమ్ము బాలరాజు, ఖండవల్లి వీరవెంకట సత్యనారాయణ, ఉండుర్తి సత్యనారాయణ, తదితుర్లు పాల్గొన్నారు.

# పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజాస్వామ్యం గెలిచింది



కొత్తపేట (చైతన్యరథం): పులివెందులలో తెలుగుదేశం విజయంతో ప్రజాస్వామ్యం గెలిచినట్టయిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గురువారం ఆయన వాడపాలెం కార్యాలయంలో పులివెందుల విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. 30 ఏళ్ల తర్వాత ప్రజాస్వామ్యబద్ధంగా పులివెందులలో ఎన్నికలు జరిగాయని, అక్కడి ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయడంతో తెలుగుదేశం ఘన విజయం సాధ్యమైందని అన్నారు. పులివెందుల, ఒంటిమిట్టల్లో విజయం సాధించిన అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు

# డూండీ రాకేష్ కార్యాలయానికి ఎంఆర్‌పీఎస్ అధ్యక్షుడు

● ఆహ్వానం పలికిన ఆర్యవైశ్య వెల్ఫేర్ సభ్యులు



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఛైర్మన్ డూండీ రాకేష్ ఆహ్వానం మేరకు గురువారం విజయవాడలోని విద్యాధరపురం రాకేష్ కార్యాలయానికి ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ విచ్చేశారు. ఆయనకు వాసవి మాత మరియు పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర వీడియోలను చూపించారు. అమరావతిలో నెలకొల్పబడే పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహ ఏర్పాటుకు సలహాలు, సూచనలు తీసుకున్నారు. పొట్టిశ్రీరాముల విగ్రహ శంకుస్థాపన కార్యక్రమానికి తప్పకుండా విచ్చేయాలని కోరగా... తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారు. నగరంలోని వర్తక ప్రముఖులు, వివిధ సామాజిక వర్గాల ప్రముఖులు, వివిధ మహిళా మండళ్ల ఆడపడుచులు మంద కృష్ణ మాదిగను ఆహ్వానించిన వారిలో ఉన్నారు. అనంతరం డూండీ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 72 అడుగుల మట్టి విగ్రహాన్ని పరిశీలించి... అక్కడి విశేషాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు పల్లె పోగు ప్రసాద్, 35వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు భూదాల నందకుమారి, దళిత నాయకులు వీరుల అన్వేష్, అన్నదాన సేవా సంస్థ అధ్యక్షులు ఈదులూరి రాధాకృష్ణ, వీవీకే నరసింహారావు, 51 డివిజన్ టీడీపీ పార్టీ అధ్యక్షుడు కుంచం దుర్గారావు, నూకల నాగేశ్వరరావు, కె.సతీష్ కుమార్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సీఎన్ అరుణ్ కుమార్, సింహాద్రి గోపి, పోనిశెట్టి లక్ష్మీ సత్యన్నారాయణ, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల జెడ్పీటీసీ గెలుపు సుపరిపాలనకు ప్రజల బహుమతి

●వైసీపీ గెలిస్తే వీరత్వం, ఓడితే ప్రజాస్వామ్యం లేదనడం జగన్ దివాళాకోరుతనానికి నిదర్శనం

●చంద్రబాబును విమర్శించడం కాదు, పార్టీ మూసుకుని తీర్థయాత్రలకు పోతే బెటర్: జీవీ



వినుకొండ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఏడాది కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సుపరిపాలనకు ప్రజల చూపించిన నమ్మకం, వారిచ్చిన బహుమతే పులివెందులలో చారిత్రాత్మక విజయమని చీఫ్‌విప్, విను కొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. అంతే గాక చరిత్రలో తొలిసారిగా జగన్ రెడ్డి కుటుంబానికి పెట్టని కోటగా భావించిన పులివెందులలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లత ఘన విజయం సాధించడం ప్రజాస్వామ్య పునరుజ్జీవనానికి నిదర్శనంగా పేర్కొన్నారు. గురువారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరపున విజయం సాధించిన లతారెడ్డికి అభినందనలు తెలిపిన ఆయన వైకాపాకు 685 ఓట్లు మాత్రమే రావడం, డిపాజిట్ కూడా కోల్పోవడం, జగన్ రెడ్డి, వైకాపా స్వయంకృతం అన్నారు. దశాబ్దాల తర్వాత పులివెందులలో ఓటర్లకు రిగ్గింగ్, బెదిరింపుల భయం లేకుండా, స్వేచ్ఛగా ఓటు వేయగల వాతావరణం కలగడంతోనే ప్రజాస్వామ్యానికి ఈ విజయం లభించినట్లు భావిస్తున్నామన్నారు. తాము కూడా వైకాపా తరహాలో మేము రాజకీయాలు చేసి ఉంటే, 11 మంది అభ్యర్థులు పోటీలోనే నిలిచి ఉండేవారా అని జగన్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. నిజానికి ఒంటిమిట్ట, పులివెందులలో ఓటమి ఖాయమని తెలిసి కారణాలు వెతకడం, ప్రజలను తప్పుపట్టడం అనేది ఓడిపోయిన జగన్ విపరీత మానసిక స్థితికి ఉదాహరణగానే కనిపిస్తోందన్నారు. గెలిచినప్పుడు వీరత్వం, ఓడిపోయినప్పుడు ప్రజాస్వామ్యం లేదనడం జగన్ దివాళా రాజకీయాలు కాక మరేంటని చురకలు వేశారు. అన్నింటికంటే మించి జగన్ చంద్రబాబును విమర్శించడంతో పాటు రాజకీ యాలే మానేసి పార్టీ మూసుకుని తీర్థయాత్రలకు వెళ్ళడం మంచిదని ఎద్దేవా చేశారు. కేంద్ర బలగాలు కాదు, అంతర్జాతీయ బలగాలు పెట్టినా, చచ్చిన వైకాపాను మళ్ళీ లేపడం అసాధ్యమన్న జీవీ గతంలోనే వైకాపా గెలిచినప్పుడు, కుప్పం మున్సిపాల్టీని కైవసం చేసుకున్నప్పుడు జగన్ అలానే చేశారని తూర్పారబట్టారు.

## లిక్కర్ కేసులో జగన్ జైల్‌కు వెళ్లడం ఖాయం

●ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాష్‌రావు



విజయవాడ (చైతన్యరథం): దేశంలో సూట్ కేస్ కంపెనీలు పెట్టి దోచుకున్న ముఖ్యమంత్రులు వారి తనయులు చాలా మంది కటకటాలు లెక్కపెట్టారు. సూట్ కేస్ కంపెనీలు పెట్టి వందల కోట్లు డబ్బులు దోచుకున్న వైసిపి ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి ఆ కేసుతో పాటు, లిక్కర్ కేసులో జైలు వెళ్లడం ఖాయం. తాడేపల్లి ప్యాలెస్‌లో తనిఖీలు నిర్వహిస్తే కొన్ని వందల కోట్లు విలువ చేసే బంగారం, డబ్బులు దొరుకుతాయి. తనిఖీలు చేపట్టాలని ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాష్‌రావు విజ్ఞప్తి చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికలపై వైసిపి ఎమ్మెల్యే వై.ఎస్.జగన్, ఎంపీ అవినాష్‌రెడ్డి, వైసీపీ నాయకులు అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ మాజీ చైర్మన్ గోనె ప్రకాష్‌రావు గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పులివెందుల ఎన్నికలను కూటమి గెలుచుకుంది.. వైసీపీ పులివెందులలో డిపాజిట్ కూడా కోల్పోయింది. ఏది ఏమైనా జగన్ అండ్ కో చెప్తున్నట్టు ఈ ఎలెక్షన్‌ను రద్దు చేసే అవకాశం లేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి భయస్తుడు.. సీబీఐకు భయపడి తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. జగన్‌ను నమ్ముకొని లిక్కర్ స్కామ్‌లో చాలా మంది జైలు పాలయ్యారు. జగన్ వైసీపీ నాయకులను జైలు వెళ్లి పరామర్శిస్తున్నట్లు, లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయిన అధికారులను ఎందుకు జైలుకు వెళ్లి కలవటం లేదో సమాధానం చెప్పాలన్నారు. లిక్కర్ స్కామ్‌లో ఇంకా అరెస్టులు జరుగుతాయి. చివరకు లిక్కర్ కేసులో జగన్ జైల్‌కు వెళ్లడం ఖాయమని తెల్చి చెప్పారు. పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి జగన్ ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని చెప్పడం హాస్యాస్పదంగా వుందన్నారు. రాష్ట్రంలో గత ఐదేళ్లలో ఎలాంటి పరిస్థితి ఉండేదో అందరికీ తెలుసునన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు అన్ని యూనానిమస్ అవ్వలేదా అంటూ వైసీపీ నాయకులను ప్రశ్నించారు. గత 30 ఏళ్లలో పులివెందుల్లో ఎప్పుడూ ఎన్నికలు జరగలేదు... ఈసారి జరిగిన జెడ్పీటీసీ ఎన్నికల్లో 11 మంది నామినేషన్లు వేయటం జరిగిందన్నారు.

ప్రతిపక్ష పార్టీ హోదా దక్కని వైసీపీ ఎమ్మెల్యే జగన్... జరిగిన ఎన్నికలపై అవాకులు చవాకులు మాట్లాడడం చూస్తే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు వుందని ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల్లో వైసీపీ గెలవడానికి జగన్ తల్లి వై.ఎస్.విజయమ్మ, చెల్లి వై.ఎస్ షర్మిల కారణమన్నారు. వారి వల్లే జగన్ ముఖ్యమంత్రి అయ్యాడని, జగన్ వారిని కూడా మోసం చేయటంతో వారు ఈసారి సాయం చేయలేదన్నారు. పరదాలు కట్టుకొని తిరిగిన జగన్‌కి బుద్ధి చెప్పే విధంగా వైసీపీని 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారన్నారు.

## ప్రజాగ్రహం పెల్లుబికితే డిపాజిట్లు గల్లంతేనని జగన్‌కు తెలిసొచ్చింది: ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట (చైతన్యరథం): "పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థుల్ని గెలిపించి, అరాచకశక్తుల ఆటకట్టించిన అక్కడి ప్రజానీకానికి ధన్యవాదాలు. జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలతో జగన్‌కు ఇకనుంచి నిద్రలేని రాత్రుళ్లు... పులివెందుల ప్రజలకు నిత్య సంబరాలు. 4 దశాబ్దాలుగా తన కుటుంబ ఏలుబడిలో ఉన్న పులివెందుల గడ్డ.. తన కబంధ హస్తాల నుంచి జారిపోవడంపై జగన్ రగలిపోతున్నాడు. ఉపఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరగలేదని గొంతు చించుకునే ముందు... తన హయాంలో జరిగిన ప్రతి ఎన్నికపై జగన్ ఒక్కసారి ఆత్మావలోకనం చేసుకోవాలి. ఏదో సామెత చెప్పినట్టు తాను చేస్తే సంసారం.. ఇతరులు చేస్తే వ్యభిచారమన్నట్టు మాట్లాడినంత మాత్రాన జగన్.. వైసీపీనేతలు గత ఐదేళ్లలో చేసిన దారుణాలు మరుగునపడిపోవు. 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛగా తన ఓటు తాను వేసుకున్నాన్న తన నియోజకవర్గ ఓటర్ మనోగతంపై జగన్ ఏం సమాధానం చెబుతాడు? 4 దశాబ్దాలుగా జగన్ ఆయన కుటుంబం సాగించిన రాజారెడ్డి రాజ్యాంగానికి నేటి ఎన్నికల ఫలితాలతో శుభంకార్డు పడింది. ప్రజలు తలుచుకుంటే తనను రోడ్డుమీదకు చేర్చగలరని, ప్రజాగ్రహం పెల్లుబికితే డిపాజిట్లు గల్లంతవుతాయని జగన్ ఇప్పటికైనా గ్రహించాలి. వైఎస్ కుటుంబం 4 దశాబ్దాలుగా పులివెందులలో రక్తపుటేరుల్లో నడిపించిన రాజారెడ్డి రాజ్యాంగానికి నేటి ఎన్నికల ఫలితంతో శుభం కార్డు పడింది.



జగన్ బానిసత్వంలో మగ్గిపోతున్న ప్రజానీకానికి కూటమిప్రభుత్వ సమర్థపాలనలో బానిససంకెళ్ల నుంచి విముక్తి లభించి, స్వేచ్ఛా వాయువులు లభించాయి. నియంతృత్వ పోకడలు, రాక్షస నైజాన్ని వీడకపోతే చివరకు తన పార్టీలో తానొక్కడినే మిగులుతానని జగన్ ఎంతత్వరగా తెలుసుకుంటే అంత మంచిది. చంద్రబాబును కృష్ణారామా అనుకోమన్న వ్యక్తి నేటి ఫలితాలతో.. అయ్యోరామా.. ఏమిటీ ఖర్మ అని ప్యాలెస్‌లో తలబాదుకుంటున్నాడు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు.

## ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగు వారికి సహాయమందిస్తా : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): పొట్ట చేతపట్టుకుని ఒమన్ దేశం రాజధాని మస్కట్ వెళ్లి కష్టాలు పడిన ఓ తెలుగు మహిళ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో తిరిగి సురక్షితంగా స్వదేశానికి చేరుకుంది. నందివాడ మండలం జొన్నపాడు గ్రామంలోని సొంత ఇంటికి చేరుకున్న బాధిత మహిళా దుర్గ.... గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును కలిసి ఆయనకు, రాష్ట్ర విద్యా మంత్రి నారా లోకేశ్ కు కృతజ్ఞతలు తెలిపింది. మీరు సహాయం అందించకుంటే నా పరిస్థితి ఊహించుకోవడానికే కష్టంగా ఉందని ఎమ్మెల్యే వద్ద బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా బాధిత మహిళా దుర్గకు మనో ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే రాము... స్వయం ఉపాధికి ప్రభుత్వ పథకాల నుండి సహకారం అందిస్తామన్నారు. తెలుగువారు ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గానికి చెందిన వారు ప్రపంచంలో ఎక్కడ సమస్యల్లో ఉన్న తన శక్తి మేరకు వారికి సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము అన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి నేతలందరికీ ప్రజా సంక్షేమమే ముఖ్యమన్నారు. ప్రజలు సమస్యలపై ప్రజావేదిక కార్యాలయానికి ఎప్పుడైనా రావచ్చని, సమస్యలను పరిష్కరించేందుకు కార్యాలయంలో ప్రత్యేక వ్యవస్థను అందుబాటులో ఉంచినట్లు ఎమ్మెల్యే రాము తెలియచేశారు. అనంతరం బాధిత మహిళ దుర్గ తన ఆవేదనను మీడియా వద్ద వ్యక్తం చేసింది... గ్రామంలో బిర్యానీ బండి నడుపుతూ జీవనం సాగించేదాననీనీ, తనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపింది. అప్పులు పాలై కష్టాల్లో ఉన్న తనకు ఓ ఏజెంట్ చెప్పిన మాటలు విని ఆరు నెలల క్రితం మస్కట్ వెళ్లినట్లు చెప్పింది. తనకు విమాన టికెట్లు మాత్రమే కొనిచ్చారని ఆ తర్వాత ఆరు నెలలుగా జీతం కూడా ఇవ్వలేదని బాధిత మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. చివరికి అనారోగ్యం పాలైనా పట్టించుకోకుండా పలు చోట్ల వెట్టి చాకిరీ చేయించేవారని తెలిపింది. తాను స్వదేశానికి వెళ్ళిపోతానంటే కొట్టేవారని, ఇంటికి వెళ్లాలంటే మూడు లక్షలు ఇవ్వాలని ఏజెంట్ బెదిరించేదని బాధిత మహిళా తెలిపింది.

**నా కష్టాన్ని కుటుంబ సభ్యులకు తెలుపగా వారు**

గుడివాడలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాముని కలిసి సహాయం చేయాలని విజ్ఞప్తి చేయగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మంత్రి లోకేష్ ద్వారా ఇండియన్ ఎంబసీ ప్రతినిధులతో మాట్లాడి తనకు వెట్టి చాకిరీ నుండి విముక్తి కల్పించారని తెలిపింది. ఈనెల 8వ తేదీన శంషాబాద్ రాజీవ్ గాంధీ విమానాశ్రయంలో దిగి తనకు ఆరోగ్యం బాగోక పోవడంతో అక్కడే వైద్య పరీక్షలు చేయించుకుని నేడు గుడివాడకు చేరుకున్నానన్నారు. తనను సురక్షితంగా స్వస్థలానికి చేర్చడానికి కృషి చేసిన నారా లోకేశ్, రాములకు రుణపడి ఉంటానని దుర్గ కన్నీటి పర్యంతమైంది.

## మహిళల సాధికారత కోసమే 'స్త్రీ శక్తి' పథకం అమలు

●'స్త్రీ శక్తి' పథకం ప్రారంభోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ కేశినేని



విజయవాడ (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల సాధికారత కోసమే ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభిస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో 'స్త్రీ శక్తి పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు. ఇందుకోసం పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో జరుగుతున్న ఏర్పాట్లను గురువారం ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ బస్టాండ్‌లో 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్న సభా ప్రాంగణంలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, రాష్ట్ర నూర్ బాషా, దూదేకుల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు, విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబులతో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి 'స్త్రీ శక్తి పథకం అమలు చేయనుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని మహిళలందరూ చాలా సంతోషంగా వున్నారని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ రాష్ట్రంలో ఎక్కడ నుంచి ఎక్కడికైనా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు. ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు ఎంతో మేలు కలిగిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి రెండు సమపాళ్లలో ముందుకు తీసుకువెళుతున్నారని కొనియాడారు. సూపర్ సిక్స్ లోని హామీలను ఒక్కొక్కటిగా సీఎం చంద్రబాబు నెరవేర్చుకుంటూ వస్తున్నారన్నారు.

# అన్నదాతల ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు

## కృతజ్ఞతా ర్యాలీలో పూతలపట్టు శాసనసభ్యుడు డాక్టర్ కలికిరి మురళీమోహన్



పూతలపట్టు, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసిన శుభసందర్భంగా పూతలపట్టు నియోజకవర్గ రైతులు భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన పూతలపట్టు శాసనసభ్యుడు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ట్రాక్టర్ నడపి రైతుల కృతజ్ఞతల భారీ ర్యాలీని ప్రారంభించారు. బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ చైర్మన్ భాస్కర్ నాయుడు, ఐదు మండలాల అధ్యక్షుల సారథ్యంలో సాగిన ఈ ట్రాక్టర్ ర్యాలీ రంగంపేట క్రాస్ నుండి పూతలపట్టు మీదుగా ఆర్‌వీఎస్ కళాశాల వరకు కొనసాగింది. ఇందులో పూతలపట్టు నియోజకవర్గంలోని రైతు సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ర్యాలీ మొత్తం రైతులు "అన్నదాత సుఖీభవ రైతు రాజ్యం జయహో, కూటమి ప్రభుత్వం జిందాబాద్" వంటి నినాదాలతో మార్మోగింది. ఈ సందర్భంగా శాసనసభ్యుడు మురళీమోహన్ మాట్లాడుతూ.. రైతు కష్టం తెలిసిన నాయకుడు చంద్రబాబు నాయుడు ఎప్పుడూ రైతు సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు నేరుగా ఆర్థిక సహాయం అందించి, వారి భారం తగ్గించడం కూటమి ప్రభుత్వం లక్ష్యమని, భవిష్యత్తులో కూడా రైతు అభివృద్ధే ప్రభుత్వం కర్తవ్యం" అని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకం రైతుల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచి పోతుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్టియూసీ రాష్ట్ర కార్యదర్శి యువరాజుల నాయుడు, చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగారపు గోపి, పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, నియోజకవర్గం నాయకులు, రైతులు పాల్గొన్నారు.



మంత్రి సవితతో మాట్లాడుతున్న పులివెందుల విజేత మారెడ్డి లత

# జగన్ చీకటి రాజ్యంలో కూటమి ప్రజాస్వామ్యం గెలిచింది

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, (చైతన్యరథం)) పట్టణంలో టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ లక్ష్మి ఆదేశాల మేరకు గురువారం పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికల విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. గడియార స్తంభం సెంటర్లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకుల ఆధ్వర్యంలో బాణాసంచాలు పేల్చి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని బతికించిన పులివెందుల, ఒంటిమిట్ట ప్రజానీకానికి డాక్టర్ లక్ష్మీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టీవెన్, కౌన్సిలర్లు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, వివిధ హోదాలో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలు చేసుకున్నారు.

# కూటమి గెలిచింది.. జగన్ గర్వమణిగింది

## జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపుపై నరసింహయాదవ్



తిరుపతి, (చైతన్యరథం): పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించడాన్ని శుభపరిణామమని ఏపీ యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్, నరసింహయాదవ్ హర్షం వ్యక్తం చేశారు. తిరుపతి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుంటూ పార్టీ నాయకులతో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. జగన్ నాయకత్వాన్ని ప్రజలు తిరస్కరించారని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కూటమి చేసిన పోరాటానికి ఇది నిదర్శనమని అన్నారు. ఓటమిని జీర్ణించుకోలేక, అసభ్యపదజాలంతో మాట్లాడటం జగన్ మానసిక స్థితిపై సందేహాలు కలిగిస్తున్నదన్నారు. జగన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. పులివెందులలో వైసీపీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడం, ఓటర్లు ధైర్యంగా ఓటుహక్కు వినియోగించడం ద్వారా ప్రజాస్వామ్యం గెలిచిందని అన్నారు. గతంలో నామినేషన్లే వేయకుండా, అభ్యర్థులను బెదిరించడం జగన్ పాలనకు నిదర్శనమని చెప్పారు. కార్యక్రమంలో తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఊక విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు చినబాబు, రాష్ట్ర నాయకులు సుర సుధాకర్ రెడ్డి, మన్యం శ్రీనివాసులు, ఆనంద్ గౌడ్, సురేందర్ నాయుడు, రామారావు తదితరులు పాల్గొన్నారు.



చిత్తూరు పట్టణంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ

# నష్టపోయిన చేనేతల్ని ఆదుకోండి

## కలెక్టర్‌కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి



ధర్మవరం, (చైత్న్యరథ): ధర్మవరం ప్రాంతంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన చేనేతలను ఆదుకోవాలని కలెక్టర్‌కు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ సమస్యల మీద పుట్టపర్తిలోని కలెక్టరేట్ లో కలెక్టర్ టీఎస్ చేతన్‌ను ఆయన కలిశారు. ముఖ్యంగా వర్షాల వల్ల జరుగుతున్న నష్టం గురించి కలెక్టర్‌కు వివరించారు. ధర్మవరం పట్టణంలో గత 7 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ధర్మవరంలోని పలు కాలనీలలోకి నీరు చేరిందన్నారు. ముఖ్యంగా చేనేత కుటుంబాల ఇళ్లలోకి నీరు వచ్చి..మగ్గాల్లోకి వర్షపునీరు చేరి చీరల తయారీకి వాడే వార్పు, సప్పూరి, జరీ పూర్తిగా దెబ్బతిందన్నారు. ఇందులో ఏ ఒక్కటి కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు. ఇందిరమ్మ కాలనీ, సత్యసాయి నగర్ లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందన్నారు. చీర తయారీకి వినియోగించే ముడిసరుకులతో పాటు నిత్యావసర సరుకులు కూడా పూర్తిగా నీట మునిగి.. కనీసం వండుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ చేతన్ దృష్టికి శ్రీరామ్ తెలియజేశారు చేనేత కుటుంబాలు దీనస్థితి పరిస్థితి గుర్తించి... ప్రభుత్వం నుంచి వర్షాకాల భృతితో పాటు నిత్యావసర సరుకులు అందించాలని విజ్ఞప్తి చేశారు. చేనేతలు నష్టపోయిన ఫోటోలు కూడా కలెక్టర్ కు అందజేశారు. మరోవైపు ముదిగుబ్బ, తలుపుల మండలాల పరిధిలోని మద్దిలేరు వంతెనఐదేళ్ల క్రితం పూర్తిగా దెబ్బతిన్నప్పటికి శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టలేదన్నారు. ఈ వంతెనపై ప్రతి నిత్యం వేలాది మంది భయభయంగా ప్రయాణిస్తున్నారన్నారు. నల్లమాడ నుంచి పులివెందుల, తలుపుల వైపు, అలాగే కదిరి నుంచి మల్లేపల్లి ఆర్టీసీ బస్సు సర్వీస్ ఈ మార్గంలోనే నడుస్తున్నాయని వివరించారు. లో లెవెల్ వంతెన కావడంతో వర్షాకాలంలో మద్దిలేరు వాగు ప్రవహిస్తే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయన్నారు. వర్షం కారణంగా ముదిగుబ్బ తలుపుల మండలాల 25 గ్రామాల ప్రజలు మరో 10 కిలోమీటర్లు చుట్టేసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. 2021లో నివార్ తుఫాన్ సమయంలో అధిక వర్షాలతో వంతెన పూర్తిగా కొట్టుకుపోయిందన్నారు. ఇప్పటివరకు తాత్కాలికంగా మట్టి, రాళ్ళు, సిమెంట్ పైపులతో మరమ్మతులు చేసినా, ప్రతిసారి వరదలతో మళ్లీ మళ్లీ దెబ్బతింటూనే ఉందని కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మద్దిలేరు వాగు మళ్లీ ప్రవహిస్తే వంతెన కొట్టుకుపోయే ప్రమాదం ఉందని.. అందుకే ఆ వంతెనను తాత్కాలికంగా మట్టి, రాళ్ళ తో మరమత్తులు చేయాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత శాశ్వత పరిష్కారానికి నిధులు మంజూరు చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.

# పసుపు సైనికుడికి కన్నీటి వీడ్కోలు

## టీడీపీ వలంటీర్ నిమ్మల లోకేశ్ పాడె మోసిన శాప్ చైర్మన్ అనిమిని

నాయుడుపేట, (చైతన్యరథం): యువగళం వాలంటీర్ నిమ్మల లోకేష్ పాడెను మోసి శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు కడసారి వీడ్కోలు పలికారు. తెలుగుదేశం పార్టీనే ప్రాణంగా జీవించిన లోకేష్... యువగళం పాదయాత్ర, నిజం గెలవాలి కార్యక్రమాల్లో వలంటీర్‌గా నిబద్ధతతో పనిచేశారు. నిమ్మల లోకేష్ గురువారం ఉదయం గుండెపోటుతో మరణించడంతో కార్యకర్తలు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఆయన భౌతికకాయానికి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందిస్తూ నిమ్మల లోకేష్ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. నిమ్మల లోకేష్ భౌతిక దేహానికి నివాళులర్పించిన శాప్ చైర్మన్ రవి నాయుడుతోపాటు చంద్రశేఖర్ నాయుడు, శ్రీపతిబాబు పాడె మోశారు. నిమ్మల లోకేష్ మరణ వార్త తెలుసుకున్న వాలంటీర్లు, యువగళం కోఆర్డినేటర్లు యువత, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున ఆయన స్వగ్రామానికి వెళ్లి నివాళు లర్పించారు.





# ఆడపడుచుల అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం

**నేటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి శ్రీకారం, మహిళలకిచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం : మంత్రి సవిత**
**జిల్లాలో 350 బస్సులు సిద్ధం, మహిళా ఉద్యోగులకు కూడా ఉచితం**



పెనుకొండ, (చైతన్యరథం): ఆర్థిక ఇబ్బందులున్నా ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. శుక్రవారం నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఎక్కడి నుంచి ఎక్కడికి అయినా ఉచితంగా ప్రయాణించ వచ్చునన్నారు. గురువారం పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలన సాగిస్తోందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రారంభించామన్నారు. శుక్రవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ఇందుకోసం జిల్లాలో 350 బస్సులు సిద్ధం చేశామన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, అల్ట్రా ఎక్స్‌ప్రెస్ వంటి అయిదు బస్సుల్లో మహిళలకు ఎక్కడికైనా ప్రయాణం చేయొచ్చునన్నారు. ప్రయాణ సమయంలో ఆధార్, ఓటర్, రేషన్ కార్డు వంటి ప్రభుత్వ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా వెంట తీసుకురావాలన్నారు. జిల్లాలో రోజుకు 35 వేల మంది మహిళలు ఉచిత ప్రయాణం సాగించే అవకాశముందన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా రూ.1900 కోట్లు, జిల్లాలో రూ.120 కోట్లు వ్యయం చేస్తోందన్నారు. ఉచిత ప్రయాణ పథకం మహిళా ఉద్యోగులకు కూడా వర్తింపజేశామన్నారు. అన్ని రంగాల్లో మహిళల అభ్యున్నతే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణానికి అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు.



# అదరగొట్టిన ఆడబిడ్డ... దద్దరిల్లిన పులివెందుల అడ్డా!

**భారీ మెజారిటీతో టీడీపీ అభ్యర్థి విజయకేతనం**
**డిపాజిట్ గల్లంతయిన వైసీపీ అభ్యర్థికి ఘోర పరాజయం**
**ముప్పై ఏళ్ల వైఎస్ జమానాకు తీరని పరాభవం**

పులివెందుల, (చైతన్యరథం): పులివెందులలో జెడ్పీటీసీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో తెలుగుమహిళ గర్జించింది. జగన్ అడ్డా దద్దరిల్లింది. టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. లతారెడ్డికి 6,735 ఓట్లు రాగా వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డికి 685 ఓట్లు రావడంతో డిపాజిట్ గల్లంతయ్యింది. ఈ సందర్భంగా జెడ్పీటీసీ విజేత లతా రెడ్డిని ఇంచార్జి మంత్రి సవిత ఆలింగనం చేసుకుని అభినందించారు.

# కదిరిలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ

**ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో 500 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ చేపట్టిన అన్నదాతలు, కూటమి నేతలు**



కదిరి, (చైతన్యరథం): ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నాయకత్వంలో భారీగా రైతులు, కూటమి నాయకులు తరలివచ్చారు. మూడు కిలోమీటర్ల మేర ట్రాక్టర్ల భారీ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతన్నల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే వెంకటప్రసాద్ పేర్కొన్నారు. కేవలం సూపర్ సిక్స్ పథకాలు చూసి ప్రజలుఓటు వేయలేదన్నారు. జగన్ మోహన్ రెడ్డి చెత్త పాలనను అసహ్యించుకొని కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. భారతదేశ రాజకీయ చరిత్రలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గత వైసీపీ పాలనలో భయపడి పరిశ్రమలు తరలిపోయాయన్నారు. విజయోత్సవ ర్యాలీ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. చంద్రబాబు పాలన చూసి నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు

# సేవల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**వైద్యులకు, సిబ్బందికి ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక**

రాప్తాడు, (చైతన్యరథం): రోగులకు సరైన వైద్యం అందించకపోతే.. చర్యలు తప్పవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లోని పరిణామాలపై ఆమె సీరియస్ అయ్యారు. రామగిరిలోని పంచాయతీరాజ్ గెస్ట్‌హౌస్ లో వైద్యులతో సమావేశం నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఉన్న అస్తవ్యస్త పరిస్థితుల గురించి ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో కోట్లు నిధులతో ఆసుపత్రి నిర్మించామని.. ఆసుపత్రికి కావాల్సిన సౌకర్యాలు, సిబ్బందిని కేటాయించాం అన్నారు. కానీ ఇక్కడ రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదన్నారు. చిన్న వాటికి కూడా అనంతపురం, ధర్మవరం ఆసుపత్రులకు రెఫర్ చేస్తూ రోగులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. దీనిపై పత్రికలు, మీడియాలో కథనాలు వచ్చినా మీలో మార్పు రాలేదన్నారు. ఆసుపత్రిలో విద్యుత్ వోల్టేజ్ సమస్య గురించి ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. సరైన టెక్నీషియన్‌కు చూపిస్తే సమస్య పరిష్కారం అవుతుందని మీరు చేయలేకపోతే నేనైనా టెక్నీషియన్‌ను పంపిస్తానని అన్నారు. ఇక నుంచి రోగులు ఇబ్బంది పడితే దానికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు..



# బాబునే తిడతావా.. నీ తాత్తో చెప్పుకో..!

# జగన్‌కు గుణపాఠం చెప్పిన ఫలితాలు

**ఉప ఎన్నికల ఫలితాలపై మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు**



అనంతపురం, (చైతన్యరథం): వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ నియంతృత్వంలో ఉన్న పులివెందుల ప్రాంతం ప్రజలకు 4దశాబ్దాల తర్వాత స్వేచ్ఛగా ఓటు వేసుకునే స్వాతంత్ర్యం పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికల సందర్భంగా లభించిందని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు అన్నారు. వేసి నివాళులు అర్పించారు. పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడం పట్ల టపాసులు కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో పులివెందుల ప్రజలను బానిసల్లా చూశారన్నారు. ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే స్వాతంత్ర్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కల్పించారన్నారు. ఆయనను కూడా తూలనాడడం వల్లే జగన్‌కు ఈ గతి పట్టిందన్నారు. వైఎస్ కుటుంబం నిర్మించుకున్న చీకటి సామ్రాజ్యాన్ని కుప్పకూలిపోయిందన్నారు. ప్రజాస్వామ్యబద్ధమైన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన టీడీపీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డికి అభినందనలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఒక డీఐజీ అధికారిని, తనమీద పోటీచేసిన బీటెక్ రవిని వాడు, వీడు అని మాట్లాడడం తన అహంకారానికి నిదర్శనమన్నారు. కడపజిల్లాలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే తెలుగుదేశంపార్టీకి తిరుగు ఉండదన్నారు. పులివెందుల ఉపఎన్నికల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు అధికారపార్టీ ఎమ్మెల్సీని సైతం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారంటే ఎన్నికలను ఎంత ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించారో ఒక ఉదాహరణ అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డోన్‌లో కూటమి శ్రేణుల సంబరాలు

డోన్, (చైతన్యరథం): జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో పులివెందుల, ఒంటిమిట్ట స్థానాల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో డోన్ పట్టణంలో ఎమ్మెస్సార్ కార్యాలయంలో పులివెందుల ఎన్నికల ఇంఛార్జ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పులివెందుల, ఒంటిమిట్ట ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన కూటమి అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ బాణా సంచా కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాఘవేంద్ర, డోన్ పట్టణ టీడీపీ అధ్యక్షుడు చాటకొండ శ్రీనివాసులు, ప్యాపిలి మండల టీడీపీ అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి, అడ్వకేట్ ఆలా మల్లికార్జున రెడ్డి, డోన్ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు చక్రపాణి గౌడ్, డోన్ పట్టణ టీడీపీ తెలుగుయువత ప్రధానకార్యదర్శి సిటి కేబుల్ కిరణ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాక్ సరిహద్దులో మూడంచెల రోబోటిక్ రక్షణ వ్యవస్థ

## - భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం

స్వాతంత్య్ర దినోత్సవం వేళ చొరబాట్లను నివారించేందుకు సైన్యం సరిహద్దుల్లో అత్యాధునిక భద్రతా వ్యవస్థలను మోహరించింది. మూడు అంచెల్లో పనిచేసే రోబోటిక్ గ్రిడ్‌ను రంగంలోకి దించినట్లు తెలుస్తోంది. కుప్వారా జిల్లాలోని తాంగర్ గ్రామం వద్ద దీనిని ఏర్పాటు చేశారు. పాక్ వైపు నుంచి ఒక్కరు కూడా సరిహద్దు దాటకుండా చూడాలని దళాలను ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ గ్రిడ్ తొలి అంచెలో ప్రత్యేకమైన రాడార్లు, థర్మల్ ఇమేజింగ్ వ్యవస్థలు, మానవ రహిత విమానాలు ఉంటాయి. ఇవి భూమిపై కదలికలను గుర్తించేందుకు నిరంతరం పనిచేస్తుంటాయి. రెండో అంచెలో ప్రత్యేకమైన మందుపాతరలతో కూడిన బ్యారియర్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. దీంతోపాటు ప్రత్యేకమైన ఆప్టికల్ వ్యవస్థను కూడా మోహరించినట్లు తెలిసింది. ఇక చివరి దశలో బలగాల గస్తీలు వంటివి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల సుందర్బనీలో భారత సైన్యం తమ సంసిద్ధతను ఇటీవల మీడియాకు చూపించింది. అత్యాధునిక వ్యవస్థలను అనుసంధానించి సరిహద్దు భద్రతను బలోపేతం చేస్తున్నామని పేర్కొంది. ఈ క్రమంలో భాగంగా స్మార్ట్ ఫెన్స్ వ్యవస్థ, క్వాడ్కాప్టర్స్, బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఆల్ టెర్రెన్ వాహనాలు, నైట్ విజన్ పరికరాలను ప్రదర్శించింది. కొత్తగా అందుబాటులోకి తీసుకొచ్చిన ఉపకరణాలను పాకిస్థాన్‌పై మే 7 నుంచి 10 వరకు చేపట్టిన ఆపరేషన్ సిందూర్లో భారత సైన్యం విస్తృతంగా పరీక్షించి, విజయవంతంగా వినియోగించింది. ఈ విషయాన్ని కూడా అధికారులు మీడియాకు వెల్లడించారు. ఇజ్రాయెల్ మాదిరిగా పాకిస్థాన్, బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల్లో భారత్ కంచెలను నిర్మిస్తోంది. ఈ మూడు దేశాల సరిహద్దుల్లో వేలకుపైగా కిలోమీటర్ల పొడవునా నిర్మాణం పూర్తయింది. ఆ కంచెలకు సీసీటీవీ కెమెరాలు, టెలిస్కోపులు, ఇన్ఫ్రారెడ్ సెన్సర్ల వంటి హైటెక్ సాధనాలను అమర్చారు. అయితే, భారత్, పాక్ సరిహద్దులో ఉగ్రవాదులు, దొంగ రవాణాదారులు కంచె కింద సొరంగాలు తవ్వి భారత భూభాగంలోకి చొరబడుతున్నారు. డ్రోన్ల ద్వారా ఆయుధాలు, మాదకద్రవ్యాలను పంపుతున్నారు. గత కొన్నేళ్లలో భారత



సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) జమ్మూలో పలు సొరంగాలను గుర్తించింది. వాటిని గుర్తించడానికి రాడార్లు అమర్చిన డ్రోన్లను బీఎస్ఎఫ్ ఉపయోగిస్తోంది.

నటి రేణుకాస్వామి హత్యకేసులో

## నటుడు దర్శన్ అరెస్టు



తమ అభిమాని రేణుకాస్వామి (33) హత్య కేసులో నిందితులైన నటుడు దర్శన్ , నటి పవిత్రా గౌడ)కు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ఈ కేసులో నిందితుల బెయిల్ రద్దు చేస్తూ తీర్పు వెల్లడించింది. దీంతో అప్రమత్తమైన బెంగళూరు పోలీసులు తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే వీరిద్దరినీ అరెస్టు చేశారు. తొలుత పవిత్రా గౌడను ఆమె ఇంట్లోనే కస్టడీలోకి తీసుకున్నారు ఆ తర్వాత దర్శన్‌ను అరెస్టు చేశారు.

దర్శన్ బెంగళూరులోని హొసకెరెహళ్లిలోని తన భార్య ఇంటికి వెళ్లి మీడియా నుంచి తప్పించుకొనేందుకు ఎగ్జిట్ గేట్ ద్వారా లోపలికి ప్రవేశించాడని, తన భార్య, కొడుకును కలిసిన అనంతరం పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. చిత్రదుర్గ నివాసి రేణుకాస్వామి హత్య కేసులో నటి పవిత్ర గౌడ, ప్రముఖ నటుడు దర్శన్ ప్రధాన నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేయగా దీన్ని రద్దు చేయాలని కోరుతూ కర్ణాటక పోలీసులు గతంలో దాఖలు చేసిన పిటిషన్పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. నిందితులను కస్టడీలోకి తీసుకొని త్వరగా విచారణ చేపట్టాలని సర్వోన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది.

సంచలనంగా మారిన విషయం తెలిసిందే. పవిత్రకు అసభ్య సందేశం పంపాడన్న కారణంతో అతడిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్రగౌడ సహా 15 మందిని అరెస్టు చేశారు. రేణుకాస్వామిపై అత్యంత పాశవికంగా దాడి చేసినట్టు విచారణలో తేలింది. అతడికి కరెంట్ షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది.

## ఇక సిందూర్ విజయోత్సవంగా పంద్రాగస్టు

### రక్షణశాఖ వినూత్న సన్నాహాలు

ఈసారి స్వాతంత్య్ర దిన వేడుకల్ని 'ఆపరేషన్ సిందూర్' విజయోత్సవంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆగస్టు 15న దేశంలోని 140 ప్రముఖ ప్రదేశాల్లో సాయుధ, పారా మిలిటరీ దళాల అధికారిక బ్యాండ్లు సంగీత ప్రదర్శన నిర్వహించనున్నాయి. ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా ఈ ఏర్పాటు చేశారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవ వైభవానికి సంగీత సౌరభాన్ని అద్దాలన్న ఉద్దేశంతో ఈ ప్రదర్శనలు నిర్వహించి దేశ పౌరులకు అద్భుత అనుభూతిని అందించనున్నట్లు రక్షణశాఖ పేర్కొంది. ఈ వేడుకల ఆహ్వాన పత్రికపై 'ఆపరేషన్ సిందూర్ లోగోను, అద్భుత ఇంజినీరింగ్ నిర్మాణంగా నిలుస్తున్న ప్రతిష్టాత్మక చినాబ్ బ్రిడ్జి రేఖా చిత్రాన్ని ముద్రించారు.

యోగీని పొగిడారని ఎస్పీ పార్టీ

## మహిళా ఎమ్మెల్యే పూజాపాల్ సస్పెన్షన్



మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజాపాల్ ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం కాస్తా స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ పూజాపాల్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో 'విజన్ డాక్యుమెంట్ 2047'పై 24 గంటల పాటు సుదీర్ఘ చర్చ నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్పీ ఎమ్మెల్యే పూజాపాల్ మాట్లాడుతూ తన భర్త (బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజుపాల్) హత్య కేసులో నిందితుడిగా ఉన్న అతీక్ అహ్మద్ ఆగడాలపై చర్యలు తీసుకున్న యోగి ప్రభుత్వం.. తనతోపాటు అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందన్నారు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రి వైపే చూస్తోందన్నారు. అయితే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు, క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడ్డారని, ముందస్తు హెచ్చరికలు ఉన్నప్పటికీ పార్టీకి నష్టం చేకూర్చారని పేర్కొంటూ అఖిలేశ్ యాదవ్ ఆమెపై వేటు వేశారు. యూపీలో 2005లో బీఎస్పీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పూజాపాల్‌తో వివాహమైన 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. నాటి ఉప ఎన్నికల్లో రాజుపాల్ చేతిలో ఓటమి పాలైన అష్రాఫ్ అహ్మద్.. తన సోదరుడు అతీక్ సాయంతో ఈ దారుణానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. గ్యాంగర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన అతీక్ అహ్మద్ గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగానూ పనిచేశాడు. ఆ తర్వాత వేర్వేరు కేసుల్లో అతీక్, అష్రాఫ్ దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌లను తుపాకులతో కాల్చి చంపారు.

ఓటు చోరీ అంటూ అపప్రచారం వద్దు

## కాంగ్రెస్ ఆరోపణలపై ఈసీ చురక




దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది.

"ఒక వ్యక్తి-ఒకే ఓటు'కు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951-52 నాటి నుంచి అమల్లో ఉంది.

ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదు" అని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా అభివర్ణించింది.

ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖితపూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు.

## విశ్వగురువుగా భారత్

### అలా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుంది

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



భారత్ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పూర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అప్పట్లో అనివార్య పరిస్థితుల్లో దేశ విభజన జరిగిందన్నారు. ఏదో ఒకరోజు భారత్ మళ్లీ అఖండ దేశంగా మారుతుంది" అని గడ్కరీ పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వ భావనతో భారత్ దూసుకెళ్తోందని అదే అఖండ భారతావనికి సంకేతమన్నారు. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# పాక్‌కు అమెరికా బంపరాఫర్లు

**ఖనిజాలు, హైడ్రోకార్బన్ రంగాలలో సహకరిస్తాం - అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో ప్రకటన**



అమెరికాలోని డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం పాకిస్థాన్‌తో వాణిజ్య పరంగా మరింత ముందుకు వెళ్లాలని భావిస్తోంది. కీలకమైన ఖని జాలు, హైడ్రోకార్బన్‌ల రంగాలలో పాకిస్తాన్‌తో తమ సహకారాన్ని బలోపేతం చేయడానికి ఎదురు చూస్తున్నట్లు పేర్కొంది. ఇతర అభివృద్ధి చెందుతున్న రంగాలలో ఆర్థిక సహకారంపైనా దృష్టి సారించింది. పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పంపి న అభినందన సందేశంలో తమ ఉద్దేశాన్ని ప్రకటిస్తూ.. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. అమెరికా, పాకిస్థాన్ దేశాల మధ్య నిరంతర సహకార ప్రాముఖ్యతను రూబియో తన ప్రకటనలో హైలైట్ చేశారు. 'ఆగస్టు 14న పాకిస్తాన్ ప్రజలు తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుం టున్న సందర్భంగా అమెరికా తరపున నేను వారికి హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను' అని రూబియో చెప్పా రు. యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్ విడుదల చేసిన ప్రకటనలో ఈ మేరకు తమ అభిమతాన్ని వ్యక్తపరిచారు. కీలకమైన అంశా లలో ముఖ్యంగా ఉగ్రవాద నిరోధం, వాణిజ్యంలో పాకిస్తాన్ అభిమ తాన్ని కూడా ఆయన అంగీకరించారు. పాకిస్థాన్‌కు కీలక మైన ఖనిజాలు, హైడ్రోకార్బన్‌లు సహా వివిధ రంగాల్లో ఆర్థిక సహకా రం అందించేందుకు, కొత్త రంగాలను అన్వేషించడానికి, డైనమిక్ వ్యాపార భాగస్వామ్యాలను పెంపొందించడానికి తాము ఎదురు చూస్తున్నామని రోబియో చెప్పుకొచ్చారు.

అంతేకాదు, ఇది అమెరికన్లు, పాకిస్తానీలకు సంపన్న భవిష్య త్తును రూపొందిస్తుంది అని రూబియో అన్నారు. కాగా, జూలై ప్రారంభంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్‌తో వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించారు. పాకిస్థాన్‌లో చమురు నిల్వల ను అభివృద్ధి చేయడానికి సహకరిస్తామని, ఏదో ఒకరోజు ఇస్లామాబాద్.. న్యూఢిల్లీకి చమురును విక్రయించవచ్చని ట్రంప్ చెప్పుకొచ్చారు. ప్రస్తుత రూబియో ప్రకటన దీనికి అనుగుణం గానే ఉంది.

# జో బైడెన్ కుమారుడిపై పరువునష్టం దావా

## *మెలానియా ట్రంప్ నిర్ణయం!*



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భార్య, అమెరికా ప్రథ మ మహిళ మెలానియా ట్రంప్ పరువునష్టం దావా వేయబోతు న్నట్టు తెలుస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కుమా రుడు హంటర్ బైడెన్‌పై 1 బిలియన్ డాలర్ల పరువు నష్టం దావా వేస్తానని నోటీసు ఇచ్చినట్టు అమెరికాలో వార్తలు వస్తున్నాయి. తన వ్యక్తిగత గౌరవం, కుటుంబ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా హంటర్ బైడెన్ ఆరోపణలు ఉన్నాయని మెలానియా ట్రంప్ ఆగ్రహంతో ఉన్నారు. జెఫ్రీ ఎప్స్టీన్ తనను డోనాల్డ్ ట్రం ప్‌కు పరిచయం చేశాడంటూ హంటర్ బైడెన్ గతంలో చేసిన వ్యాఖ్యలపై మెలానియా ట్రంప్ ఈ చర్యకు దిగబోతున్నట్టు తెలు స్తోంది. ఈ నెల మొదట్లో 'ఛానల్ 5 విత్ ఆండ్రూ కల్లాఘ న్' అనే యూట్యూబ్ షోలో హంటర్ తమ ప్రథమ మహిళ గురించి చేసిన తప్పుడు వ్యాఖ్యలతో, పరువు నష్టం కలిగించే, అవమాన కరమైన, రెచ్చగొట్టే విధంగా చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసం హరించుకోవాలని మెలానియా న్యాయవాది అలెజాండ్రో బ్రిటో డిమాండ్ చేశారు. 'హంటర్ బైడెన్ రిటర్న్స్' అనే వీడియో లో బైడెన్.. 'జెఫ్రీ ఎప్స్టీన్.. డోనాల్డ్ ట్రంప్‌కు మెలానియాను పరిచయం చేశాడు.. మెలానియా– డోనాల్డ్ ట్రంప్ అలా కలిశా రు. ఈ సంబంధాలు చాలా విస్తృతంగా, లోతుగా ఉన్నాయి' అని ఆ ఇంటర్వ్యూలో హంటర్ బైడెన్ చెప్పుకొచ్చాడు. అని బ్రిటో అంటున్నారు. ఈ నేపథ్యంలో బ్రిటో ఆగస్టు 6న హంటర్ బైడెన్, అతని న్యాయవాది అబ్బే లోవెల్‌కు ఒక నోటీసు పంపారు. దీనిలో హంటర్ బైడెన్‌కు అల్టిమేటం ఇచ్చారు. మెలానియా ట్రంప్ గురించి చేసిన కంటెంట్‌ను ఉపసంహరించుకోండి.. బహిరంగ క్షమాపణ చెప్పండి. లేదా ఒక బిలియన్ అమెరికన్ డాలర్ల పరువు నష్టం దావాను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ నోటీసులో పేర్కొన్నారు.

# పాక్ స్వాతంత్ర్య వేడుకల్లో గన్‌ఫైర్

**- ఎనిమిదేళ్ల చిన్నారి సహా ముగ్గురి మృతి**

**- 20 మంది అనుమానితుల అరెస్టు**

పాకిస్థాన్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శ్రుతి మించాయి. కరాచీ నగరవ్యాప్తంగా అనేక చోట్ల గన్‌ఫైర్ వేడుకలు చేసుకు న్నారు. ఈ ఘటనలో ఎనిమిదేళ్ల చిన్నారి సహా ముగ్గురు ప్రాణా లు కోల్పోయారు. నగరంలో వేర్వేరు చోట్ల జరిపిన తుపాకీ కాల్పుల్లో 64 మంది గాయపడ్డారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లో వివిధ వేడుకల సందర్భంగా తుపాకులు చేతపట్టి గాల్లోకి కాల్పులు జరుపుతూ వీరంగం సృష్టించే ఘటనలు సర్వసాధారణం. గతేడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న తుపాకీ కాల్పుల్లో దాదాపు 95 మందికి గాయాలు కాగా, అంతకుముందు సంవత్సరం 80 మందికి తీవ్ర గాయాలయ్యాయి. తాజా వేడుకల్లో కరాచీలోని లియాఖతాబాద్, కోరంగి, మెహబూబాబాద్, అఖ్తర్ కాలనీ, బాల్దియా, ఓరంగిటౌన్‌తో పాటు అనేక చోట్ల గన్‌ఫైర్ చోటుచేసుకుంది. అజీజాబాద్‌లో తూటా తగిలి ఎనిమిదేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోగా, కోరంగి ప్రాంతంలో ఓ వృద్ధుడు చనిపోయాడు. ఈ ఘటనలకు సంబంధించి ఇప్పటివరకు 20 మంది అనుమానితులను అరెస్టు చేసినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు. అయితే, నిందితుల నుంచి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. వీటిని నిర్లక్ష్య, భయభ్రాంతులకు గురిచేసే చర్యలుగా పేర్కొన్న అధికారులు నిందితులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# పాకిస్థాన్ రాకెట్ ఫోర్స్ ఏర్పాటు

**ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటన**



ఆపరేషన్ సిందూర్లో భారత్ క్షిపణుల దెబ్బ రుచి చూసిన పాకిస్థాన్ ఇప్పుడు రాకెట్ ఫోర్స్ ఏర్పాటు చేస్తోంది. ఈ మేరకు ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ బుధవారం అర్ధరాత్రి ఓ కార్యక్రమం లో ప్రకటన చేశారు. పాక్ సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసేలా ఈ రాకెట్ ఫోర్స్ పనిచేస్తుందని వెల్లడించారు. దీనికి అత్యాధునిక టెక్నాలజీని సమకూరుస్తామని పేర్కొన్నారు. ఈ ప్రత్యేక దళంపై ఆ దేశ సైనికాధికారి ఒకరు మాట్లాడుతూ దీనికి ప్రత్యేకమైన కమాండ్ ఉంటుందని పేర్కొన్నారు. సంప్రదాయ యుద్ధం జరుగుతున్న వేళ క్షిపణుల మోహరింపు వంటి అంశా లను ఇదే చూసుకుంటుందని పేర్కొన్నారు. ఈ రాకెట్ ఫోర్స్‌ను భారత్‌ను దృష్టిలో ఉంచుకొనే ఏర్పాటు చేస్తున్నట్లు ఓ ఆంగ్ల వార్త సంస్థకు ఆయనే వెల్లడించారు. అంతకు ఒకరోజు మందే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై బెదిరింపు ప్రకటనలు చేశారు. సింధూ జలాల నుంచి న్యూఢిల్లీ ఒక్క చుక్క నీరు తీసుకొన్నా సహించేది లేదని పేర్కొన్నారు. భారత్ ఎన్నడూ మర్చిపోలేని గుణ పాఠం చెబుతామని ప్రేలాపనలు చేశారు. ఈ జలాలు పాక్‌కు ప్రాణాధారమని పేర్కొన్నారు. వీటి విషయంలో రాజీపడే పరిస్థితే లేదని చెప్పారు. మరోవైపు పాకిస్థాన్ పీపీపీ నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై విషం కక్కారు. మోదీకి వ్యతిరేకంగా ఏకం కావా లని పాకిస్థానీలకు పిలుపునిచ్చారు. ఇక ఆ దేశ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ మరో అడుగు ముందుకేసి.. అమెరికా వేదికగా అణు బెదిరింపులకు పాల్పడ్డారు. 'భారత్ 'హైవేపై వస్తున్న ఒక మెర్సిడెస్ కారు లాంటిది. కానీ.. పాకిస్థాన్ మాత్రం ఓ డంప్ ట్రక్కులాంటిది. ఒకవేళ కారు వచ్చి లారీని ఢీకొంటే ఎవరికి నష్టం?" అని మునీర్ తన ప్రసంగంలో పేర్కొన్నట్లు జాతీయ మీడియాలో సోమవారం కథనాలు వచ్చాయి. తమ దేశం ఇబ్బందుల్లో పడితే సగం ప్రపం చాన్ని తమతో పాటు తీసుకెళతామని చెప్పారు. సింధూ నదిపై డ్యామ్ నిర్మిస్తే క్షిపణులతో పేల్చేస్తామని కూడా వ్యాఖ్యానించారు. అమెరికా అండ చూసు కుని భారత్‌పై అవాకులు చెవాకులు పేల డం మునీరు కొత్తేమీ కాదు.

# యుద్ధం ఆపకుంటే తీవ్ర పరిణామాలు

**రష్యాకు ట్రంప్ హెచ్చరిక**



వాషింగ్టన్: ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఆపకపోతే రష్యా తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఉక్రెయిన్ యుద్ధం, పుతిన్‌తో శుక్రవారం జరగనున్న భేటీ నేపథ్యంలో.. బుధవారం యూరోపియన్ దేశాల నేతలు, జెలెన్‌స్కీతో ట్రంప్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పుతిన్‌తో మీ భేటీ తర్వాత కూడా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఆపేందుకు అంగీక రించకపోతే రష్యాపై ఏమైనా చర్యలు తీసుకుంటారా? అని ప్రశ్నిం చగా.. "అవును. ఈ విషయం నేను చెప్పకూడదు. కానీ రష్యా చాలా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ పుతిన్‌తో తన సమావేశం సఫలమైతే.. వెంటనే ఉక్రె యిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని కూడా కలుపుకొని మరో సమావేశం నిర్వహిస్తానని చెప్పారు. అదీ వాళ్లిద్దరి మధ్య తాను ఉండాలని వారు కోరుకుంటే ఉంటానని వ్యాఖ్యానించారు. అంతకుముందు వీడియో కాన్ఫరెన్స్‌లో జెలెన్‌స్కీ మాట్లాడుతూ "ఉక్రెయిన్ మొత్తా న్ని రష్యా ఆక్రమించగలదన్నట్టుగా పుతిన్ బుకాయిస్తున్నారు. ట్రంప్‌తో భేటీకానున్న నేపథ్యంలో ఉక్రెయిన్‌కు మద్దతుగా ఉన్న వారందరి మీదా ముందుగానే ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తు న్నారు. అమెరికా, యూరప్ దేశాలు విధించిన ఆంక్షలు రష్యాపై పెద్దగా ప్రభావం చూపడం లేదన్నట్టుగా పుతిన్ వ్యవహరిస్తున్నా రు. కానీ ఆంక్షలతో రష్యా ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ తగిలింది" అని పేర్కొన్నారు.

# కువైట్‌లో కల్తీ మద్యం తాగి 13 మంది మృతి

**- మృతుల్లో నలుగురు ఆంధ్రులు**

**- 21 మందికి శాశ్వత అంధత్వం**

కువైట్‌లో కల్తీ మద్యం సేవించి 13 మంది మరణించారు. వారిలో నలుగురు ఆంధ్రులు ఉన్నట్టు సమాచారం. జ్లీబ్‌లోని ఒక ప్రాంతంలో శనివారం కల్తీ మద్యం సేవించి 63 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 40 మంది భారతీయులు ఉన్నట్టు కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. అస్వస్థతకు గురైన వారిలో బుధవారం నాటికి 13 మంది మృతి చెందారని, 21 మంది శాశ్వతంగా చూపు కోల్పోయారని ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. బాధితులు ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో చికిత్స పొందుతున్నారని, 31 మంది వెంటిలేటర్‌పై ఉన్నారని బాధితుల సంఖ్య మరింత పెర గవచ్చని పేర్కొంది. మరణించిన వారిలో నలుగురు ఆంధ్రులు ఉండగా, వారిలో ఒకరిని పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మిగిలిన ముగ్గురి వివరాలు తెలియాల్సి ఉంది. భారత రాయబార కార్యాలయ అధికారులు ఆస్పత్రులకు వెళ్లి చికిత్స పొందుతున్న భారతీయుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. వారికి మెరుగైన చికిత్స అం దేలా కువైత్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులతో చర్చించారు. కాగా.. చికిత్స పొందుతున్న భారతీయ పౌరుల కుటుంబ సభ్యులు రాయబార కార్యాలయాన్ని సంప్రదించేందుకు వీలుగా +965 65501587 నంబరుతో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు.

# అమెరికా అప్పులు రూ.37 ట్రిలియన్ డాలర్లు

వాషింగ్టన్: అమెరికా రోజురోజుకూ అప్పుల ఊబిలో కూరు కుపోతోంది. అంచనాలకు మించి భారీగా రుణభారం పెరిగిపో తోంది. మొత్తం అప్పులు 37 ట్రిలియన్ డాలర్ల (రూ.3.25 కోట్ల కోట్లు)కు చేరాయి. అమెరికా ఆర్థిక శాఖ తాజాగా విడు దల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. అమెరికా రుణ భారం 2030 నాటికి 37 ట్రిలియన్ డాలర్లకు చేరుతుం దని 2020లో అంచనా వేశారు. కానీ, రుణ భారం చాలా వేగంగా పెరిగింది. ఈ ఏడాదే 37 ట్రిలియన్ డాలర్లకు చేరిం ది. కరోనా సమయంలో అమెరికా ఆర్థిక వ్యవస్థను కాపా డేందుకు భారీగా రుణాలు సేకరించారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్, ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు పెద్ద మొత్తంలో అప్పులు చేశారు. రాబోయే దశాబ్ద కాలంలో మరో 4.1 ట్రిలియన్ డాలర్లు రుణాలుగా సేకరించేందుకు అవకాశం కల్పించే బిల్లుకు ఇటీవల ట్రంప్ ఆమోదముద్ర వేశారు.

# మరీ తీసికట్టుగా పాక్ జట్టు..



వెస్టిండీస్ చేతిలో పాకిస్థాన్ దారుణ పరాజయాన్ని ఎదుర్కొన్న పాకిస్థాన్ క్రికెట్ జట్టుపై అభిమానులే కాదు.. ఆ జట్టు మాజీ ఆటగాళ్లు కూడా తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. వెస్టిండీస్‌తో జరిగిన మూడో వన్డేలో 200 పైచిలుకు పరుగుల తేడాతో పాక్ ఓటమి చవిచూసింది. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, స్టార్ బ్యాటర్ బాబర్ ఆజామ్ ఘోరంగా విఫలమయ్యారు. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ డకౌట్ కాగా.. బాబర్ అజామ్ కేవలం 9 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు. దీంతో 92 పరుగులకే పాక్ ఆలౌటైంది. దీంతో తమ జట్టు ప్రదర్శనపై పాక్ మాజీ బౌలింగ్ దిగ్గజం షోయెబ్ అక్తర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ జట్టులో సమూల మార్పులు రావాలని ఆకాంక్షించాడు. మా సమయంలో కేవలం ఒక్కరి పైనే ఆధారపడి ఆడేవాళ్లం కాదు. జట్టంతా సమష్టిగా ఆడి ప్రతిభ ప్రదర్శించాలని చూసేవాళ్లం. ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర సమర్థంగా పోషించడానికే చూసేవారు. కానీ, ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్ జట్టు పరిస్థితి మారిపోయింది. గత పదేళ్లుగా ప్రతి ఆటగాడూ తన స్వలాభం కోసమే ఆడుతున్నాడు. జట్టు ప్రయోజనాలను పక్కనపెట్టి తమ వ్యక్తిగత సగటును పెంచుకోవడానికే చూస్తున్నారు. జట్టు గెలవాలనే కోరిక ఎవరిలోనూ కనిపించటంలేదని అక్తర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ క్రికెట్ మెరుగుపడాలంటే జట్టు పరిస్థితిలో మార్పు రావాలి. వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా జట్టు గెలుపు కోసం ఆలోచించాలి. దేశం కోసం మ్యాచ్‌లు గెలవాలనే సంకల్పం ప్రదర్శించాలి. జట్టులో అలాంటి వాతావరణం కల్పించాలి. పరిస్థితులకు అనుగుణంగా నవతరం క్రికెట్‌ను ఆడాల్సి ఉంది. దీనిని అర్థం చేసుకోవడం అంత కష్టమా? విండీస్‌పై పాక్ బ్యాటర్లు ఆడిన తీరు చాలా పేలవంగా ఉంది. బంతి బాగా స్వింగ్ అవుతున్నప్పుడు ఆచితూచి ఆడాలి. ఆ పరిస్థితులకు అనుగుణంగా ఆటతీరును మార్చుకోవాలి. మీరేమీ రావల్పిండి పిచ్‌పై ఆడడం లేదు. మీరు వెళ్లిన ప్రతిచోటుకు రావల్పిండి పిచ్‌ను తీసుకెళ్లలేం కదా అని అక్తర్ వ్యంగ్యంగా ప్రశ్నించాడు. అంతకుముందు వెస్టిండీస్‌తో టీ20 సిరీస్‌ను పాక్ సొంతం చేసుకుంది. వన్డే సిరీస్ ను మాత్రం 2-1 తేడాతో కోల్పోయింది.

### చెత్తగా అవుటయిన రిజ్వాన్

వెస్టిండీస్‌తో జరిగిన మూడో వన్డేలో పాకిస్థాన్ 200కి పైగా పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను కోల్పోయింది. అయితే, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ తొలి బంతికే క్లీన్ బౌల్డ్ కావడం గమనార్హం. విండీస్ పేసర్ జయేవ్ సీల్స్ బౌలింగ్‌లో ఆఫ్ స్టంప్ ఆవల పడిన బంతి స్వింగ్ అయి వికెట్లను గిరాటేసింది. ఆ బంతి బయటకు వెళ్తుందని భావించిన రిజ్వాన్ వదిలేశాడు. అది స్టంప్‌ను తాకడంతో నిరాశగా పెవిలియను చేరాడు. గోల్డెన్ డక్‌గా వెనుదిరిగాడు. అయితే ఆ అవుటైన విధానం మాత్రం చాలా మందికి ఆగ్రహం కలిగిస్తోంది. చాలా సులభంగా ఆడాల్సిన బంతిని ఆడకూడదని రిజ్వాన్ భావించడం చాలా మందికి ఆగ్రహం తెప్పిస్తోంది

ఇప్పుడు సోషల్ మీడియాలో ఆ వీడియో వైరల్ గా మారింది. ఈ ఏడాది అత్యంత చెత్తగా వదిలేసిన బంతి.. ఇలా కూడా బంతిని వదిలేసి ఔట్ అవుతారా.. అంటూ కామెంట్లు వచ్చాయి.

## ఆసియా కప్‌లో భారత్ ఆడితే...

# పాక్‌కు ఘోర ఓటమి ఖాయం



భారత్ – పాకిస్థాన్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ అంటే అందరికీ ఆసక్తే. ఆటగాళ్లయితే గెలుపు కోసం ప్రాణాలు ఒడ్డి ఆడతారు. అయితే ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఇటీవల ప్రపంచ చాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌లను భారత్ బహిష్కరించిన సంగతి తెలిసిందే. వచ్చేనెలలో జరగబోయే ఆసియా కప్‌లో ఆడే విషయమై భారత్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్ మాజీ ఆటగాడు బసిత్ ఆలీ మాత్రం భారత్ తమతో మ్యాచ్‌లు ఆడగూడదని కోరుకుంటున్నాడు. అయితే అందుకు ఉద్రిక్త పరిస్థితులకు అతడు కారణంగా చెప్పటం లేదు. ప్రస్తుత పాకిస్థాన్‌పై జట్టుపై ఆగ్రహంతో ఈ కామెంట్లు చేశాడు. భారత్‌తో మ్యాచ్ జరిగితే తమ జట్టు చిత్తుగా ఓడిపోతుందని.. దానికన్నా పాక్‌తో మ్యాచ్‌లను బహిష్కరిస్తూ భారత్ నిర్ణయం తీసుకుంటే తమ జట్టు నెత్తిపై పాలు పోసినట్లవుతుందని అతడు చురకలు వేశాడు. వెస్టిండీస్‌తో జరిగిన మూడో వన్డేలో 200 పై చిలుకు పరుగుల తేడాతో పాక్ చిత్తు అయింది. కనీస పోరాటం లేకుండా చేతులెత్తేసింది. కెప్టెన్ రిజ్వాన్, స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ ఘోరంగా విఫలమయ్యారు. ఈ నేపథ్యంలో బసిత్ ఆలీ మాట్లాడుతూ... ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడకూడదని భారత్ నిర్ణయం తీసుకోవాలని నేను ప్రార్థిస్తున్నా. ప్రపంచ చాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ టోర్నమెంట్‌లో మాదిరిగా టీమ్ ఇండియా బహిష్కరించాలి. ఒకవేళ మ్యాచ్ జరిగితే మాత్రం భారత చేతిలోనూ పాకిస్థాన్‌కు చావు దెబ్బ తప్పదు. మరీ ఘోరంగా ఓడిపోవడం ఖాయం. ఇప్పుడు మా జట్టు ఉన్న పరిస్థితిని చూస్తే అదే జరుగుతుందనిపిస్తోంది. ఆసియా కప్ టీ20 ఫార్మాట్ అయినా సరే పాక్ ఆటగాళ్ల ప్రదర్శన ఏమాత్రం బాగోలేదు. అందుకే, అలా కోరుకుంటున్నా బసిత్ వ్యాఖ్యానించాడు.

### ఆసియా కప్ జరిగేనా?

ఇప్పటికైతే బీసీసీఐ నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. భారత మ్యాచ్‌లను యూఏఈ వేదికగా నిర్వహిస్తామని ఏసీసీ వెల్లడించిన సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 9 నుంచే ఆసియా కప్ పోటీలు ప్రారంభం కావాల్సి ఉంది. ఇంకా జట్లను ప్రకటించలేదు. ఈ సారి 8 దేశాలు టైటిల్ కోసం తలపడనున్నాయి. భారత్, పాక్ కాకుండా.. అఫ్గానిస్థాన్, హాంగ్‌కాంగ్, యూఏఈ, బంగ్లాదేశ్, ఒమన్, శ్రీలంక బరిలోకి దిగనున్నాయి.

# లియాండర్ పేస్‌కు పిత్ళ వియోగం

## - హాకీ ఒలింపిక్స్ పతక విజేత వేస్ పేస్ కన్నుమూత



హాకీ మాజీ ప్లేయర్ డాక్టర్ వేస్ పేస్ (80) కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో ప్రాణాలు విడిచారు. ప్రముఖ టెన్నిస్ స్టార్ లియాండర్ పేస్ తండ్రి అయిన వేస్ పేస్ 1972 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన హాకీ జట్టులో సభ్యుడు. వైద్యుడిగా కొనసాగుతూ అథ్లెట్‌గానూ రాణించిన అరుదైన క్రీడాకారుల్లో ఆయనొకరు. హాకీ ఆడిన ఆయన.. తర్వాత స్పోర్ట్స్ మెడిసిన్ డాక్టర్‌గానూ సేవలు అందించారు. 1945లో గోవాలో జన్మించిన వేస్.. హాకీలో మిడ్ ఫీల్డర్‌గా అద్భుత నైపుణ్యం ప్రదర్శించారు. ఒత్తిడిలోనూ ప్రశాంతంగా వ్యూహాలను అమలు చేయడంలో దిట్టగా పేరొందారు.

***తండ్రీకుమారుల రికార్డు..***

భారత క్రీడా చరిత్రలో ఒలింపిక్ పతకాలు సాధించిన తండ్రీకుమారులుగా వేస్ పేస్–లియాండర్ పేస్ నిలిచారు. హాకీలో వేస్ కాంస్య పతకం దక్కించుకోగా.. లియాండర్ పేస్ 1996 ఒలింపిక్స్ టెన్నిస్ సింగిల్స్‌లో కాంస్య పతకం సాధించాడు. వేస్ భార్య జెన్నిఫర్ వేస్ కూడా క్రీడాకారిణే కావడం గమనార్హం. భారత మహిళల బాస్కెట్ బాల్ జట్టుకు కెప్టెన్‌గా ఆమె వ్యవహరించారు. 1972 ఒలింపిక్స్ లో ఆడారు.

# పంత్ త్వరగా కోలుకోవాలి..




ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ సమయంలో గాయపడ్డ భారత వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ క్రమంలో అతడు పెట్టిన పోస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో త్వరగా కోలుకుని రావాలని కోరుతూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.. ఐ హేట్ దిస్ సో మచ్.. అంటూ తన పాదం ఫొటోను పంత్ సోషల్ మీడియాలో షేర్ చేశాడు. దీనిపై అభిమానులు స్పందించారు. త్వరగా కోలుకుని రావాలి పంత్... మళ్లీ నీ ఆటను చూడాలని అనిపిస్తోంది.. అంటూ ఫ్యాన్స్ ఆకాంక్షించారు.

### చెఫ్ అవతారం

విశ్రాంతిలో ఉన్న రిషబ్ పంత్ 'చెఫ్' అవతారం ఎత్తాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో షేర్ చేశాడు.. నేను ఇప్పుడు చెఫ్‌గా ఉన్నా. మీకు పిజ్జా ఎలా తయారు చేయాలో చూపిస్తున్నా. కాస్త నన్ను భరించండి. నేను వెజిటేరియన్ పిజ్జా చేయబోతున్నా. నేను ఎక్కువగా వెజిటేరియన్నే ఇష్టపడతా. ఇక్కడ చాలా వేడిగా ఉంది. విరిగిన కాలుతో నేను చేయగలిగేది పిజ్జాలు కాల్చడమే. నేనెప్పుడూ ఇంట్లో ఏమీ వండలేదు. కానీ, ఇప్పుడు పిజ్జాలు తయారు చేస్తున్నా.. అంటూ అందులో పేర్కొన్నాడు.

### వీడియోలు చూడాలంటే డబ్బులా?

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే పంత్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడది విమర్శలకు దారితీస్తోంది. అభిమానుల నుంచే వ్యతిరేకత వస్తోంది. తాను పోస్టు చేసే ఎక్స్‌క్లూజివ్ వీడియోలు చూసేందుకు, ప్రశ్నలు అడిగేందుకు సబ్‌స్క్రిప్షన్ విధానాన్ని ట్రంప్ తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. అందుకోసం రూ.390 చెల్లించాల్సి ఉంటుందని కథనాలు వచ్చాయి. దీనిపై అభిమానుల నుంచి వ్యతిరేకత వస్తోంది. అయితే ఆ విషయంపై పంత్ అధికారికంగా స్పందించలేదు.

# అర్జున్ టెండూల్కర్ ఎంగేజ్‌మెంట్?



మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నాడు. 25 సంవత్సరాల అర్జున్‌కు బుధవారం ఎంగేజ్‌మెంట్ అయినట్టు వార్తలు వస్తున్నాయి. ముంబైకు చెందిన బడా వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలు సాన్యా చందోక్‌తో అర్జున్ నిశ్చితార్థం అయినట్టు తెలుస్తోంది. ఈ వేడుకకు ఇరు కుటుంబ సభ్యులు మాత్రమే హాజరయ్యారని సమాచారం.

రెండు కుటుంబాల సన్నిహితులు, స్నేహితుల సమక్షంలో అర్జున్, సాన్యా చందోక్ ఉంగరాలు మార్చుకున్నట్టు సమాచారం. అయితే ఈ వేడుక గురించి టెండూల్కర్ కుటుంబ సభ్యులు మాత్రం ఇప్పటివరకు అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. ముంబైలోని బడా వ్యాపారవేత్త అయిన రవి ఘాయ్ మనుమరాలే ఈ సాన్యా చందోక్.

రవి ఘాయ్ కుటుంబం ముంబైలో హాస్పిటాలిటీ రంగంలో ఉంది. వీరికి ఇంటర్ కాంటినెంటల్ మెరైన్ డ్రైవ్ హొటల్‌తో పాటూ బ్రూక్లిన్ క్రీమరీ ఐస్‌క్రీమ్ వ్యాపారం, ఇంకా పలు ఇతర బిజినెస్‌లు కూడా ఉన్నాయి.

ప్రస్తుతం దేశవాళీ క్రికెట్‌లో గోవాకు ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్ టెండూల్కర్ జాతీయ జట్టులోకి వచ్చేందుకు ఎంతగానో కష్టపడుతున్నాడు. లెఫ్టార్మ్ పేసర్, బ్యాటర్ అయిన అర్జున్ ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇప్పటివరకు 37 వికెట్లు తీసి, 532 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో ముంబైకి ప్రాతినిధ్యం వహిస్తున్న అర్జున్‌కు తుది జట్టులో చోటు దక్కడం లేదు. ఇప్పటివరకు 24 టీ–20లు ఆడిన అర్జున్ 27 వికెట్లు తీసి 119 పరుగులు చేశాడు.

# 50 ఏళ్లు.. ఒక సింహాసనం ఒక తలైవర్



సూపర్‌స్టార్ రజనీకాంత్ చిత్రపరిశ్రమలోకి ప్రవేశించి 50 యేళ్ళు పూర్తయిన సందర్భంగా చిత్రపరిశ్రమకు చెందిన పలువురు సినీ ప్రముఖులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా అగ్రనటుడు కమల్ హాసన్ తన ఎక్స్ ఖాతాలో 'మన సూపర్‌స్టార్'ను నేనూ అభినందిస్తున్నాను' అంటూ పోస్ట్ చేశారు. సినిమాలో అర్ధ శతాబ్దం అనేది అద్భుతమైనది. నా ప్రియ స్నేహితుడు రజనీకాంత్ సినిమాలో స్వర్ణోత్సవ వేడుకలను జరుపుకుంటున్నారు. మన సూపర్‌స్టార్‌ను నేను కూడా ప్రేమతో, అభిమానంతో అభినందిస్తున్నాను. ఈ గోల్డెన్ జూబ్లీ జరుపుకుంటున్న తరుణంలో ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతున్న 'కూలీ' చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను' అని పేర్కొన్నారు.

అలాగే 'కూలీ' డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ, 'నా సినీ కెరీర్‌లో 'కూలీ' మూవీ ఎంతో ప్రత్యేకమైనది. రజనీకాంత్ సినిమా బృందంలో చేరగానే ప్రతి ఒక్కరూ ఎంతో ప్రేమాభిమానాలను చూపించారు. ఈ సినిమా అద్భుతంగా రావడానికి ఇదొక కారణం. ఈ అవకాశం ఇచ్చినందుకు ఎన్నటికీ రుణపడి ఉంటాను. మీతో కలిసి పంచుకున్న అమూల్యమైన విషయాలను జీవితాతం గుర్తుండిపోతాయి. మమ్మల్ని అంతగా ప్రోత్సహించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.

50 యేళ్ళు – ఒక సింహాసనం – ఒకే వ్యక్తి. తలైవర్ గోల్డెన్ జూబ్లీ వేడుకలను సెలెబ్రేట్ చేసుకుందాం.. అంటూ చిత్ర సంగీత దర్శకుడు అనిరుథ్ పిలుపునిచ్చారు.

సినీ నటి, తమిళనాడు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఖుష్బూ పోస్ట్ పెడుతూ... మీరు ఈ రోజు ఈ స్థితిలో ఉన్నారంటే అంకితభావం, నిబద్ధత, వృత్తినైపుణ్యం కారణం. భారతీయ తెరపై ఇంతకుముందు, ఇక తర్వాత మీలాంటి స్టార్ ఎపుడూ లేరు. మీరు ప్రత్యేకమైన వ్యక్తి. మీ గోల్డెన్ జూబ్లీ వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉంది. 50వ వార్షిక శుభాకాంక్షలు.. అంటూ పేర్కొన్నారు.

50 యేళ్ళపాటు ఒకే రంగంలో అగ్రస్థానంలో ఉండటం అరుదైన విషయం. మీ కీర్తి ప్రతిష్టలు మరింతగా పెరుగుతూనే ఉండాలని కోరుకుంటున్నానని ప్రముఖ గేయ రచయిత వైరముత్తు ట్వీట్ చేశారు. ముత్తు' చిత్రం కోసం రాసిన.. యవ్వనం ఎప్పటికీ విడిచిపెట్టదు.. వృద్ధాప్యం నాకు రాదు.. అనే వాక్యంతో మిమ్మలను అభినందిస్తున్నాను అని పేర్కొన్నారు.

అలాగే సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అన్నాడీఎంకే బహిష్కృత నేత శశికళ కూడా శుభాకాంక్షలు తెలిపారు.

ఇప్పటివరకు తలైవర్ రజనీకాంత్ నటించిన టాప్ చిత్రాల్లో 'కూలీ' ఒకటిగా నిలుస్తుందని సూపర్‌స్టార్ రజనీకాంత్ సతీమణి లత అన్నారు. 'కూలీ' చిత్రం గురువారం ప్రపంచ వ్యాప్తంగా పాన్ ఇండియా మూవీగా విడుదలయింది. ఈ నేపథ్యంలో ఈ చిత్రాన్ని విడుదలకు ముందే చూసిన ఆమె.. తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే, ఉప ముఖ్యమంత్రి, సినీ నటుడు ఉదయనిధి కూడా ఈ చిత్రాన్ని చూసి తన స్పందన తెలియజేశారు. కూలీ చిత్రంలో ఎంటర్‌టైన్మెంట్ పూర్తి స్థాయిలో ఉంటుంది. రజనీకాంత్ చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టి 50 యేళ్ళు పూర్తయిన శుభసందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్న అగ్ర నటుడు రజనీకాంత్. ఈ శుభతరుణంలో ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. రజనీ నటించిన 'కూలీ' చిత్రాన్ని ముందుగానే చూసే భాగ్యం లభించింది. ఇందులో అన్ని ప్రేక్షకులకు నచ్చే అంశాలు పుష్కలంగా ఉన్నాయి. అందుకు ఇది ఒక ఫుల్‌లెంగ్త్ ఎంటర్‌టైనర్‌గా ఉందని ఉదయనిధి పేర్కొన్నారు.

## ఆ విషయం అడిగితే పొగరంటారు..



'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే... 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశానని అనుపమ అన్నారు.

ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శక, నిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే మాత్రం వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూసారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు. కమర్షియల్ హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయన్నారు.

## తిరిగి ట్రాక్‌పైకి కెప్టెన్ ఇండియా




గతేడాది భూల్ భులయ్యా 3తో ప్రేక్షకుల్ని పలకరించిన బాలీవుడ్ హీరో కార్తిక్ ఆర్యన్.. ప్రస్తుతం వరుస అవకా శాల్ని అందుకుంటూ జోరుమీదున్నారు. ఆయన ప్రధాన పాత్రలో హన్సల్ మెహతా దర్శకత్వంలో 'కెప్టెన్ ఇండియా' సినిమాను గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే కొన్ని కారణాల వల్ల ఆగిపోయిన ఈ ప్రాజెక్టు ఇప్పుడు మళ్లీ పట్టాలెక్కడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. హన్సల్ మెహతా స్థానంలో 'చక్ దే ఇండియా' ఫేమ్ షిమిత్ అమీన్ దర్శకత్వ బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. 'కెప్టెన్ ఇండియా' చిత్రం గురించి కొన్ని రోజులుగా కార్తిక్, షిమిత్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. 2026 ప్రథమార్ధంలో సెట్స్ పైకి తీసుకెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో పూర్తి వివరాల్ని అధికారికంగా వెల్లడించనున్నారని కార్తిక్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.



## శ్రీవారి సేవలో జాన్వీ కపూర్

తిరుమల శ్రీవారిని సినీ ప్రముఖులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్ర దర్శించుకున్నారు. గురువారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. టీటీడీ అధికారులు వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వీరికి పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. జాన్వీ, సిద్ధార్థ్ నటించిన 'పరమ్ సుందరి' ఈ నెల 29న విడుదల కానుంది.

## మృణాల్‌కు బిపాసా కౌంటర్



కొన్ని రోజులుగా 'సీతారామం' భామ మృణాల్ ఠాకూర్ వరుసగా వార్తల్లో నిలుస్తున్నారు. మొన్నటి వరకు డేటింగ్ రూమర్లతో హాట్ టాపిక్‌గా మారిన మృణాల్.. ఇప్పుడు బిపాసా బసుపై కామెంట్స్ చేసిన పాత వీడియోతో మరోసారి వార్తల్లో నిలిచారు. ఈ నేపథ్యంలో బిపాసా పరోక్షంగా ఆమెకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

బిపాసా తాజాగా మహిళలను ఉద్దేశిస్తూ ఓ కొటేషన్ పెట్టారు. బలమైన మహిళలు ఎప్పుడూ ఒకరి ఉన్నతి కోసం మరొకరు కృషి చేస్తారు. మహిళలంతా ఎంతో బలంగా, దృఢంగా ఉండాలి. అప్పుడే వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. అమ్మాయిలు బలంగా కనిపించకూడదు అనే పాతకాలపు ఆలోచనల నుంచి బయటకు రండి.. అని పేర్కొన్నారు. దీనికి 'మిమ్మల్ని మీరు ఎప్పుడూ ప్రేమించుకోండి' అని క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆమె మృణాల్‌ను ఉద్దేశించే ఈ పోస్ట్ పెట్టినట్లు నెటిజన్లు భావిస్తున్నారు.

అసలేం జరిగిందంటే.. ఒక వీడియోలో మృణాల్ మాట్లాడుతూ.. తాను బిపాసా కంటే చాలా అందంగా ఉంటానని చెప్పారు. బిపాసా కండలు తిరిగిన పురుషుడిలా కనిపిస్తారన్నారు. ఆమెతో పోలిస్తే తాను ఎంతో అందంగా ఉంటానని కామెంట్ చేశారు. అది ఇప్పుడు వైరల్ అవుతోంది. బాలీవుడ్ సెలబ్రిటీలు పలువురు మృణాల్ మాటలను తప్పుపడుతున్నారు.

కొన్ని రోజులుగా మృణాల్–ధనుష్ రిలేషన్లో ఉన్నారంటూ సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలకు మృణాల్ ఇటీవలే చెక్ పెట్టారు. ధనుష్ తనకు స్నేహితుడని చెప్పారు. అజయ్ దేవగణ్ పిలిస్తేనే ధనుష్ 'సన్ ఆఫ్ సర్దార్ 2' ఈవెంట్‌కు వెళ్లినట్లు తెలిపారు. ఈ వార్తలు తనకెంతో ఫన్నీగా అనిపించాయని అన్నారు. అంతటితో ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పడింది.

## నాన్న కోసమే ఆ సినిమాలో రజనీ నటించారు



ఇండస్ట్రీలో అగ్ర కథానాయకులు మోహన్ బాబు, రజనీకాంత్ మంచి స్నేహితులన్న విషయం తెలిసిందే. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తికానుండటంతో ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మోహన్‌బాబు కుమార్తె, నటి మంచు లక్ష్మి ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. మోహన్ బాబు కోసం రజనీకాంత్ ఓ సినిమాలో నటించారని తెలిపారు. నాన్న, రజనీకాంత్ ప్రాణ స్నేహితులు. చిన్నప్పుడు మా పుట్టినరోజులకు ఆయన కచ్చితంగా వచ్చేవారు. ఎంతో ఆప్యాయతగా ఉండేవారు. ఆయన ఎంత గొప్ప వ్యక్తో మాకు పెద్దయ్యాక తెలిసింది. ఇప్పటికీ వాళ్లు కలిసినప్పుడు ఒకరికొకరు చిన్నపిల్లల్లాగా మారిపోతారు. 50 ఏళ్ల వారి స్నేహం ఎప్పటికీ ఇలానే కొనసాగాలని కోరుకుంటున్నా. వాళ్లిద్దరూ కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరి కోసం ఒకరు నిలబడ్డారు. నాన్న కష్టాల్లో ఉన్నప్పుడు రజనీకాంత్ ఎంతో సాయం చేశారు. సాధారణంగా ఆయన నిడివి తక్కువ ఉన్న పాత్రలు చేయరు. కానీ, నాన్న కోసం 'పెదరాయుడు'లో అతిథి పాత్రలో నటించారు. అది తనకు గుర్తింపు తెస్తుందా లేదా అనేది కూడా చూడలేదు. అడిగిన వెంటనే అంగీకరించారు. అలాగే, నాన్న కోసం రాయలసీమ రామన్న చౌదరి' కథను అందించారు. వారిద్దరిది అంత గొప్ప స్నేహం" అని తెలిపారు. నటుడిగానే కాకుండా గొప్ప వ్యక్తిగానూ రజనీకాంత్ ఎంతో మందికి ఆదర్శం. పెద్ద స్టార్ అయినప్పటికీ సామాన్యంగా ఉంటారని మంచు లక్ష్మి తెలిపారు.